# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 22-03-2024 | సంపుటి: 17 | సంచిక: 12 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com


## ఈసీకి ఎలక్టోరల్ బాండ్ల నంబర్లను అందించిన ఎస్బీఐ

**వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయనున్న ఈసీ**



న్యూఢిల్లీ,మార్చి21: ఎలక్టోలర్ బాండ్స్ విషయంలో భారతీయ స్టేట్ బ్యాంక్ కీలక ముందడుగు వేసింది. ఎలక్టోరల్ బాండ్ల పూర్తి డేటాను ఎస్బీఐ గురువారం ఎన్నికల సంఘానికి అందించింది. ఎలక్టోరల్ బాండ్ల నెంబర్స్ ను గతంలో ఈసీకి ఎస్బీఐ అందించలేదు. దీంతో

మిగతా 2లో..

## కాలేశ్వరం డిజైన్లపై ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ ఆరా

**వరుసగా రెండోరోజూ ఇంజనీర్లతో భేటీ**



హైదరాబాద్,మార్చి21: నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ రెండో రోజు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజినీర్లతో సమావేశమైంది. ఎర్రమంజిల్‌లోని జలసౌధలో చంద్రశేఖర్ అయ్యర్ కమిటీ ఇంజినీర్లతో విడివిడిగా చర్చలు

మిగతా 2లో..

# సీఎం కేజ్రీవాల్ అరెస్ట్

## రెండున్నర గంటలు తనిఖీలు చేసిన ఈడీ



న్యూఢిల్లీ,మార్చి21: ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. లిక్కర్ పాలసీ కేసులో ఆయన నివాసంలో రెండున్నర గంటలు తనిఖీలు నిర్వహించిన అధికారులు ఆయన్ను అదుపులోకి తీసుకుని ఈడీ కార్యాలయానికి తరలిస్తున్నారు. దీంతో ఆయన నివాసం వద్ద హైటెన్షన్ నెలకొంది. లిక్కర్ స్కామ్ కేసులో తనని అరెస్ట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆయన పిటషన్ దాఖలు చేయగా.. ఢిల్లీ హైకోర్టు దాన్ని నిరాకరించింది. ఈ తరుణంలో సీఎం కేజ్రీవాల్ ను ఈడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కేజ్రీవాల్ కు శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం.. కోర్టులో హాజరుపరచనున్నారు. ఆ తరుణంలో కేజ్రీవాల్ అరెస్ట్ పై ఆప్ మంత్రి, ఆప్ కీలక నేత అతిశీ స్పందించారు. ఢిల్లీకి అరవింద్ కేజ్రీవాల్ నే సీఎంగా కొనసాగుతారని.. ఆయన జైలు నుంచే ప్రభుత్వాని నడుపుతారని తెలిపారు.

మిగతా 2లో..

## అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాభాగమే

### మరోసారి స్పష్టంచేసిన అగ్రరాజ్యం అమెరికా

అరుణాచల్‌ప్రదేశ్,మార్చి21: అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం భారత్‌లోఅంతర్భాభాగమేనని అగ్రరాజ్య అమెరికా మరో సారి స్పష్టం చేసింది. అరుణాచల్‌ను తాము భారత భూభాగంగా గుర్తిస్తున్నామని తెలిపింది. అరుణాల్‌ను దక్షిణ టిబెట్‌గా అభివర్ణిస్తున్న చైనా.. అది తమదేనంటూ ఆ దేశ సైన్యం ఇటీవల ప్రకటించింది. ఈ నేపథ్యంలో అరుణాచల్ భారత్‌లో అంతర్భాగంగా వాషింగ్టన్ గుర్తిస్తున్నదని అమెరికా రక్షణ శాఖ డిప్యూటీ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ వెల్లడించారు.

మిగతా 12లో..

## కాంగ్రెస్‌లో చేరిన ముథోల్ మాజీ ఎమ్మెల్యే

**విఠల్‌రెడ్డికి కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్**

హైదరాబాద్,మార్చి21: పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి వరుస షాకులు తగులుతు న్నాయి. ఇప్పటికే పలువురు కీలక నేతలు పార్టీని వీడారు. కొందరు బీజేపీలో చేరుతుండగా మరికొందరు కాంగ్రెస్ లోకి

మిగతా 12లో..

## కర్నాటక బిజెపికి కుదుపు

**రాజకీయాలకు గుడ్‌బై చెప్పిన మాజీ సిఎం**

బెంగళూరు,మార్చి21: లోక్ సభ ఎన్నికల వేళ అధికార బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. కర్ణాటక ముఖ్యమంత్రిగా సేవలందించిన బీజేపీ నేత డీవీ సదానంద గౌడ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు

మిగతా 12లో..

## మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- ఇక్కడ గెలిచేది సిఎం అభ్యర్థిగా గుర్తించాలి
- కార్యకర్తలు సైనికుల్లా పనిచేశారు
- మల్కాజ్‌గిరి నాయకుల గొప్పతనం వల్లే సిఎం అయ్యా..
- కార్యకర్తలు భుజాలపై మోసి నన్ను ఢిల్లీకి పంపించారు
- దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం మల్కాజ్‌గిరి
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- మల్కాజ్‌గిరి పార్లమెంట్ నేతలతో సమీక్ష



హైదరాబాద్,మార్చి21: మల్కాజ్‌గిరి పార్లమెంట్ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నేను సీఎంగా ఇప్పుడు ఇక్కడ మాట్లాడగలుగుతున్నానంటే ఆ గొప్పతనం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ నాయకులదన్నారు. ఆనాడు నాయకులు అమ్ముడుపోయినా కార్యకర్తలు భుజాలపై మోసి గెలిపించి నన్ను ఢిల్లీకి పంపించారన్నారు. 2,964 బూత్ లలో ప్రతీ బూత్ లో ఒక సైనికుడిలా కార్యకర్తలు పనిచేశారని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం మల్కాజిగిరి అని, నాటి మల్కాజిగిరి గెలుపు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కేసీఆర్ పతనం 2019 మల్కాజిగిరి

మిగతా 2లో..

## సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా దానం నాగేందర్

### కాంగ్రెస్ మూడో జాబితా విడుదల

హైదరాబాద్,మార్చి21: 57 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ మూడో జాబితా విడుదల చేసింది. తెలంగాణలో ఐదు నియోజకవర్గాలకు కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థులను ప్రకటించింది.

మిగతా 12లో..

## ఆపరేషన్ గరుడ..

**విశాఖ సీపోర్ట్‌లో 25వేల కేజీల డ్రగ్స్ స్వాధీనం షిప్పింగ్ కంటైనర్ లో తరలిస్తున్న వైనం**

విశాఖ,మార్చి21: ఆపరేషన్ గరుడ'లో భాగంగా డ్రై ఈస్ట్‌తో మిక్స్ చేసిన దాదాపు 25వేల కేజీల డ్రగ్స్‌ను సీబీఐ స్వాధీనం చేసుకుంది.

మిగతా 12లో..


# పార్లమెంట్‌లో పాగా ఎవరిది?..

## ఎవరికి వారే లెక్కలు వేస్తున్న అభ్యర్థులు..

## నిజామాబాద్‌లో త్రిముఖ పోరు ఖాయం...

**నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో ఇప్పటి వరకు 17 సార్లు ఎన్నికలు జరుగగా 11 సార్లు కాంగ్రెస్, మూడుసార్లు టీడీపీ, బిఆర్ఎస్, బిజెపి, స్వంత్రులు ఒకెక సారి గెలిచారు. అది నుంచి కాంగ్రెస్ తన అధిపత్యాన్ని కాపాడుకుంటు వస్తుంది. కానీ వరుసగా రెండుసార్లు అవకాశం కోల్పోయింది. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంధర్బంలో మధుయాస్కీ గౌడ్ విజయం సాధించారు. అ తర్వాత మొదటిసారి బిఆర్ఎస్, అ తర్వాత బిజెపిల జండా ఎగిరింది. 2024లో నిజామాబాద్ పార్లమెంట్‌లో రసవత్తరమైన త్రిముఖ పోరు కొనసాగుతుంది. ఇప్పటికే బిజెపి, బిఆర్ఎస్ టికెట్లు కెటాయించగా కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు అనేది మల్లాగుల్లాలు పడుతున్నారు. కీలకంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బరిలో ఉంటారనే ప్రచారం కూడా ఉంది.**

- ఉద్దండులే బరిలోకి..
- మోదీ ఫోబియాపై బిజెపి ప్రచారం
- పాగా కోసం పట్టు..
- అత్యధికసార్లు గెలిచిన కాంగ్రెస్
- ఒక్కసారికి పరిమితం అయిన బిజెపి, బిఆర్ఎస్



(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి,): గత మూడు పార్లమెంట్ ఎన్నికలను పరిశీలిస్తే వివరాలు ఇలా ఉన్నాయి. బిజెపి 2019లో మొదటిసారి మాజీ పీసీసీ డి.శ్రీనివాస్ తనయుడు డి. అరవింద్ జండా ఎగరవేసారు. అంతకుముందు తెలంగాణలో మొదటి పార్లమెంట్‌లో ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి కెసిఆర్ తనయ కల్వకుంట్ల కవిత విజయం సాధించారు. అంతకు ముందు అంటే 2009లో కాంగ్రెస్ అభ్యర్థి మధుయాస్కీ గౌడ్ జండా ఎగరవేసారు.

మిగతా 12లో..

## కాంగ్రెస్ ఖాతాల స్తంభన ఓ కుట్ర

- ఎన్నికల్లో అడ్డుకునేలా కుట్ర
- కాంగ్రెస్‌పై మోడీ కక్షసాధింపు చర్యలు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే దుర్మార్గం
- ఎన్నికల్లో కాంగ్రెస్ పాల్గొనకుండా చేసే యత్నం
- ఇసికి తెలిపినా చర్యలు శూన్యం
- బిజెపి ఎన్నికల బాండ్లపై విచారించాలి
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతల ఆగ్రహం



న్యూఢిల్లీ,మార్చి21: లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్‌ను ఇబ్బందులకు గురి చేసేందుకు కాంగ్రెస్ ఖాతాలను స్తంభింప చేశారని, ప్రధాని మోడీ ఇందుకు బాధ్యుడని కాంగ్రెస్ తీవ్రంగా ఆరోపించింది. ఇలా చేయడం వల్ల కాంగ్రెస్‌పై కక్షసాధింపు

## బీజేపీ ప్రభుత్వానికి బిగ్ షాక్

**మోడీ వికసిత్ భారత్ యాడ్‌పై నిషేధం**

న్యూఢిల్లీ,మార్చి21: బీజేపీ ప్రభుత్వానికి బిగ్ షాక్.. తగిలింది. వాట్సాప్, సోషల్ మీడియాలో వస్తున్న మోదీ వికసిత్ భారత్ ప్రచారాన్ని నిలిపి వేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత...

మిగతా 12లో..




# సంపాదకీయం

## బిజెపికి దక్షిణాధిపత్యం సాధ్యమేనా?

దక్షిణ రాష్ట్రాల్లో పాగా వేస్తే తప్ప తాము కోరుకున్న 400 మార్కును దాటలేమని మోడీ ద్వయానికి బాగా తెలుసు. అందుకే వారు దక్షిణాది వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఉత్తరాదిలో రాముడు రక్షిస్తాడన్న ధీమా వచ్చేసింది. రామనామం ఉత్తరాదిలో ఊపేస్తోంది. అనన్య సాధ్యమైన అయోధ్య సాకారం అయ్యింది. దీంతో ఉత్తరాదిలో బిజెపికి తిరుగులేదన్న విధంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ దక్షిణాది పరిస్థితి వేరు. కర్నాటక కూడా చేజారిపోయింది. తెలంగాణలో వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. ఇప్పుడేమో తెలంగాణలో 17 సీట్ల కోసం నానా తంటాలు పడుతున్నారు. అందుకే తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణల్లో వీలైనన్ని ఎక్కువ సీట్లు సాధించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోదీ ఎక్కువ కష్టపడు తున్నారు. దక్షిణాదిని ఈసారి గుప్పిట పెట్టుకోవాలని ఆయన పట్టుదలగా ఉన్నారని కనిపిస్తోంది. తమిళనాట అన్నాడిఎంకె దూరమైనా చిన్నాచితక పార్టీలతో జతకట్టారు. గవర్నర్‌గా ఉన్న తమిళసై మళ్లీ రాజకీయ అరంగేట్రం చేశారు. బిజెపిని ముందునుంచి ప్రజలు ఉత్తరాది పార్టీగానే గుర్తిస్తూ వచ్చారు. అయితే దానిని తిరగరాస్తూ కర్నాటకలో కాలుమోపారు. కానీ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యం, అవినీతి కారణంగా మొన్నటి అసెంబ్లీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బిజెపి జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం యత్నిస్తోంది. భారతదేశంలో బిజెపి అంతటా విస్తరించిందని చెప్పుకోవడం కూడా అవసరం. అందుకే విజయం కోసం భారతీయ జనతాపార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. గత పదేళ్ల బిజెపి పాలనా కాలం తీసుకుంటే అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేయని ప్రయత్నం లేదు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సెంటిమెంట్ ఎజెండాలను కలుపుకుని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈశాన్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధికి పెద్దపీట వేసింది. బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన శక్తిని బీజేపీ ప్రదర్శిస్తోంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు దండిగా ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారు అలుపెరగకుండా ప్రయత్నాలన్ని చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే కర్నాటకలో ఎత్తులు,పొత్తులతో అధికారం చేజిక్కించుకున్నారు. కర్ణాటక విజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో 2014లోనే ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో తగినంత ఉనికితో ఎప్పటి నుంచో సత్తా చాటుతోంది. గత పార్లమెంటు ఎన్నికలలో నాలుగు స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో తన ఉనికిని విస్తరించుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. అక్కడక్కడా ఉనికిలో ఉన్నప్పటికీ దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. బీజేపీకి, మోదీకి అదే అంతిమలక్ష్యంగా మారింది. అందుకే దక్షిణాదిపై ఎక్కువగా దృష్టి సారించారు. ఉత్తరాదిలో ఈసారి మరిన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఆ సంఖ్యను మరింత పెంచుకోవడం కోసం దక్షణాదిలో ప్రత్యేక ప్రయత్నం మొదలు పెట్టారని చెప్పాలి. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. మోడీ వ్యక్తిగత ఛరిష్మా కూడా పనిచేస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గతం కంటే ఓట్లు,సీట్లు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ పాలన మీద విముఖత కలిగిందన్న ప్రచారం మొదలయ్యింది. ఈ క్రమంలో అక్కడ పార్లమెంట్ సీట్లు అధికంగా వస్తాయని అంచనా వేస్తున్నారు. గతంలో ఉన్న బలాన్ని నిలుపుకోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటు కావడంతో అక్కడ విజయం సాధించడం ద్వారా కొంత మేలు కలిగే అవకావం ఉంది. ఈ కలయిక దీర్ఘకాలికంగా బీజేపీ విస్తరణ ప్రయత్నాలకు తోడ్పడగలదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభావం గణనీయంగానే పోరిగింది. ఇప్పుడది ఆ పార్టీకి కీలకమయిన విజయం అవుతుందని భావిస్తోంది. తెలంగాణలో అధికప్రభావం చూపగలిగితే కనుక, బీజేపీ వెంటనే రెండో స్థానానికి, అతి త్వరలో అధికారస్థానానికి చేరుకోగలుగుతుంది. తెలంగాణలో బలం పెంచుకోవడంతో పాటు ఆంధ్రాలో నాలుగు సీట్లు సంపాదించుకుంటే లక్ష్యం నెరవేరి నట్లే. నిజానికి తెలంగాణ బీజేపీకి ముందునుంచి అనుకూలంగానే ఉన్నా దానిని సక్రమంగా వినియోగించు కోవడంలో బిజెపి తప్పటడుగులు వేసింది. బీఆర్‌ఎస్‌లో కొందరిని, కాంగ్రెస్‌లో కూడా కొందరిని తమ వైపు తిప్పుకుని చక్రం తిప్పగల అవకాశం బీజేపీకి వస్తుంది. ఇకపోతే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పాటు మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి మొదటి దశలో 42 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. తమిళనాడులో ఒకే దశలో ఎన్నికలు పూర్తి కానున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం తమిళనాడులోని 39 స్థానాలకు గాను డీఎంకే 24, కాంగ్రెస్ 8, సీపీఐ, సీపీఎం చెరో రెండు సీట్లు, వీసీకే, ఐయూఎంఎల్ ఒక్కో సీటు, అన్నాడీఎంకే ఒక్కో సీటు గెలుచుకున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో గౌరవప్రదమైన స్థాయిలో సీట్లు గెలవడంపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ప్రధానంగా తమిళనాడులోని 39 స్థానాల్లో మిత్రపక్షాలతో కలిసి పోటీ చేస్తుంది. ఈసారి కనీసం 5 నుంచి 10 స్థానాలు ఎన్డీయే కూటమి గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులో గత బీజేపీకి ప్రస్తుత బీజేపీకి పూర్తిగా తేడా కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతూ వస్తోంది. పాదయాత్రలతో పాటు.. డీఎంకే అవినీతిపై ఆయన ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు విడుదల చేశారు. దీంతో డీఎంకే సైతం బీజేపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. దీంతో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పోరు.. డీఎంకే, బీజేపీగా మార్చేశారు అన్నామలై. ప్రధాని మోదీ సైతం తమిళనాడుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. దీంతో తమిళనాడులో బీజేపీ ఏ మేరకు ప్రభావం చూపిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# కాంగ్రెస్ ఖాతాల స్తంభన ఓ కుట్ర

మొదటిపేజీ తరువాయి..

చర్యలకు దిగారని మండిపడింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జైరామ్ రమేశ్ తదితరులు గురువారం ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్, ఎన్నికల బాండ్ల అంశాలపై నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ పార్టీని దెబ్బతీసేందుకే ప్రధాని మోదీ తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని వీరంతా మండిపడ్డారు. ఎన్నికల వేళ డబ్బులేకపోవడంతో ప్రచారం చేసులేకపోతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి పాల్పడుతున్న నేరపూరిత చర్య ఇదని మండిపడ్డారు. మా బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారు. ఈ రోజుల్లో అకౌంట్లు పనిచేయకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో మీకు తెలుసు. ఎలాంటి లావాదేవీలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్ చేయడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఖర్గేతో పాటు.. ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు మండిపడ్డారు. బీజేపీ అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తమ పార్టీకే కాదని మొత్తం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమన్నారు. ప్రజలు పార్టీ కోసం ఇచ్చిన విరాళాలను వాడుకోకుండా చేయడం అప్రజాస్వామికమన్నారు. ఎన్నికల వేళ ప్రచారం కోసం ప్రకటనలు ఇవ్వలేకపోతున్నాం. మా నేతలను ఎక్కడికీ పంపించలేకపోతున్నాం. విమాన ప్రయాణాలు పక్కనబెట్టండి.. కనీసం రైలు టికెట్లు కొనడానికీ మా వద్ద డబ్బుల్లేవ్ అని రాహుల్ గాంధీ తెలిపారు. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేయడం కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమని ఆయన దుయ్యబట్టారు. ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యం అనేదే లేకుండా పోయింది. అది అబద్ధంగా మారింది. దేశంలో 20శాతం ఓటర్లు మాకు మద్దతుగా ఉన్నారు. కానీ మేం రెండు రూపాయలు కూడా చెల్లించలేక పోతున్నాం. ఎన్నికల్లో పోరాడకుండా మా సామర్థ్యాన్ని అడ్డుకుంటున్నారు. దీనిపై ఈసీకి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని కేంద్రంపై రాహుల్ మండిపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యమే లేదన్నారు. బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేస్తే ఎన్నికల్లో ఎలా పోటీ చేయగలమన్నారు. ఎవరిదైనా బ్యాక్ అకౌంట్ మూసివేసినా, ఏటీఎం కార్డు పని చేయకుండా చేస్తే జీవించగలరా.. ప్రస్తుతం తాము ఎన్నికల్లో ప్రచారం చేసే పరిస్థితి లేకుండా బీజేపీ కుట్రకు పాల్పడిందన్నారు. ఎన్నికలకు 2 నెలల ముందు ఇలా చేయడం వల్ల కాంగ్రెస్‌ను ఎన్నికల్లో పోటీ చేయనివ్వకూడదనేదే బీజేపీ ఉద్దేశంగా కనిపిస్తోందని రాహుల్ ఆరోపించారు.


అంతకుముందు సోనియా గాంధీ మాట్లాడుతూ ప్రధానిపై విమర్శలు గుప్పించారు. మా బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను బలవంతంగా లాగేసుకుంటున్నారు. కాంగ్రెస్‌ను ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రధాని మోదీ వ్యవస్థీకృతంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఓవైపు ఎన్నికల బాండ్ల వ్యవహారం.. మరోవైపు దేశంలోని ప్రధాన ప్రతిపక్షం ఆర్థిక లావాదేవీలపై దాడి జరుగుతోంది. ఇన్ని సవాళ్ల నడుమ ఎన్నికల్లో మేం సమర్థంగా ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం అని ఆమె అన్నారు. ఎలక్టోరల్ బాండ్లు తీవ్రమైన అంశమని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలిపారు. కేంద్రం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, కాంగ్రెస్‌ను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టే కుట్ర కనిపిస్తోందని, కేంద్రం తీరు సరిగా లేదని, కాంగ్రెస్ అకౌంట్లపై ఫ్రీజ్ తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను బలహీనపరిచే కుట్ర చేస్తున్నారని, కాంగ్రెస్ అకౌంట్లపై ముప్పేట దాడి జరుగుతోందని, అకౌంట్లను ఫ్రీజ్ చేయడమనేది దారుణమైన విషయమని సోనియా గాంధీ మండిపడ్డారు. నిధుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సోనియా ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి వచ్చిన ఎలక్టోరల్ బాండ్లపై దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ డిమాండ్ చేశారు. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా బీజేపీకి 56 శాతం నిధులు వస్తే.. కాంగ్రెస్‌కు 11 శాతం ఫండ్స్ మాత్రమే వచ్చాయన్నారు. బీజేపీకి రూ.వేల కోట్ల ఎలక్టోరల్ బాండ్లు ఎలా వచ్చాయని ఆమె ప్రశ్నించారు. ఎలక్టోరల్ బాండ్‌ల వల్ల బీజేపీ భారీగా లాభపడిందన్నారు. తాము ప్రజల నుంచి న్యాయబద్ధంగా సేకరించిన నిధులను ఐటీ ఫ్రీజ్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అధికార పక్షం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని.. దేశ చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదని మండిపడ్డారు. ఎలక్టోరల్ బాండ్ల విషయంలో జరుగుతున్న పరిణామాలు అసాధారణమైనవని, అప్రజాస్వామికమైనవని సోనియా అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ను అర్థికంగా ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతుందని సోనియా గాంధీ ఆరోపించారు. కేంద్రం తీరు సరిగ్గా లేదన్న ఆమె.. కాంగ్రెస్ అకౌంట్లపై ఫ్రీజ్ తొలిగించాలని కోరారు. కేంద్రం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పరిచే కుట్రలు జరుగుతున్నా యని చెప్పారు. నిధుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సోనియా ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల



ప్రక్రియ పారదర్శకంగా జరగాలంటే తమ బ్యాంకు ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేయాలని కోరారు. అభ్యర్థులకు ఇచ్చేందుకు డబ్బు లేదన్నారు. సమయం చూసి కాంగ్రెస్‌ను దెబ్బ తీస్తున్నారని దుయ్యబట్టారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఎవరు లబ్ది పొందారో దేశం మొత్తానికి తెలుసని మరో కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ ఆరోపించారు. ఇది అత్యంత తీవ్రమైన అంశమని అన్నారు. మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసిందని ఆరోపించారు. అధికార పార్టీ వైఖరి ఎంతో ప్రమాదకరమని అన్నారు. బీజేపీ వేల కోట్ల రూపాయిలు విరాళాలుగా తీసుకుని.. కేవలం మా బ్యాంకు ఖాతాలను ఎందుకు స్తంభింపజేసిందని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు, ఆదర్శాలకు భారత్ పేరు గాంచిందని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన విషయం ప్రజలకు తెలిసిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిష్పక్షపాతమైన ఎన్నికలు తప్పనిసరన్నారు. ప్రతి ఒక్కరికీ సమానమైన అవకాశాలు ఉండాలని ఖర్గే పేర్కొన్నారు. మోదీ పాలనలో భారతదేశ ప్రతిష్ట దిగజారు తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖాతాలను సీజ్ చేయడం ద్వారా ఎన్నికల్లో పోటీకి సంబంధించి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింద న్నారు. ఓ రాజకీయ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డంకులు సృష్టించడం సరికాదని.. ఖర్గే అభిప్రాయపడ్డారు. ఎక్కడ చూసినా బీజేపీ ప్రకటనలే కనిపిస్తు న్నాయి. తమ బ్యాంకు ఖాతాలు స్తంభిపజేయడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకెన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం తాము ప్రచారం చేసుకోలేకపోతున్నామన్నారు. పోస్టర్లు వేయించడానికి వీలులేని పరిస్థితులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కల్పిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ప్రజలకు తమకు మద్దతు ఇవ్వాలని అజయ్ మాకెన్ కోరారు. బీజేపీతో సహా ఏ రాజకీయ పార్టీ ఆదాయపు పన్ను చెల్లించనప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 బ్యాంకు ఖాతాలను ఎందుకు ఫ్రీజ్ చేశారని ఆయన ప్రశ్నించారు.

# సీఎం కేజ్రీవాల్ అరెస్ట్



మొదటిపేజీ తరువాయి..

అయితే సీఎంను అరెస్ట్ చేయడంపై ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించామన్నారు.

దీనిపై ఈరోజు రాత్రే విచారణ జరపాలని కోరామన్నారు. ఈ మద్యం పాలసీ కేసులో ఇప్పటికే ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితను కూడా ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. మనీశ్ సిసోడియా గత రెండేళ్లుగా ఈ కేసులో జైలు శిక్షను అనుభవిస్తున్నారు. ప్రస్తుతం కవితను ఐదో రోజు ఈడీ అధికారులు విచారిస్తున్నారు. దాదాపు రూ.1,00 కోట్ల మేర ఈ కేసులో అవినీతి జరిగినట్లు ఈడీ అధికారులు ఇప్పటికే పలు మార్లు వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఢిల్లీ సీఎం అరెస్ట్ కావడంతో ఢిల్లీలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఢిల్లీలోని సీఎం కేజ్రీవాల్ ఇంటికి చేరుకున్న 12 మంది ఈడీ అధికారులు ఆయన ఇంట్లో మనీలాండరింగ్ కేసుకు సంబంధించి తనిఖీలు చేస్తున్నారు. వీరంతా సెర్చ్ వారెంట్ తోనే వచ్చి తనిఖీలు చేస్తున్నట్లు వెల్లడించారు. కేజ్రీవాల్ ఫోన్ తీసుకు తీసుకుని ఈడీ అధికారులు సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో భారీగా ఆప్ నేతలు, కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకున్నారు. ఎంటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా భారీగా పోలీసులు ఆయన ఇంటి చుట్టూ మోహరించారు. సీఎం కేజ్రీవాల్ ఇంటికి చేరుకునే అన్ని దారులను ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర బలగాలు మూసివేశాయి. దీంతో పాటుగా ఢిల్లీలోని ఈడీ కార్యాలయం వద్దకు భారీ సంఖ్యలో బలగాలు మోహరించాయి. ఇదిలా ఉండగా.. ఢిల్లీ హైకోర్టు మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ కు మద్యంతర ఉపసమనాన్ని నిరాకరించడంతో.. ఆయన తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్ ఇంటిలో ఈడీ అధికారులు తనిఖీలు చేయడాన్ని పంజాబ్ సీఎం భగవత్ సింగ్ మాన్ ఖండించారు. సీఎం కేజ్రీవాల్ ను అరెస్ట్ చేయడానికి ఈడీ అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.

## కాళేశ్వరం డిజైన్లపై ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ ఆరా

మొదటిపేజీ తరువాయి..

జరిపింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ డిజైన్ల వివరాలపై ఆరా తీస్తోంది. వాటిని రూపొందించిన సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజినీర్లతో ఇప్పటికే బుధవారం సమావేశమైంది. గురువారం కూడా ఈ భేటీ కొనసాగింది. ప్రాజెక్టు నిర్మాణంలో బాధ్యులైన ఇంజినీర్లతో విడివిడిగా సమావేశమవుతున్న చంద్రశేఖర్ అయ్యర్, సభ్యులు.. డిజైన్లకు సంబంధించిన వివరాలు తీసుకున్నారు. ఆనకట్టల నిర్వహణ బాధ్యతలు చూసే ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగం నుంచి కమిటీ సమగ్ర వివరాలు కోరింది. 2019లో సమస్యలు ఉత్పన్నమైనప్పటి నుంచి తీసుకున్న చర్యలు, చేపట్టిన తనిఖీల వివరాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల నిర్మాణ పనులు చేసిన గుత్తేదార్ల ప్రతినిధులతోనూ నేడు సమావేశం కానుంది. మూడు ఆనకట్టల మోడల్స్‌ను కమిటీ శుక్రవారం పరిశీలించనుంది.

## ఈసీకి ఎలక్టోరల్ బాండ్ల నంబర్లను అందించిన ఎస్బీఐ

మొదటిపేజీ తరువాయి..

సుప్రీంకోర్టు ఎస్బీఐపై సీరియస్ అయి.. మార్చి 21వ తేదీలోగా నెంబర్లతో సహా పూర్తి వివరాలు అందించాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈసీకీ ఎస్బీఐ లక్టోరల్ బాండ్ల నెంబర్లను అందించింది. ఎస్బీఐ అందించిన ఈ డేటా ద్వారా.. ఏ దాత ఏ రాజకీయ పార్టీకి ఎంతెంత విరాళాలు అందించారో పూర్తి వివరాలు త్వరలోనే బయటకు వస్తాయి. అయితే బ్యాంకు అందించిన వివరాలను ఎన్నికల సంఘం త్వరలోనే ఈసీ వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయనుంది. ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన అన్ని వివరాలను ఎన్నికల కమిషన్ కు అందజేసినట్లు ఎస్‌బీఐ గురువారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. తాజాగా ఎస్‌బీఐ అందించిన డేటాలో %ఖ=చీ% నంబర్, జర్నల్ తేదీ, కొనుగోలు చేసిన తేదీ, గడువు తేదీ, కొనుగోలుదారు పేరు, బాండ్ నంబర్, డినామినేషన్‌లు, ఇష్యూ బ్రాంచ్ కోడ్, స్థితితో సహా ఎలక్టోరల్ బాండ్‌లను కొనుగోలు చేసిన వారి వివరాలు కూడా ఉన్నాయి. ఎస్‌బీఐ ఇప్పటి వరకు రెండు జాబితాలను ఈసీకి అందించింది. ఎస్‌బీఐ అందించిన ఈ డేటాను ఎన్నికల సంఘం మార్చి 14న తన వెబ్ సైట్ లో పొందుపరిచింది. ఎస్‌బీఐ ఈసీకి అందజేసిన మొదటి డేటాలో దాతల పేర్లు, బాండ్ల పేర్లు, వాటిని కొనుగోలు చేసిన తేదీలు ఉన్నాయి. అయితే ఆ డేటాలో యూనిక్ నెంబర్ లేకపోవడంతో ఆ డేటాను కూడా ఈసీకి అందించాలని సుప్రీంకోర్టు ఎస్‌బీఐకి ఆదేశించింది. దీనిపై రాజకీయ పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఎస్‌బీఐకి మార్చి 21వ సాయంత్రం 5 గంటలులోగా ఎలక్టోరల్ బాండ్ల నెంబర్లను అందించాలని పేర్కొంది. దీంతో ఎస్‌బీఐ పూర్తి సమాచారాన్ని ఈసీకి అందించింది.

## కొనసాగుతున్న బదిలీల వేటు

### అసోం, పంజాబ్‌లో పోలీస్ అధికారుల బదిలీ ఆదేశాలు జారీ చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,మార్చి21: సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం బదిలీల వేటు కొనసాగిస్తోంది. తాజాగా అస్సాం, పంజాబ్‌లోని జిల్లా స్థాయి పోలీసు ఉన్నతాధికారుల్ని బదిలీ చేసింది. ప్రముఖ రాజకీయ




నాయకులతో బంధుత్వం ఉన్న అధికారులను ఆ విధుల నుంచి పక్కనపెట్టామని తెలిపింది. ఆ పోస్టులు ఐఏఎస్, ఐపీఎస్ కేడర్ అధికారులకు కేటాయించినవి కావడంతో ఈ చర్యలు తీసుకుంది. అలాగే పంజాబ్, ఒడిశా, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో నాన్ ఎన్‌కేడర్ జిల్లా మేజిస్ట్రేట్లు ఎస్పీలను ఇతర విభాగాలకు మార్చాలని ఆయా ప్రభుత్వాలకు సూచించింది. ఇటీవల పశ్చిమ్ బెంగాల్ డీజీపీతో పాటు 6 రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులను తప్పించిన సంగతి తెలిసిందే. వారితోపాటు రెండు రాష్ట్రాల్లో సాధారణ పరిపాలనశాఖ కార్యదర్శులను బదిలీ చేసింది. ఎన్నికలకు సంబంధంలేని విధులకు డీజీపీ రాజీవ్ కుమార్‌ను బదిలీ చేయాలని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఈసీ ఆదేశించింది. ఆయనకు జూనియర్‌గా ఉన్న అధికారిని డీజీపీగా తాత్కాలికంగా నియమించాలని సూచించింది. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, గుజరాత్, ఝార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ హోంశాఖల కార్యదర్శులపైనా ఈసీ వేటు వేసింది. వీరంతా ముఖ్యమంత్రి కార్యాలయంతోపాటు మరో చోట విధులను నిర్వర్తిస్తున్నారని పేర్కొంది. దీనివల్ల ఎన్నికల పక్రియలో పారదర్శకత, నిష్పాక్షికతకు భంగం కలుగుతుందని భావించినట్లు వెల్లడించింది. కాగా, ఏడు దశల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 19న తొలివిడత పోలింగ్ జరగనుంది.

## ఢిల్లీలో కుప్పకూలిన రెండంతస్తుల బిల్డింగ్

### ఇద్దరు మృతి, ఆరుగురు కార్మికులకు తీవ్ర గాయాలు

న్యూఢిల్లీ,మార్చి21: ఢిల్లీలోని కబీర్ నగర్ లో ఘోర ప్రమాదం జరిగింది. నిర్మాణంలో ఉన్న భవనంలోని ఒక భాగం ఇవాళ (గురువారం) తెల్లవారు జామున 2. 30 గంటల సమయంలో కుప్పకూలి పోయింది. భవనం కూలిన టైంలో అందులో కార్మికులు పనులు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు చనిపోగా.. ఆరుగురు కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు ఘటన స్థలికి చేరుకొని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది స్థానికుల సహాయంతో సహాయక చర్యలు కొనసాగించారు. గాయపడిన వారిని స్థానిక జీటీబీ ఆస్పత్రికి తరలించగా.. అయితే, అర్షద్, తౌహీద్ లు చికిత్స పొందుతూ మరణించారు. రెహాన్, అరుణ్, నిర్మల్, జలధర్ లు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

**PUBLIC NOTICE**

This to inform to the general public at large that, Bojjawar Sachin S/o Bojjawar Shyam Rao R/o Plot No. 43, Kailash nagar, Mavala, Dist. Adilabad is the owner of Plot No. 7, measuring 36' x 44'=1584 Sq Fts. in Sy. No. 32/C as per registration Sy. No. 32/3/2 as per Pahani & 1B, situated at Village Dasnapur, G.P. & Mdl; Mavala, Adilabad, within the limits of Adilabad Municipality.

That, the original link document No. 9666/2021 & 816/2018 are been lost.

If anyone has any claim, right, title or interest of any kind in the said property, they may contact the undersigned within 15 days of the publication of this Notice, with all documents of claim and title. If any one finds the above document kindly handover to undersigned.

If no objection is received within 15 days, and if any claim and objection arise, it shall be deemed to have been waived.

Bipin Kumar Patel
Advocate,
ADARSH Building,
N.H.No.7, Adilabad,
Cell: 9440005500

Dt: 20-03-2024

# మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

మొదటిపేజీ తరువాయి..

పార్లమెంట్ నుంచే మొదలైందని, వందరోజులు పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టామని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా..'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10లక్షలకు పెంపు, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసుకుంటున్నాం..

మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిది.. మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంఖుస్థాపన చేసునుకున్నాం.. మెట్రో, ఎంఎంటీఎస్ రావాలన్నా.. జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్య తీరాలన్నా..

కాంగ్రెస్ ను గెలిపించుకోవాలి. తెలంగాణ రాష్ట్రమంతా తుఫాను వచ్చినట్లు గెలిచినా మల్కాజిగిరి పార్లమెంట్ లో ఫలితాలు ఆశించిన స్థాయిలో రాలేదు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం 4 స్థానాలు గెలిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేది.. అందుకే మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి%ా% అప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి మనకు అవకాశం వచ్చింది.. పార్లమెంట్ తో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలవాలి.. హెలీ పండగలోగా అధిష్టానం అభ్యర్థులను ప్రకటిస్తుంది. కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత నాది. మనకుబలమైన నాయకత్వం ఉంది.. సమన్వయంతో ముందుకెళ్ళాల్సిన అవసరం ఉంది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేసిన అభ్యర్థులు ఒక ఐదుగురు సభ్యులతో కమిటీ వేసుకోవాలి. వారికి పోలింగ్ బూత్ ల వారీగా పని విభజన చేసుకుని సమీక్ష చేసుకోవాలి. రేపు సాయంత్రం కంటోన్మెంట్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవాలి. ఉదయం 7 గంటలకే నాయకులు బస్తీ బాట పట్టాల్సిందే.. ప్రణాళికబద్దంగా ప్రచారం



నిర్వహించుకోవాలి.. మల్కాజిగిరి క్యాంపెయిన్ మోడల్ రాష్ట్రమంతా అనుసరించేలా నిర్వహించాలి. ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకం. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నిక అభ్యర్థిది కాదు%ా% ముఖ్యమంత్రిది.. నా బలం.. నా బలగం మీరే%ా% ఎట్టి పరిస్థితుల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందే..' అని ఆయన వ్యాఖ్యానించారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్



రామకృష్ణాపూర్, మార్చి 21, (ప్రజాజ్యోతి ):

మున్సిపాలిటీలలో పనిచేస్తున్న మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల శ్రమను పాలకులు గుర్తించి వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని, కోవిడ్ సమయంలో కార్మికులు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేసి ప్రభుత్వం, ప్రజల మన్ననలను పొందారని, కానీ కార్మికుల పొట్టలు నింపే ప్రయత్నం మాత్రం చేయలేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల శ్రమను గుర్తించి వారికి 26వేల కనీస వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం మున్సిపల్ కార్మికుల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. క్యాతనపల్లి మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమావేశనికి మహేందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అధ్యక్షునిగా ఎం మహేందర్, కార్యదర్శి వేముల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు జి రాజశేఖర్, సహాయ కార్యదర్శి ఎం నారాయణ కోశాధికారి దేవ వరం, ప్రచార కార్యదర్శి కాసర్ల తిరుపతి, కమిటీ సభ్యులు కోణారపు సరోజన, బిరవి, ఐ రాజం, సిహెచ్ పోశం, కాసర్ల కుమార్, ఈ వెంకట్, సిహెచ్ రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్

రామకృష్ణాపూర్, మార్చి 21, (ప్రజాజ్యోతి ):





పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని పార్టీ ఆఫీసులో బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా, విద్యార్థి, యువజన, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరిగింది. నాయ కులు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహ ప్రతి వ్యూహాలపై ప్రచారంలో అనుసరించాల్సిన విధివిధానాలపై కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హామీలపై నిలదీస్తున్న జర్నలిస్టులపై, ప్రజలపై, బిఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. కార్యకర్తలు ఎవరు ఆ ధైర్యపడవద్దని, ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష హోదాను సమర్థవంతంగా నిర్వహించి హుందాగా నిలుస్తామన్నారు. పార్లమెంటు ఎలక్షన్స్ వేదికగా ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు. ఒక్క ఓటమితో ఎవరూ బాధపడవద్దని మొండి ధైర్యంతో ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపి రాష్ట్ర రూపురేఖలు మార్చారని అన్నారు. నాయకునికి పట్టుదల ఉంటే జటిలమైన సమస్యలను కూడా పరిష్కారం చూపుతారని దానికి కేసీ ఆర్ నిదర్శనం అని అన్నారు. తాను డబ్బు కోసం పని చేసే పొలిటిషన్ కాదని ప్రజల కోసం బ్రతికే మనిషినని, తెలంగాణ రాకముందు కరెంటు లేక నీళ్లు లేక ఆకలి చావులు వలసలు ఉండేవని, 60 సంవ త్సరాలు పాలించిన పాలకులు ఉచిత కరెంటు సాగునీరు ఎందు కు ఇవ్వలేదని, అది కేసీఆర్ కు మాత్రమే ఎందు కు సాధ్యమైందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కెసి ఆర్ పాలన ఐటి రంగంలో పరిశ్రమలకు 4 వందల కోట్లు పెట్టుబడులు కేటీఆర్ తెచ్చారని%ఓ% 18 లక్షల మందికి ఐటి రంగంలో ఉద్యోగాలు ఇవ్వడం జరిగిం దన్నారు. గత ప్రభుత్వంలో 12660 గ్రామపం చాయ తీలు పెరిగితే ఉద్యోగ కల్పన జరిగిందని, రెసిడెన్షియల్ స్కూల్ పెరిగితే కొత్త ఉద్యోగాలు వచ్చాయని, కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తామే ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటుదన్నారు. సింగరేణిలో 18 వేల మందికి డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్ కాదా అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పథకాలు అమలు చేతగాక గత ప్రభుత్వం పై విష ప్రచారం చేస్తుం దన్నారు. చాలామంది నాయకులు దురాశతో పార్టీలు మారుతున్నారని లక్షల మంది కార్యకర్తలతో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందన్నారు. ఎన్నికలలో గెలుపు ఓట ములు సహజమని కార్యకర్తలు నిరాశ పడాల్సిన అవసరం లేదని తెలిపారు. చెన్నూరులో 1600 కోట్ల రూపాయల పనులను రద్దు చేశారని, మూడు మున్సిపాలిటీలలో 100 కోట్ల పనులను నిలిపివేశారని అన్నారు. కుటుంబ పాలన గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని, వివేక్ ది కుటుంబ పాలన కాదా అని ప్రశ్నించారు. తాను ప్రజల నుంచి వచ్చిన నాయకుడనని కార్పొరేట్ కంపెనీలు పరిశ్రమలు తనకు లేవని, పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్, పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య, సుదర్శన్ గౌడ్, సోషల్ మీడియా ప్రతిని ధులు, బీఆర్ఎస్ యూత్ నాయకులు, పార్టీ నాయకులు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవం

గౌరవ అధ్యక్షులు డాక్టర్ దామెర రాములు.



నిర్మల్ మార్చి 21( ప్రజాజ్యోతి )

గురువారం రోజు తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో డాక్టర్ దామెర రాములు నిర్మల్ నర్సింగ్ హోమ్ లో గల సాహితీ క్షేత్ర సమావేశం మందిరంలో తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా తెరవే గౌరవ అధ్యక్షుడు డాక్టర్ దామెర రాములు పాల్గొని ప్రసంగించారు. ప్రజలను చైతన్యవంతం చేయడంలో కవిత్వం, కీలక పాత్ర పోషిస్తుందని, కవిత్వం లేని సమాజాన్ని ఊహించలేమని, కవులు ఎప్పుడు ప్రజల వైపు నిలబడతారని డాక్టర్ దామెర రాములు అన్నారు. మానవ సంబంధాలను కవిత్వం మాత్రమే వ్యక్తం చేస్తుందని, కవి సత్యం వైపు నిలబడి కవిత్వం రాస్తారని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో తెరవే నిర్మల్ జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల హనుమంతు సలహా సభ్యులు పత్తి శివప్రసాద్ కోశాధికారి పోలీస్ భీమేష్, సంపత్ మరియు సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి వాడెన్ కాకుండా రెగ్యులర్ వార్డెన్ ను నియమించాలి.

### టీజీవిపి ఆర్గనైజేషన్

నిర్మల్ మార్చి 21( ప్రజాజ్యోతి )



నిర్మల్ జిల్లాలోని ముధోల్ నియోజకవర్గం లో గల లోకేశ్వరం మండల కేంద్రంలో స్థానిక ఎస్సీ హాస్టల్ ను సందర్శించడం జరిగింది. గురువారం రోజున విద్యార్థుల సమస్యలే ప్రధాన ఎజెండాగా నిరంతరం తెలంగాణ విద్యార్థి పరిషత్ తెలంగాణ విద్యార్థుల సమస్యల పైన ప్రతిరోజు నిరంతర పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కొట్టూరి ప్రవీణ్ కుమార్ గురువారం స్థానిక మండలంలోని హాస్టల్ సందర్శించడం జరిగింది. ఇక్కడ చూసుకుంటా ఉంటే 90 మంది విద్యార్థుల సంఖ్య ఉండగా ఇన్చార్జి వార్డెన్ నియ మించిన ప్పటికీ ఇన్చార్జి వార్డెన్ సరైన టైంలో రాక పోవడంలో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు అదేవిధంగా రాత్రి సమయంలో వాచ్మెన్ సరిగ్గా ఉండటం లేదని స్థానికులు చెప్తున్నారు, కొద్దిసేపటి క్రితమే స్థానిక సంక్షేమ అధికారి జిల్లా వచ్చినప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉండడంతో తెలుసుకొని రోజు వారి మెనులో ప్రకారంగా కూరగాయలు కూలిపో వడం తో విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఎలా అందిస్తారని విద్యార్థి పరిషత్ తరపున డిమాండ్ చేస్తా ఉన్నాం.

జిల్లా అధికారి ఇప్పుడే వచ్చినప్పటికీ కూరగాయ లు వారం రోజుల క్రితం తేవడంతో పరిశీలించక పోవడం సిగ్గుచే టని అన్నారు , ఈ వార్డెన్ మరియు జిల్లా ఇన్చార్జి అధి కారి ని కూడా సస్పెండ్ చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ తరపున డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ప్రజా ఫిర్యాదుల విభాగంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ పట్టణ కన్వీనర్ జాదవ్ మిథున్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లే మనిషికి జీవనాధారం



నేరడిగొండ మార్చి 21 (ప్రజా జ్యోతి):

పచ్చని చెట్లతోనే ప్రపంచ జీవరాశికి మనుగడ, మానవుడి స్వార్థం వల్ల నానాటికి అడవులు అంతరించిపోతున్నాయి,గురువారం మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో ప్రపంచ అడవుల దినోత్సవాన్ని పురస్కరించుకొని , భూమిపై ఉన్న అటవీ ప్రాంతాల విశిష్టత వాటి పరిరక్షణ అవశ్యకతను గుర్తించేలా విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలను నిర్వహించడం జరిగిందని ఎఫ్ ఆర్ వో, బి గణేష్ పేర్కొన్నారు, ఈ వ్యాసరచన డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్, చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకున్నారని వారిలో జెడ్ పి ఎస్ ఎస్ నేరడిగొండ ఎస్ ప్రియా, సోలంకి హర్షవర్ధన్, టీటీడబ్ల్యూఆర్ బుగ్గారం నుండి మడావి దయా దీక్షిత,ఎం నందిని,ఎస్ ప్రసన్న, వై శ్రీవిద్య, జెడ్ పి హెచ్ ఎస్ వాంకిడి నుండి ఎస్ సాయిరాం,సాబ్లె సంతోష్, ఆశ్రమ హై స్కూల్ కొరటికల్ కె నుండి టి దేవేందర్ , సిహెచ్ వినాయక్ లకు ప్రశంస పత్రాలు అందుకున్నారు వీరిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అభినందించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్కడ పడితే అక్కడ చెత్త పారవేయవద్దు

### డిఈఈ సుధా మాధవి

మల్కాజిగిరి, మార్చి 21, (ప్రజాజ్యోతి):



ఎక్కడ పడితే అక్కడ చెత్త పార వేయవద్దని శానిటరీ విభాగం డిఈఈ (గణ %డ% వ్యర్థ) సుధా మాధవి అన్నారు. గురువారం మల్కాజిగిరి సర్కిల్ పారిశుద్ధ్య విభాగం ఆధ్వ ర్యంలో మీర్జాలగూడలో ని బేతల్ ప్రేయర్ హౌస్ వద్ద బిజెఆర్ నగర్, పివిఎన్ కాలనీ వాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి హజరైన ఆమె మాట్లాడుతూ.. కాలనీ వాసులు, దుకాణదారులు చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారేయకుండా, జీహెచ్ఎంసీ స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికులకు చెత్త ను అందచేయాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి నెల రూ 100 ఇస్తే సరిపోతుంద న్నారు. బహిరంగంగా చెత్త పార వేయడం వల్ల రాబోయే రోజులలో అతి భయంకరమైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలందరూ స్వచ్ఛతను పాటించాలని కోరారు. ప్రజలకు అవగాహన కల్పించే ఈ కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ లో సుమారు 35 ప్రాంతాలలో గోడలపై చేతి రాతలు రాయించినట్లు తెలిపారు. ప్రజలందరూ సహకరిస్తే దశల వారీగా ఓపెన్ గార్బేజ్ పాయింట్స్ ను నిర్మూలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొ న్న సికింద్రాబాద్ జాయిం ట్ కమిషనర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మహానగర పాలక సంస్థ హైదరాబాద్ లోని వివిధ ప్రాంతా లలో జివిపి గార్బేజ్ వార్నబుల్ పాయింట్, బహిరంగ చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి సంపూర్ణంగా చెత్త తొలగిం పుకు తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, పారిశుద్ధ్య సిబ్బంది పని తీరును అభినందించారు. ప్రజలు కూడా తమ వంతు సహకారాన్ని తమ సిబ్బంది కి అందించి స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేతల్ ప్రేయర్ హౌస్ ప్రేమ్ కుమా ర్ పివిఎన్ కాలనీ వాసు లు శ్రీనివాస్, మాణిక్యం రావు, అధికారులు చింత శ్రీనివాస్, నాగరాజు, శానిటరీ సూపర్వైజర్లు , శానిటరీ జవాన్ లు సంజీవ, యాదగిరి, ఎస్ఎఫ్ఏలు శేఖరయ్య, ఎల్లయ్య,గిరి, వసంత తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ బాలికల ఉన్నంత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్.



నిర్మల్ మార్చి 21( ప్రజా జ్యోతి )



నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ గురువారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సోమవారపేట ను ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మన ఊరి మన బడి పథకం కింద మంజూరైన నిర్మాణ పనులను సమీక్షించారు మధ్యాహ్న భోజనలో వండించిన పదార్థాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల భవనం సుందరంగా కలదని పరిసరా లు పరిశుభ్రంగా కలవని ప్రశంసించారు తరగతి గదులలో విద్యార్థుల అభ్యాసనం గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొదటిసారి పాఠశాలకు వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ ని ప్రధానోపాధ్యాయులు మురార పరమేశ్వర్ శాలువతో సత్కరించారు

## 'ఈటల' కు శుభాకాంక్షలు అందచేసిన కార్పొరేటర్ సునీత యాదవ్

మౌలాలి, మార్చి 21, (ప్రజాజ్యోతి):



బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను బుధవారం సాయం త్రం మౌలాలి డివిజన్ కా ర్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కలిసి పూలబొకే, శాలువతో సన్మానించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ..త్వరలో జరగ బోయే ఎన్నికల్లో మల్కాజి గిరి లోక్ సభ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలిచి, భవి ష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## మల్కాజిగిరి లో మరో మారు' కాంగ్రెస్' దే ఘన విజయం

### : ధరణి కుమార్



మల్కాజిగిరి, మార్చి 21, (ప్రజాజ్యోతి) :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ని వినాయక్ నగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు ధరణి కుమార్ మర్యాద పూర్వ కంగా కలిశారు. గురు వారం రేవంత్ రెడ్డి నిర్వ హించిన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం నాయకుల సమావే శానికి హజరైన మల్కాజి గిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజక వర్గం ఇన్ ఛార్జ్ మైనంపల్లి హన్మంతరావు సహాకారంతో ఈ సమావే శంలో పాల్గొన్న ధరణి కుమార్ ఆ కార్యక్రమం అనంతరం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ధరణి కుమార్ మాట్లాడు తూ..త్వరలో జరగనున్న మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ విజయం సాధించాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు దిశా నిర్ధేశ నం చేశారని చెప్పారు. మల్కాజిగిరిలో మరో మారు కాంగ్రెస్ విజయ ఢంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధి ష్టానం నిర్ణయించిన అభ్యర్థి విజయానికి తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు.

## వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని స్వచ్ఛంద రక్తదానం

రామకృష్ణాపూర్, మార్చి 21, (ప్రజాజ్యోతి ):

గద్దెరాగడి ప్రాంతానికి చెందిన ఆకనపల్లి సురేష్ తన వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పదిమంది మిత్ర బృందంతో కలిసి ఇండియన్ రెడ్ కాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్త నిధి కేంద్రానికి స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఈ కార్యక్రమనికి రెడ్ క్రాస్ స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ వి మధుసూదన్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి కే సత్యపాల్ రెడ్డి పాల్గొని రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వి మధుసూ దన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ జన్మ దినోత్సవం, వివాహ మహోత్సవాల సందర్భంగా స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తారు. ఈ శిబిరంలో ఆకనపల్లి సురేష్, వేణుగోపాల్, శ్రీధర్, శరత్, రమేష్, బ్లడ్ మోటివేటర్ ప్రేమ్ కుమార్ సింగ్, రక్త నిధి సిబ్బంది కె మాధవి సూపర్వైజర్ రేఖ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని స్వచ్ఛంద రక్తదానం

రామకృష్ణాపూర్, మార్చి 21, (ప్రజాజ్యోతి ):



గద్దెరాగడి ప్రాంతానికి చెందిన ఆకనపల్లి సురేష్ తన వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పదిమంది మిత్ర బృందంతో కలిసి ఇండియన్ రెడ్ కాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్త నిధి కేంద్రానికి స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఈ కార్యక్రమనికి రెడ్ క్రాస్ స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ వి మధుసూదన్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి కే సత్యపాల్ రెడ్డి పాల్గొని రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ జన్మ దినోత్సవం, వివాహ మహోత్సవాల సందర్భంగా స్వచ్ఛంద రక్తదానా నికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తారు. ఈ శిబిరంలో ఆకనపల్లి సురేష్, వేణుగోపాల్, శ్రీధర్, శరత్, రమేష్, బ్లడ్ మోటివేటర్ ప్రేమ్ కుమార్ సింగ్, రక్త నిధి సిబ్బంది కె మాధవి సూపర్వైజర్ రేఖ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 21 :** స్థానిక అభ్యాసన ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి రూమ్ కు వెళ్లి అయన పరిశీలించారు. మాస్ కాపీ జరుగకుండా జాగ్ర తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాలు, నిరంతరం విద్యుత్ సరఫరాలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను పరిశీలించారు.ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని, సెల్ ఫోన్‌ను అనుమతించవద్దని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 7212 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని, ఈ రోజు 7181 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనారని, 31 మంది విద్యా ర్థులు గైర్హాజరు అయినట్లు ఎం ఈ ఓ శ్రీనివాసులు కలెక్టర్ కు ఈ సంద ర్భంగా తెలియజేశారు. చీఫ్ ఎగ్జామినర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ప్రయాణించే సమయంలో టి - సేఫ్ సర్వీస్ ద్వారా భద్రత పొందవచ్చు : జిల్లా ఎస్పీ రితిరాజ్

**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 21 :** మహిళకు మెరుగైన భద్రత కోసం వారి ప్రయాణ పర్యవేక్షణ సేవల కోరకు టి - సేఫ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన తెలంగాణ పోలీస్ ఉమెన్ సేఫ్టీ వింగ్.ఎలాంటి మొబైల్స్ ద్వారా అయిన మహిళలు ప్రయాణించే సమయంలో టి - సేఫ్ సర్వీస్ ద్వారా ప్రయాణ సమయంలో పోలీస్ భద్రతా పొందవచ్చు. మహిళలకు మెరుగైన భద్రతను కల్పించడం లో భాగంగా వారు ప్రయాణించే సమయంలో ప్రయాణ పర్యవేక్షణ సేవలు పొందేందుకు దేశంలో తొలి సారిగా తెలంగాణ పోలీస్ ఉమెన్ సేఫ్టీ విభాగం అందుబాటులోకి తీసుకువచ్చిన టి - సేఫ్ సర్వీస్ ల ను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ జిల్లా మహిళలకు సూచించారు. రాష్ట్రం లో మహిళల భద్రత కోరకు తొలి ప్రాధాన్యతను ఇస్తూ పోలీస్ శాఖ తీసుకుంటున్న అనేక చర్యలతో పాటు వారికి మరింత మెరుగైన భద్రతను కల్పించేందుకు వారు ప్రయాణించే సమయంలో ప్రయాణ పర్యవేక్షణ సేవలను వారికి అందించేందుకు టి - సేఫ్ సర్వీస్ సేవలను పోలీస్ ఉమెన్ సేఫ్టీ వింగ్ అందుబాటులోకి తేవడం జరిగింది.మహిళలు ప్రయాణించే దూరాన్ని ఈ టి - సేఫ్ మానిటర్ చేస్తుంది, అన్ని రకాల మొబైల్ ఫోన్ లకు అనుకూలంగా టి - సేఫ్ సర్వీస్ సేవలు ఉంటాయి. కావున మహిళలు ప్రయాణించే సమయంలో టి - సేఫ్ ద్వారా పోలీస్ భద్రతను పొందగలరు.



సాధారణ మొబైల్ అయితే డయల్ -100 ద్వారా టి - సేఫ్ సేవలు పొందే విధానం. మహిళలు తాము ప్రయాణించే సమయంలో అభద్రతకు గురయ్యే అవకాశం ఉందని భావించినప్పుడు తమ ప్రయాణం పై పోలీస్ పర్యవేక్షణ ఉండాల నుకున్నప్పుడు డయల్ -100 కు కాల్ చేస్తే అత్యవసర సహాయం కోసం నం 1 నొక్కమం టుంది లేదా ప్రయాణ పర్యవేక్షణకు అయితే నం 8 ను నొక్కమ ంటుంది. ప్రయాణ పర్యవేక్షణ కోరకు 8 నొక్కితే వెంటనే నాలుగు డిజిట్స్ నం పాస్వర్డ్ ఎంట్రీ చేయమని ఆడుగుతుంది. నాలుగు డిజిట్స్ నంబర్ నొక్కగానే వారి ఫోన్ టి - సేఫ్ కు కనెక్ట్ అయి వారి ప్రయాణం పర్యవేక్షించడం జరుగుతుంది. తరవాత ప్రతి 15 నిమిషాలకు ఒక సారి సంబంధిత ఫోన్ కు అలర్ట్ కాల్స్ వస్తాయి.వారు రెస్పాన్స్ అయి రీప్లే ఇస్తే సరే ఒక వేళ వారు రెస్పాన్స్ కాక పోయినా లేదా సురక్షితంగా ఉన్నారా అనీ వచ్చిన కాల్స్ కు సురక్షితంగా లేము అనీ రీప్లే ఇచ్చిన పోలీస్ అధికారులు డయల్ - 100 ద్వారా అప్రమత్తం చేసి సంబంధిత లొకేషన్ కు అక్కడి లోకల్ పోలీస్ అధికారులను పంపడం జరుగుతుంది.స్మార్ట్ ఫోన్స్ లలో టి - సేఫ్ యాప్ డౌన్లోడ్ చేసుకునే విధానంలో స్మార్ట్ ఫోన్స్ లోని ప్లే స్టోర్ లోకి వెళ్లి ట్రావెల్ సేఫ్ తెలంగాణ అని టైప్ చేస్తే టి - సేఫ్ కనిపిస్తుంది, ఇన్స్టాల్ చేసుకొని నోటిఫికేషన్స్ ను ఒకే చేసి మొబైల్ నం రిజిస్టర్ చేసి , పేరు ఇతర వివరాలు నమోదు చేసి సైన్ అప్ ఆప్షన్ నొక్కితే ఓటిపి వస్తుంది. ఓటిపి ఎంట్రీ చేస్తే డీటైల్స్ వెరిఫై చేసి అప్డేట్ చేస్తే మీ ఫోన్ లో యాప్ రడి అవు తుంది. మహిళలు తమ ప్రయాణం లో అభద్రతకు గురై తమ ప్రయాణం పై పోలీస్ పర్యవేక్షణ కావాలను కున్నప్పుడు

మొబైల్ లో టి - సేఫ్ యాప్ ను ఓపెన్ చేసి మానిటరింగ్ సర్వీస్ లోకి వెళ్తే స్టార్ట్ మానిటరింగ్ బటన్ వస్తుంది/ కనిపిస్తుంది, ఆ బటన్ ను క్లిక్ చేస్తే ఎక్కడి ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్ళాలని అనుకుంటున్నాము, ఏ వెహికల్ లో వెళుతున్నాను, వెహికల్ నం లు నమోదు చేసి స్టార్ట్ ఆప్షన్ ను నొక్కగానే 4 డిజిట్స్ పాస్వర్డ్ అడుగుతుంది పాస్వర్డ్ ఎంట్రి చేయగానే ట్రిప్ పర్యవేక్షణ ఆక్టివ్ అవుతుంది.తరవాత ప్రతి 15 నిమిషాలకు ఒక సారి, వాహనం వెళ్ళవలసిన దారిలో కాకుండా వేరే దారిలో వెళ్ళిన, ఎక్కువ సేపు ఒకే చోట అగిన వెంట వెంటనే అలర్ట్ నోటిఫికేషన్ లు వస్తాయి వాటికి రీప్లే ఇవ్వాల్సి ఉంటుంది. రీప్లే ఇవ్వక పోయినా లేదా సురక్షితంగా ఉన్నారా అనీ వచ్చిన నోటిఫికేషన్ కు సురక్షితంగా లేము అనీ రీప్లే ఇచ్చిన పోలీస్ అధికారులు డయల్ -100 ద్వారా అప్రమత్తం చేసి సంబంధిత లొకేషన్ కు అక్కడి లోకల్ పోలీస్ అధికారులను పంపడం జరుగుతుంది.

అలాగే ఇదే యాప్ లో అత్యవసర సమయంలో ఉపయోగించాల్సిన డయల్ - 100 ఆప్షన్ కూడ ఉంటుంది. ఈ యాప్ ను ఉపయో గించడం ద్వారా ఏలాంటి వ్యక్తిగత సమచారం బహి ర్గతం అవదు మరియు వారి వ్యక్తి గత సమచారం రహస్యంగా ఉంచబడుతుంది కావున మహిళలు ప్రయాణ సమయంలో అభద్రతకు గురైనప్పుడు, మహిళలు ఒంటరిగ ప్రయాణం చేసే సమయంలో టి - సేఫ్ సేవలను వినియోగించుకోనీ పోలీస్ భద్రతను పొందగలరు.

# అభివృద్ధియే నాలక్ష్యం

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్



మహబూబ్ నగర్ మార్చి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )

రాబోయే రోజుల్లో మహబూబ్ నగర్ ను కులమతాలకు అతీతంగా అందరం కలిసి అభివృద్ధి చేసుకుందామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ రోజు సాయంత్రం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సద్దలగుండు ప్రాంతం లోని అలిబా అబ్దుల్లా మజీద్ లో ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఆయన ముస్లిం మత పెద్దలచే ఉపవాస దీక్ష లను విడిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం లో ప్రతి ఒక్కరూ కూడా ఆనందం గా సంతోషంగా ఉపవాస దీక్షలు చేస్తూ, ఆ భగవంతుని యొక్క ఆశీస్సు లు పొందాలని కోరుతున్నాను అని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా పలు అభివృద్ధి అంశాలను వారి దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది అని వాటన్నింటికి వారు సానుకూలంగా స్పందించారని ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.కనివిని ఎరుగని రీతిలో మునుముందు మహబూబ్ నగర్ ఎంతో అభివృద్ధి చెందుతుంది అని, విద్య, వైద్యం, తోపాటు వివిధ పారిశ్రామిక కంపెనీలు మనకు అందుబాటులో తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అని, పలు కంపెనీలు మన మహబూబ్ నగర్ కు వస్తే నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందన్నారు. మన పిల్లలకు మంచి భవిష్యత్తు కోసం ఇంటర్నేషనల్ స్కూల్స్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కూడా చేస్తున్నామని, అంతేకాకుండా ఎన్నో సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న షాదీఖాన, ఉర్దూ ఘర్ నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని ఆయన స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు స్మశాన వాటికలను ఏర్పాటు చేసి రొడ్డు మార్గాన్ని కూడా కూడా ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మైనారిటీ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, హనీఫ్ అహ్మద్, అవేజ్, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, షబ్బీర్ అలీ, రహెమాన్ సుఫి, జహంగీర్ బాబా, హబీబ్, బి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజలకు .... నీటి ఎద్దడి లేకుండా చూడాలి

## : జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 21 :** వేసవిలో ప్రజలకు త్రాగు నీటి సమస్యలు తలేత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికా రులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహన్ తో కలిసి మండలాల వారిగా ప్రజలకు అందిస్తున్న త్రాగునీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో ప్రజలకు త్రాగునీరు (మిషన్ భగీరథ) ద్వారా అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఎక్కడైన నీటి కొరత తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగు నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాను గ్రామా లలో నిరంతరం అందించాల ని,త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా బోరు బావులు, హ్యాండ్ పంపుల ముందస్తు మరమ్మత్తులు చేపట్టి పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా సిద్ధం చేయాలని అన్నారు. మరమ్మత్తు పనులన్నీ మూడు రోజులలో పూర్తి చేయాలని, అందుకు అవసరమైన గ్రామపంచాయతీ నిధులను వినియో గించుకోవాలని తెలిపారు .పైప్ లైన్లు, మోటార్లను కూడా సరిచూసు కోవాలని సూచించారు.ఇట్టి పనులలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి, గ్రిడ్ ఈఈ భీమేశ్వరరావు, జిల్లా పరిషత్ సి ఈ ఓ కాంతమ్మ, ఇన్చార్జ్ డిపిఓ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో లు, ఎంపిఓ లు, మి షన్ భగీరథ డి ఈ, ఏ ఈ లు, పబ్లిక్ హెల్త్ ఈఈ మహబూబ్ నగర్, మున్సిపల్ కమిష నర్లు, గ్రౌండ్ వాటర్ అధికారులు కూడా పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస మౌలిక సౌకర్యాలు ఉండే విధంగా చూడాలి

-జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మార్చి 21(ప్రజా జ్యోతి):** అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన కనీస మౌలిక సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల రూట్ నిర్ధారణ కొరకు గురువారం ఉదయం ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని దాదాపు అన్ని పోలింగ్ స్టేషన్లను రూట్ వారీగా తిరుగుతూ పరిశీలించారు .ప్రాథమిక పాఠశాల ముందలి తాండా పోలింగ్ కేంద్రం సంఖ్య 13, వెనకి తండా 12, మామిడిమాడాలో 10, 11,సలకెలాపూరులో 15, 16, అప్పరెడ్డిపల్లిలో 17,18 మల్కిమియాపల్లిలో 20, బొడు గట్టు తాండా లో 19/ఎ, రోడ్డు మీది తాండాలో 23 పోలింగ్ స్టేషన్లను సందర్శించారు.ఆయా పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితాలను పరిశీలించారు. డూప్లికేట్ ఓట్లు ఏమైనా ఉన్నాయా అని బి.ఎల్. ఒ లను అడిగి తెలుసుకున్నారు. 85 సంవత్సరాల వయస్సు దాటిన వారిని, దివ్యాంగుల పేర్లను జాబితాలో మార్కింగ్ చేయాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక సదుపాయాలు(లైట్లు, ఫాన్స్, తాగు నీరు, మరుగుదొడ్లు, ర్యాంప్ ) వంటి మౌలికవసతులు ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు.పోలింగ్ స్టేషన్ల సందర్శనలో భాగంగా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలను సైతం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలకు విద్యార్థులు వంద శాతం హాజరయ్యేలా చూడాలని, బడి బయట పిల్లలు ఎవరూ ఉండకూడదని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచేలా కృషి చేయాలని చెప్పారు. మామిడిమాడ,వెనికి తండా, ముందరి తాండ పాఠశాలల్లోని విద్యార్తులతో ముచ్చటించారు.విద్యార్థుల విద్యా ప్రమాణాలు,సామర్థ్యాలను పరిశీలించారు.గణితం, తెలుగు అభ్యసన సామర్థ్యాల్ని పరిశీలించారు.వెనికి తండా అంగన్వాడీ లో స్టాక్ రిజిస్టర్, పోషకహర సామాగ్రిని నిలువలను పరిశీలించారు.గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు.ఘనపూర్ ఎమ్మార్వో ఆర్. పాండు, ఎంపీడివో టి. వెంకటాచారి, అయా పాటశాలల ఉపాధ్యాయులు ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేయాలి


## వేసవిలో మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలి

-జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మార్చి21(ప్రజా జ్యోతి)** వచ్చే హరిత హారానికి మొక్కలు వనపర్తి జిల్లా నుండే వాడుకునె విధంగా నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు.గురువారం ఉదయం పెద్ద మందడి మండలం జంగమయాపల్లి గ్రామ పరిధిలోని అటవీ శాఖ నర్సరీని సందర్శించి పరిశీలించారు.వేసవిలో మొక్కలు ఎండిపోకుండా సరైన విధంగా నీరు పోసి ఎప్పటికప్పుడు బ్యాగులు మారుస్తూ మొక్కలను సమీక్షించాలని సూచించారు.వచ్చే హరిత హారం కార్యక్రమానికి జిల్లాకు అవసరమైన మొక్కలు జిల్లాలోని నర్సరీల నుండే వాడుకునే విధంగా చూడాలని సూచించారు. మొక్కల పెంపకం గురించి ఆరా తీశారు.చనిపోయిన వారి స్థానంలో మరోమారు విత్తనాలు వేసి మొక్కలు వచ్చే విధంగా చూడాలని సూచించారు. ఎండాకాలంలో మొక్కలు ఎండిపోకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచిం చారు. పండ్ల మొక్కల పెంపకం పై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నర్సరీలో పని చేస్తున్న ఉపాధిహామీ కూలీలతో ముచ్చ టించారు.వారి పిల్లలు పాఠశాలకు వెళ్తున్నారా లేదా అని ఆరా తీశారు. తమకు దినసరి కూలి పెంచాలని కూలీలు కలెక్టర్‌ను కోరారు. స్పం దించిన జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ కులిలకు దినసరి వేతనం పెరిగే విధంగా కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపా మని,ప్రభు త్వం ఆమోదిస్తే తప్పకుండా పెరుగు తుందని తెలియజేశారు.

# దేవాలయాల నిర్మాణ పనులు పరిశీలించిన మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 21(ప్రజా జ్యోతి):**

రోడ్ల విస్తరణలో బాగంగా జిల్లా కేంద్రంలోని పాత బజార్ విరాంజనేయ స్వామి, కాళిమాత దేవాలయాల నిర్మాణ పనులను గురువారం మాజి మంత్రి.నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు .గతంలో విరాంజనేయ స్వామి గుడి నిర్మాణం కోసం తను రూ.5లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు.అదేవిధంగా కాళిమాత దేవి దర్శనం చేసుకుని ఈరెండు దేవాలయాల నిర్మాణం కోసం సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట నీలస్వామీ, ఎర్రశ్రీను, బాలస్వామి, రామస్వామి, రవి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గాన్ని తొక్కి వేస్తుంది?

## మాదిగలకు కాంగ్రెస్ లో అన్యాయం


## డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కు పిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలి

## ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జల్లాపురం శ్రీనివాసులు మాదిగ డిమాండ్

**మానవపాడు, (ప్రజా జ్యోతి) మార్చి 21.**

నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లో మాదిగ ఓటర్లు అత్యధికంగా ఉన్నారని. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఏఐసిసి కార్య దర్శి, అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ కు అవకాశం ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జల్లాపురం శ్రీని వాసులు గురువారం డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ పార్లమెంటు సీటును సంపత్ కుమార్ కు కేటాయిస్తే అఖండ విజయం సాధించడం జరుగుతుంది అని తెలిపారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన సంపత్ కుమార్ కు నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఇవ్వాలని లేదా తెలంగాణ పిసిసి అధ్యక్షుడు పదవి ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని శీను మాదిగ, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కాశపోగు శేఖర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో నాగర్ కర్నూల్ టికెట్ చిచ్చు చాలా పెద్దగా మారుతుందని ఇది మాదిగలకే అవమానకరంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం





మాదిగలకే ఎంపీ టికెట్ ఇవ్వాలని ఇది మరోసారి ఆలోచించుకోవాలని తెలిపారు. నిజంగా ఆ రోజుల్లో మాదిగ బిడ్డ అయినా బాబు జగజీవన్ రావును ప్రధానమంత్రి చేయలేదని.. నేడు మాదిగ బిడ్డ అయినటువంటి సంపత్ కుమార్ కు నాగర్ కర్నూల్ పార్లమెంటు టికెట్ ఇవ్వలేదని గుర్తు చేస్తూ.. ఇప్పటికైనా మాదిగ జాతి మేల్కోవాల్సిన అవసరం ఉందని మాదిగ ప్రజాప్రతినిలకు మాదిగ ఉద్యోగస్తులకు మాదిగ ఓటర్లకు జల్లాపురం శ్రీను మాదిగ విజ్ఞప్తి చేశారు. మాదిగ ప్రజాప్రతినిధులను అవసరం ఉన్నప్పుడే పక్కన కూర్చోబెట్టుకొని వాళ్ళ అవసరాలను వాడుకొని కాంగ్రెస్ పార్టీ ఇలానే మాదిగలను మోసం చేసిందని మనం కూడా మాదిగలం కాబట్టి కాంగ్రెస్ పార్టీకి మోసం చేయడానికి వెనాకడమని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచించి ఎంపీ టికెట్ మాదిగ సంపత్ కుమార్ కు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. వాస్తవాలను దాచిపెట్టి మాదిగలు అధికంగా ఉన్న నాగర్ కర్నూలు లో సంపత్ కుమార్ కి కాకుండా మరో సామాజిక వర్గానికి చెందిన మల్లు రవి కి ఇవ్వాలని చూస్తున్నారని ఇది చాలా ఆలోచించేస్తున్న అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

# ఈతకు వెళ్లి బాలుడి మృతి

**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 21 :** మల్దకల్ మండలం ఉలిగపల్లె గ్రామానికి చెందిన బోయ లక్ష్మన్న పెద్ద కుమారుడు బోయ వీరేంద్ర వయసు 14 సంవత్సరాలు, బిజ్వారం గ్రామంలో ఉన్న స్కూల్ నందు ఏడవ తరగతి చదువుతున్నాడు,



బుధ వారం తేదీ 20.03.2024 మధ్యాహ్నం 2 గంటలు సమయంలో ఉల్లిగ పల్లి గ్రామ శివారులో ఉన్న సామేలు బావి లో పిల్లలతోపాటు ఈత కొడు చుండగా ప్రమాదవశాత్తు బావిలో మునిగి వీరేంద్ర అనే వ్యక్తి చనిపోవడం జరిగింది, ఇట్టి విషయంలో మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు మల్దకల్ ఎస్సై సురేష్ గౌడ్ కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రశాంతంగా జరుగుతున్న పదిపరీక్షలు



**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 21.** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 20 పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రామ్ కుమార్ తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా ఆంగ్లం పరీక్షకు 3,544 మంది విద్యార్థులకు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా 3529 మంది విద్యార్థులు హాజరైనట్లు 15 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలియజేశారు. అన్ని పరీక్షా కేంద్రాలలో వైద్య సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేటట్లు, పోలీసు వారి సహకారంతో ప్రతి పరీక్షా కేంద్ర వద్ద 144 సెక్షన్ విధించి బందోబస్తు నిర్వహించినట్లు మునిసిపల్, గ్రామ పంచాయతీ వారి సహకారంతో పారిశుధ్య పనులు చేయించినట్లు, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకొనటానికి వివిధ ప్రదేశాల నుంచి బస్సులు సౌకర్యమువంతంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలియజేశారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశంతో పరీక్ష కేంద్రాలలో పరీక్షలలో విధులు నిర్వర్తించుచున్న వ్యక్తులు ఎవరు సెల్ఫోన్ వాడకుండా నిషేధించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ కె వెంకటేశ్వర్లు ఆశ్రమ పాఠశాల మరియు సింగరేణి పాఠశాలను సందర్శించినట్లు తెలియజేశారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ కరే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భూపాలపల్లి మరియు ఆశ్రమ పాఠశాలను అలాగే అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి పరీక్షా కేంద్రాన్ని సందర్శించినట్లు తెలిపారు. మూడు సెంటర్లను ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్ ఘనపురం ఆదర్శ పాఠశాలను మరియు రేగొండ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 8 పరీక్ష కేంద్రాలను తనిఖి చేసినట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఈరోజు రాష్ట్ర స్థాయి పరిశీలకులు పి. రాజీవ్ జాయింట్ డైరెక్టర్ సమగ్ర శిక్ష హైదరాబాద్ ఆకస్మిక సందర్శనలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహదేవ్పూర్ మండలాల్లోని ఐదు సెంటర్లను సందర్శించి పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని డీఈఓ తెలిపారు. ఎఎంఒ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# అందరి నిర్ణయం మేరకే నేను మండల పార్టీ అధ్యక్షుడిని అయ్యా

* తప్పుడు ప్రచారాలు మానుకోవాలి
* అందరం కలిసి పని చేస్తేనే బాగుంటుంది
* మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్



**దేవరుప్పుల మార్చి 21, (ప్రజాజ్యోతి):** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నల్ల శ్రీరామ్ ఎన్నికైన సందర్భంగా గురువారం బీసి సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేశ్ ఆధ్వర్యంలో అధ్యక్షతన మండల కేంద్రంలోని అక్షర గార్డెన్ లో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నల్ల శ్రీరామ్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ పార్టీ భూ స్థాపితం చేస్తాం అన్నారు. ఝున్సిరెడ్డిపై కొంతమంది అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, 32 గ్రామాలలో 22 మంది గ్రామ పార్టీ అధ్యక్షులు ఏక పక్ష తీర్మానం చేసి వారి అభిప్రాయాన్ని తెలుసుకున్న తర్వాతే నన్ను మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారని, ఆయా గ్రామల పార్టీ నాయకులు అనేక సార్లు మండల అధ్యక్షుడి పై అనేక సార్లు మా నాయకురాలికి ఆరోపణలు చేశారని, ఎన్నిసార్లు హెచ్చరించినా కృష్ణ మూర్తి ప్రవర్తన మార్చుకోకపోవడంతో అతని స్థానంలో నన్ను నియమించిందని, అంతేకానీ అతనిని పార్టీనుంచి బహిష్కరించలేదని, జిల్లా స్థాయిలో మంచి పదవి ఆయనకు ఇచ్చే ఆలోచనలో ఉందని, అక్రమ మైనింగ్, ఇసుక మాఫియా చేస్తున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వేల కోట్లు ఉన్న మా నాయకురాలు పేద ప్రజలకోసం, నిరుద్యోగులకోసం గొప్ప ఆలోచనలతో సేవ చేయాలని రాజకీయాల్లోకి వచ్చింది కానీ దోసుకోవడానికి కాదని అన్నారు. మరోసారి ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తే రానున్న కాలంలో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అన్నారు. రాబోయే ఎంపి ఎన్నికల్లో అందరం కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, కాసారపు ధర్నారెడ్డి, ఉప్పుల సురేష్ బాబు, ఓడపెల్లి రవీందర్, తోట కూరి పాండు కృష్ణ, ధరావత్ రాజేశ్ నాయక్, ఆవుల సురంజన్ రెడ్డి, రెడ్డి రాజుల రమేశ్, మహ్మద్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు

* తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు
* రాజకీయంగా నా ఎదుగుదలకు సహకరించిన గండ్ర వెంకటరమణారెడ్డితోనే నిత్యం నా ప్రయాణం
* మొగుళ్ళపల్లి జడ్పిటిసి జోరుక సదయ్య



బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు వస్తున్న తప్పుడు కథనాలను నమ్మొద్దని, బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని, నా రాజకీయ ఎదుగుదలకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితోనే నిత్యం నా ప్రయాణమని మొగుళ్ళపల్లి జడ్పిటిసి జోరుక సదయ్య అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మొగుళ్ళపల్లి జడ్పిటిసి పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియా మాధ్యమాల్లో వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి నాయకత్వంలోనే తన భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎంపీపీ, సర్పంచ్, మరియు జడ్పిటిసిగా అవకాశం ఇచ్చి గెలిపించుకున్నారన్నారు. మొగుళ్ళపల్లి మండలంలో గడచిన కాలంలో అనేక అభివృద్ధి, కార్యక్రమాలు గండ్ర వెంకటరమణారెడ్డి చేసినవే అని గుర్తు చేశారు. గతంలో జరిగిన ఎన్నికల్లో నాయకులు లేకపోయినప్పటికీ ప్రజలు, కార్యకర్తలే వారధిగా నిలిచి తమ గెలుపులో కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గండ్ర వెంకట రమణారెడ్డి ఓటమిపాలైనప్పటికీ గ్రామాల్లో కార్యకర్తలకు అండగా నిలబడే ప్రయత్నం చేస్తున్నానన్నారు. అలాగే ప్రతిపక్షంలో ప్రజల పక్షాన నిలబడి, నమ్ముకున్న వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని, నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు టిఆర్ఎస్ పార్టీని వీడనన్నారు.

# స్థానిక సంస్థలపై కాంగ్రెస్ కన్ను

* డిసిసిబిపై హస్తం జండా ఛైర్మన్‌గా రమేష్‌రెడ్డి
* ఆర్మూర్‌లోనూ కాంగ్రెస్ పాగా
* ఫలించిన వినయ్, మోహన్ ప్రయత్నం
* ఆర్మూర్ మున్సిపల్ ఛైర్ పర్సన్‌గా లావణ్య




**(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)**ప్రజాస్వామ్యంలో రాజకీయ అధికారం ఎవరికి గుత్తాధిపత్యం కాదు అనేది మరోసారి రుజువు అయింది. పదేళ్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోవడం, కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలపై కన్నేసింది. దీని కోసం స్థానిక సంస్థలలో అవిశ్వాసాల మంత్రాలను ప్రయోగిస్తు బిఆర్ఎస్ జండాను దించి కాంగ్రెస్ జండాలను ఎగరవేస్తున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో కీలకమైన డిసిసిబి బ్యాంకు ఛైర్మన్ భాస్కర్‌రెడ్డిని దించి కాంగ్రెస్‌లో చేరిన వైస్ ఛైర్మన్ రమేష్‌రెడ్డికి ఛైర్మన్ పదవి కట్టపెట్టారు. అలాగే ఆర్మూర్‌లోనూ అదే మంత్రం ప్రయోగించి ఫలించారు. ఇలా కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలపై పట్టు సాధించుకునే పనిలో పడిరది. బోధన్ మున్సిపాలిటీతో పాటు నిజామాబాద్ నగర మేయర్ పీఠంపై కాంగ్రెస్ దృష్టి పట్టినట్లు తెలుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రయోగం మొదలు పెట్టేలా ఇప్పటి నుంచి ప్రచారం ఊపందుకుంది.

## పదేళ్లకు తిరగబడిన కథ...

రాజకీయాలలో శాశ్వత శత్రువులు ఉండరు... శాశ్వత మిత్రులు ఉండరు... అనే నానుడి ఏలా ఉన్నా సరిగ్గా పదేళ్ల కిందట జరిగిన కథ ఈరోజు పునరావృతం కావడం విశేషం. అనాడు బిఆర్ఎస్ మంత్రి స్థానంలో ఉన్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి అప్పటి డిసిసిబి ఛైర్మన్ పట్వారీ గంగాధర్‌ను అనుహ్యంగా కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి మార్చి పాగా వేసారు. ఇన్నేళ్లకు మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్‌రెడ్డి పావులు కదిపి అదే పరిస్థితిని తిరిగి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తనయుడు భాస్కర్‌రెడ్డి ఛైర్మన్ పీఠం నుంచి దింపి కాంగ్రెస్‌లో చేరిన వైస్ ఛైర్మన్ రమేష్ రెడ్డికి కట్టబెట్టారు. ఇదిలా ఉంటే స్పీకర్‌గా మంత్రిగా తిరుగులేని అధిపత్యం చేలాయించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి తనయుడు భాస్కర్ రెడ్డి అంతకు రెండిరతలుగా వ్యవహారించారు. దీనికి తోడు నిజామాబాద్ ఉమ్మడి జిల్లా డిసిసిబి ఛైర్మన్‌గా అవకాశం వచ్చినప్పటికి డైరెక్టర్లకు కనీస మర్యాదలు ఇవ్వకపోవడం, ఇష్టారాజ్యంగా వ్యవహారించారు. పలుమార్లు డైరెక్టర్లు, అధికారులు సూచించిన పట్టించుకున పాపాన పోలేదనే ఆరోపణలు కూడా మొండిగా ఉన్నాయి. ఇలా మూడున్నర సంవత్సరాలకు పైగా డైరెక్టర్లు నెట్టుకు వచ్చారు. ఎట్టకేలకు 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో డైరెక్టర్లు పావులు కదిపి వైస్ ఛైర్మన్ రమేష్‌రెడ్డి చక్రం తిప్పారు. మూకుమ్మడిగా కాంగ్రెస్‌లో చేరి భాస్కర్‌రెడ్డి ఛైర్మన్ పీఠం కదిలించారు. ఇలా ఎట్టకేలకు నిజామాబాద్ ఉమ్మడి జిల్లా డిసిసిబి ఛైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలో పడిరది. ఇంచార్జి ఛైర్మన్‌గా రమేష్ రెడ్డిని నియమించారు. ఈనెల 26న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పూర్తికాలం ఛైర్మన్‌గా నియమించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో నిజామాబాద్ డిసిసి బి ఛైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకున్నట్లే.

## చేయి కలిపిన ఆర్మూర్ కౌన్సిలర్లు...

ఆర్మూర్ మున్సిపాలిటిపై కాంగ్రెస్ జండా ఎగరవేసారు. నాలుగు నెలలుగా నానుతున్న ఆర్మూర్ మున్సిపల్ ఛైర్ పర్సన్ ఎవరు అనేది అంశానికి ముగింపు పలికి గురువారం నిర్వహించిన సమావేశంలో ఆర్మూర్ 23వ వార్డు కౌన్సిలర్ వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్‌ను మున్సిలప్ ఛైర్ పర్సన్‌గా ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ నేత పి. వినయ్‌కుమార్‌రెడ్డి పావులు కదిపారు. ఆర్మూర్‌లోని 23 మంది కౌన్సిలర్లను పార్టీలో చెర్చుకొని చక్రం తిప్పారు. గతంలో నుంచి నానుతున్న ఛైర్మన్ పీఠంపై గురి పెట్టి మరి పావులు కదిపారు. వినయ్ కుమార్‌తో పాటు డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి కలిసి ఆర్మూర్ మున్సిపాలిటిపై దృష్టి పెట్టారు. ఇదిలా ఉంటే సంగీత శ్రీనివాస్, లావణ్యశ్రీనివాస్ మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పోరు సాగింది. దీంతో కూడా కొంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పాడ్డాయి. నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో బస చేసిన కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఓటింగ్ నిర్వహించారు. దీంతో చివరకు లావణ్య శ్రీనివాస్‌కు అవకాశం దక్కింది. ఇలా గురువారం ఆర్మూర్ ఆర్‌డివో రాజాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు ఛైర్ పర్సన్ ఎంపికపై సమావేశం ఏర్పాటు చేసి ఓటింగ్ నిర్వహించారు. 36 మంది కౌన్సిలర్లలో బిజెపి కౌన్సిలర్లు మినహించి మిగిలిన వారు సమావేశానికి హాజరు అయ్యారు. మెజారిటీ సభ్యులు లావణ్య శ్రీనివాస్‌ను మున్సిపల్ ఛైర్ పర్సన్‌గా ఎంపిక చేసారు. ఎట్టకేలకు ఆర్మూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జండా ఎగిరింది.



# చిరుధాన్యాలతోనే సంపూర్ణమైన ఆరోగ్యం

* అంగన్వాడీ టీచర్ బత్తిని స్వప్న



**మొగుళ్లపల్లి, మార్చి 21(ప్రజాజ్యోతి):** చిరుధాన్యాలతోనే సంపూర్ణమైన ఆరోగ్యం ఇమిడి ఉన్నదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం కోసం మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని అంగన్వాడీ టీచర్ బత్తిని స్వప్న అన్నారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఆరేపల్లి లో గల అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ బత్తిని స్వప్న ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన ఆహారం, బాలల హక్కుల గురించి చర్చించారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరెపల్లి పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతి,ఆశ వర్కర్ సుమలత గర్భిణీ స్త్రీలు, తల్లులు, మహిళలు, బాలలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ కోసం..ప్రసవాంతర సేవలను సద్వినియోగం చేసుకోండి



**మొగుళ్లపల్లి, మార్చి 21(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ కోసం..ప్రసవాంతర సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి అన్నారు. ప్రతి గురువారం అమ్మ కోసం అనే కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీలకు మరియు డెలివరీ తర్వాత ఒక సంవత్సరం లోపు ఉన్న మహిళలకు వైద్య చికిత్సలు చేసి వారు ఆరోగ్యంగా ఉండేటట్లు చూసు కోవడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు. గర్భిణీలు, బాలింతలు వారికి ఏమైనా అనారోగ్య సమస్యలు ఏర్పడినట్లయితే ప్రతి గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు.

# బిటి రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని నిరసన



**రఘునాథపల్లి, మార్చి 21 ( ప్రజాజ్యోతి):** మండలగూడెం నుండి పోతరాజు తండా వరకు బిటి రోడ్డు మంజూరు కాగా 20రోజుల క్రితం కాంట్రాక్టర్ కంకర పోసి వెళ్ళిపోయాడు.దీంతో నిత్యం పనుల కోసం పని జనగామ వెళ్ళే వారు,బావుల వద్దకు వెళ్ళే రైతులు కంకరలో వాహనాలు నడపలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో కింద కూడా పడుతున్నారు.దీంతో ఆగ్రహం చెందిన గ్రామస్తులు కాంట్రాక్టర్ తక్షణమే చిప్స్,డస్ట్ పోసి రోలర్ తో తొక్కించి సాధ్యమైనంత తొందరగా బిటి రోడ్డు వేయాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. గ్రామ మాజీ ఉపసర్పంచ్ మరియు రఘునాథ పల్లి మండల బిజెపి అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్, గాదె సిద్దేశ్వర్,తోట నరేష్,పొన్నాల ఆంజనేయులు,మెతుకు సాయికృష్ణ,రైతులు,గ్రామస్తులు మరియు మహిళలు పాల్గొన్నారు.

# జాటోత్ హుస్సేన్ నాయకని కలసిన మహబూబాబాద్ నాయకులు



**మహబూబాబాద్ జిల్లాప్రతినిధి మార్చి 21(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ జిల్లా బిజెపి నాయకులు హుస్సేన్ నాయక్ జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ గా పదవి,భాద్యతలు స్వీకరించిన సందర్భంలో మానుకోట బిజెపి శ్రేణులు బయల్దేరి, హైదరాబాద్ లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాలోతు బాలునాయక్ , సిరికొండ సంపత్ చుక్క శ్యాంప్రసాద్ ధరంసోత్ కోటేష్ బానోతు సంతోష్ నాయక్ పొడగంటి నాగేంద్ర చారి పొడగంటి వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నుండి రైతులు పశువులను కాపాడుకోవాలి

**నెక్కొండ మార్చి 21 (ప్రజా జ్యోతి)** నెక్కొండ మండల కేంద్రంలోని గుండ్రపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధితో తీవ్ర అస్వస్తతకు గురై మృత్యువాత పడే ప్రమాదం ఉందని, పశు పోషక రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని నెక్కొండ పశు వైద్యాధికారి డాక్టర్ మమత అన్నారు. మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో గురువారం పశువులకు ఆమె గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాళ్ల గిట్టల మధ్య పుండ్లు కావడం, నోటి నుంచి సొల్లు కారడం, జ్వరం వచ్చి ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్న పశువులను తక్షణమే పశు వైద్యాధికారిని సంప్రదించాలన్నారు. ఈ వ్యాధి లక్షణాలున్న పశువులు ఎక్కువ మొత్తంలో మృతి చెందుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశు రైతులు, గోపాలమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# దైవదర్శనం చేసుకోనున్న మంత్రి సీతక్క



**కొత్తగూడ మార్చి 21(ప్రజాజ్యోతి ):** ములుగు అసెంబ్లీ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని శ్రీ గుంజేడు ముసలమ్మ జాతర సందర్భంగా... ఆలయ కమిటీ మంత్రి సీతక్కను సాంప్రదాయ పద్ధతిలో ఆహ్వానించారు వారి ఆహ్వానం మేరకు నేడు తేదీ 21 మార్చి 2024 సాయంత్రం 5 గం,కు శ్రీ శ్రీ గుంజేడు ముసలమ్మ జాతర కార్యక్రమంలో పాల్గొంటారు అమ్మవారి ఆశీస్సులు తీసుకొని దైవదర్శనం చేసుకుంటారు. సాయంత్రం 6:30 గంటలకు మండలంలోని ఎంచగూడ గ్రామంలో ఆనవాయితీగా జరుగుతున్న కొమ్మలమ్మ జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వాన మేరకు దైవదర్శనం చేసుకొనున్న మంత్రి సీతక్కఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు పాల్గొని విజయవంతం చేయగలరనిమండల పార్టీ అధ్యక్షులు ఓజ్జా సారయ్య పిలుపునిచ్చారు.

# పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలి

* పశు వైద్యాధికారి డాక్టర్ వల్లే రాజు



**సంగెం, మార్చి 21,(ప్రజా జ్యోతి):** పశువుల్లో ప్రబలుతున్న గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకొని తమ పశువులు ప్రమాదకరమైన ఈ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడాలని పశు వైద్యాధికారి డాక్టర్ వల్లే రాజు సూచించారు. సంగెం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులలో వచ్చు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ రాజు మాట్లాడుతూ పశువులని సకాలంలో టీకాలు వేయించుకొని రక్షించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని పాడి రైతులందరూ తప్పక వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపాల మిత్రులు కమలాకర్, బాబు, జితేందర్, శ్రీనివాస్, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



**మహాముత్తారం,మార్చి 21.(ప్రజాజ్యోతి):** గర్భిణీ స్త్రీలు సరిపడు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడీ సూపర్ వైజర్ మమత అన్నారు.గురువారం మండలంలోని సింగంపల్లిలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ముర్రుపాలు పరిశుభ్రతపై బాలింతలు గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. పిల్లలకు ప్రీ స్కూల్ సిలబస్ అట పరికరాలు పిల్లల్లో ఎదుగుల గురించి వివరించారు.మహిళలకు 181 కిషోరబాలికలకు 1098 సఖి కేంద్రాల గురించి తెలియజేశారు. తదనంతరం పిల్లల చేత అక్షరబ్యాసం చేపించారు. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్ మమతతో పాటు పోషణ అభియాన్ డిపిఎ స్వప్న అంగన్వాడీ టీచర్ రమాదేవి తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమేధ్యేయం

* కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



**మౌలాలి, మార్చి 21, (ప్రజాజ్యోతి):** ప్రజా సమ స్యల పరిష్కారమే తన ధ్యేయమని మౌలాలి డివి జన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. గురువారం ఆమె డివి జన్ పరిధిలోని శ్రామిక్ నగర్ లో పాద యాత్ర చేసి, స్థానికులను వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలు సుకున్నారు. వారి వినతి మేరకు నీటి సరఫరా మెరుగు చేసేందుకు కార్పొరేటర్, సిబ్బంది చేత కొత్త వాల్వ్ ను ఏర్పాటు చేయించారు. కొత్త సీసీ రోడ్డుకు ఇరుపక్కల ఉన్న రహదారులు పాడయినా యని, వాటి పైన రాంప్ వేయించాలని కాలనీ వాసులు కోరారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్, సంబంధిత అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో ఆ రాంప్ నిర్మాణ పనులు ప్రారం భించాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో ఉన్న ఖాళీ జాగాలో పార్క్, కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఈ పను లకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే తయా రు చేయాలని అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చల్లా లీలావతి, కాలనీ అధ్యక్షుడు గౌసు ద్దీన్, కార్యదర్శి హేమం త్, కొండయ్య, మహ్మద్, శివ తదితరులు పాల్గొ న్నారు.

## మంగళపెల్లి ముత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందిసిన ఎమ్మెల్యే

తుంగతుర్తి మార్చి 21 (ప్రజా జ్యోతి)
తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన మంగళపెల్లి ముత్తయ్య తాను పనిచేస్తున్న ఆర్టీసీ బస్టాండులోనే గుండె నొప్పితో ఇటీవల మృతి చెందిన సంఘటన తెలిసిందే. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ₹5000/-రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎలాంటి



జీతభత్యాలు లేకుండా గత 20 సంవత్సరాలుగా తుంగతుర్తి బస్టాండ్ లో పనిచేస్తూ ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా పనిచేసిన ముత్తయ్య కుటుంబానికి తన వంతు సాయం చేస్తానని కుటుంబ సభ్యులకు ఆయన ధైర్యం కల్పించారు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని మృతుని కుటుంబీకులు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రాం మూర్తి, భువనగిరి పార్లమెంటు యువజన నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు రాంబాబు యాదవ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా,శ్రీశైలం యాదవ్, దీప్లా నాయక్, ఆకారపు ముత్తిలింగం,కత్తుల నరేష్ ,రంజిత్ ,పరశురాములు తదితరులు ఉన్నారు.

## ఎస్ అర్ ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించిన

### కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి

కొండ మల్లేపల్లి మార్చి 21 ప్రజా జ్యోతి:
వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలి అని కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి అన్నారు.గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్అర్ ఫుడ్ కోర్టు ను ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



యువత స్వయం శక్తితో ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్ , టౌన్ ప్రెసిడెంట్ కైసర్ ఖాన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్ , మాజీ ఎంపీటీసీలు మాడుగుల యాదగిరి, ఇస్లావత్ శంకర్, మాజీ ఉపసర్పంచ్ చుండూరు వెంకటేశ్వర్లు యేకూల సురేష్, ఎన్ఎస్యుఐ రాష్ట్ర నాయకులు ఎండీ ఖదీర్,ఏరుకొండ రాము, మాజీ వార్డు సభ్యులు సాయి, జితేందర్ యాదవ్, నవకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

- విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 21(ప్రజాజ్యోతి):
సూర్యాపేట పట్టణంలోని శ్రీ చైతన్య స్కూలు లోని పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు.గురువారం పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.అక్కడ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి మూడవ అంతస్తులు పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు మూడవ అంతస్తులో పరీక్ష కేంద్రాలను పెట్టడం వల్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులు పరీక్ష రాయటానికి మూడంతస్తుల ఎక్కి రావటం వలన విద్యార్థులు అలసటపాలవుతారని



ఇలాంటి పొరపాట్లు మరల చేయవద్దని ఇన్చార్జి డిఈఓ శైలజను ఆదేశించారు.ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి పరీక్ష కేంద్రానికి పంపాలని,సెల్ ఫోన్లు ఎవరు తీసుకొని రావద్దని కలెక్టర్ సూచించారు.గురువారం ఇంగ్లీష్ పరీక్షకు 179 మందికి గాను 179 మంది హాజరయ్యారని,చీఫ్ సూపర్డెంట్ తబిత కలెక్టర్కు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఇంచార్జి ఎంఈఓ శైలజ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యం

నాంపల్లి,మార్చి,21(ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని జాన్ తండా అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యమని ప్రతిరోజు గర్భిణీలు బాలింతలు ఆకుకూరలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే వెంకటేష్ సమతుల ఆహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ జ్యోతి, సోనియా, సరోజ ,బిచ్చమ్మ, కవిత, కళావతి ,గర్భిణీలు ,బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

## ఇది ప్రభుత్వ ఆసుపత్రి మీ జాగీర్ కాదు ఆగ్రహించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### ఏరియా ఆసుపత్రి లో ఆకస్మిక తనిఖీలు

### డ్యూటీ డాక్టర్ గైర్హా జరు, వార్డ్ లో అపరిశుభ్రత పై మండిపాటు

మిర్యాలగూడ, మార్చి 21, ( ప్రజా జ్యోతి ):
ఇష్టారీతిగా విధులకు హాజరు కావడానికి... ఇది ప్రభుత్వ ఆసుపత్రి.. మీ జాగీర్ కాదు... అంటూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ )ఆగ్రహించారు.గురువారం పట్టణంలోని స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఖాళీగా దర్శనమిచ్చిన డ్యూటీ డాక్టర్ సీటును చూసి సిబ్బందిని వాకబ్ చేయగా ఒక్కొక్కరు ఒక్కోరకంగా సమాధానాలు చెప్పడంతో తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రి వార్డులలో కలియ తిరిగి పరిశీలించారు. రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అపరిశుభ్రత పై సిబ్బందిపై మండిపడ్డారు. ప్రభుత్వ జీతం తీసుకుంటున్నందుకు అంకితభావంతో చేయాలని, మీ ఇంట్లో ఇలాగే చేస్తారా అంటూ మందలించారు. డ్యూటీ డాక్టర్ నెహ్రూ నాయక్ గైర్హాజరు, ఆసుపత్రి లో సిబ్బంది వ్యవహార శైలి పై సూపరింటెండెంట్ శ్రీనివాస్ సమరద్ కు



ఫోన్ చేసి వాకబ్ చేశారు. డ్యూటీ కి సకాలంలో హాజరుకాని నెహ్రూ నాయక్ కు మెమో జారీ చేసి, తనను కలవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలు అందించేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని కానీ క్షేత్రస్థాయిలో కొందరు డాక్టర్లు, సిబ్బంది తీరుతో వైద్య సేవలు పేదల దరికి చేరడం లేదని అన్నారు. తమ ప్రభుత్వం పేదలకు కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యం అందించడం పై ఎక్కువ శ్రద్ధ చూపుతుందని అన్నారు. సకాలంలో వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు, వైద్య అధికారులు, సిబ్బంది అలసత్వం వహిస్తే సహించేది లేదని, ఇకనైనా పద్ధతులు మార్చుకోవాలని తీవ్రంగా హెచ్చరించారు. ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీపై రోగులు, ప్రజల నుండి హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

## హైదరాబాదు ధర్నాకు తరలిన నాంపల్లి జీపీ కార్మికులు

నాంపల్లి,మార్చి,21(ప్రజాజ్యోతి):
గ్రామపంచాయతీ కార్మిక సమస్యలు పరిష్కరించాలని గురువారం హైదరాబాదులోని పంచాయతీరాజ్ కమిషన్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో భారీగా ధర్నాకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులపైన గుదిబండలా ఉన్న మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, 7,8 నెలలుగా ఉన్న పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి ఇవ్వాలనీ అన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలకు సిద్ధం కావాల్సి వస్తుందని ఆయన అన్నారు. ధర్నాకు తరలి వెళ్లిన వారిలో తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాంపల్లి మండల అధ్యక్షుడు నాంపల్లి నరేష్, వెంకటయ్య, నిరంజన్, ఎల్లయ్య, వెంకటయ్య, నాగరాజు, ఆంజనేయులు, రవితేజ, కృష్ణయ్య,



మండల కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బనబోయిన వెంకటయ్య గాదెపాక మరియమ్మ, గాదెపాక వైష్ణవి,యాదగిరి, స్వామి, జైపాల్ రెడ్డి, జలంధర్ రాములమ్మ ,పార్వతమ్మ, ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు ఉచిత విద్యుత్తు వస్తుంది

సంస్థాన్ నారాయణపురం, మార్చి 21, (ప్రజాజ్యోతి) :
తెల్ల రేషన్ కార్డు దారులందరికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకం వర్తిస్తుందని సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ లలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును పేదలకు అందిస్తున్నారని తెలిపారు.



ఒకవేళ ఎవరికైనా బిల్లు పొరపాటున వచ్చిన దానిని చెల్లించవద్దని ప్రభుత్వమే సూచించింది అన్నారు. ఎన్నికల అనంతరం రేషన్ కార్డుదారులందరికీ ఉచిత విద్యుత్తు పథకం లో భాగంగా 200 యూనిట్ల వరకు ప్రభుత్వమే వారి బిల్లును చెల్లిస్తుందని వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చంద్రారెడ్డి కోరారు.

## మిర్యాలగూడలో ఈనెల 30 నుంచి జాతీయస్థాయి పద్య నాటక, సాంఘిక నాటిక పోటీలు

### రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ,మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం సంయుక్తంగా "నందినీ నాటకోత్సవాలు

మిర్యాలగూడ, మార్చి 21, ( ప్రజా జ్యోతి ):
తెలంగాణ రాష్ట్ర బాషా సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం సంయుక్తంగా నందినీ నాటకోత్సవాలు -2023, ఈనెల 30 నుంచి జాతీయస్థాయి పద్య నాటక, సాంఘిక నాటిక పోటీలు మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతి(మినీరవీంద్రభారతి)ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్షకార్యదర్శులు బోయినపల్లి భుజంగరావు, పులి కృష్ణమూర్తి లు తెలిపారు. మిర్యాలగూడలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్ లోని కళాభారతి లో మార్చి 30 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించే జాతీయస్థాయి పోటీలలో ప్రదర్శనకు గాను పద్య నాటకాలు9, సాంఘిక నాటికలు 12, ప్రాథమిక పరిశీలనలో ఈ ఎంపిక చేయడం జరిగిందన్నారు. జాతీయస్థాయి పోటీలలో ప్రదర్శనలో పాల్గొన్న వారికి పద్య నాటకాలకు రూ 40 వేలు, సాంఘిక నాటికలకు రూ రూ 20 వేలు ప్రదర్శన అనంతరం పారితోషికం అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పోటీలలో ప్రథమ బహుమతి పొందిన పద్య అవార్డు బంగారు, వెండి,రాగి వి బహుమతులు, సర్టిఫికెట్లు, అందజేయనున్నట్లు వారు



నాటకానికి రూ 50 వేలు, ద్వితీయ బహుమతి రూ 40 వేలు, తృతీయ బహుమతి రూ. 30 వేలు, సాంఘిక నాటికలకు ప్రథమ బహుమతి 25 వేలు, ద్వితీయ బహుమతి రూ 20 వేలు, తృతీయ బహుమతి రూపం 15,వేలు నగదు పారితోషికంతో పాటు "నందిని" (గోవు) తెలియజేశారు. ప్రారంభ, ముగింపు వేడుకలలో బాలబాలికల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి పరిమి రామావతారం, మామిడాల ఉపేందర్, డి.శ్రీనివాస శర్మ, పి రాములు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం అల్పాహార వితరణ చేయడం హర్షనీయం -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### "మీల్స్ ఆన్ వీల్స్" 500వ రోజుకు చేరిన సందర్భంగా పలువురికి సత్కారం

మిర్యాలగూడ, మార్చి 21, ( ప్రజా జ్యోతి ):
ప్రతినిత్యం ప్రజలకు అల్పాహార వితరణ చేయటం అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రెటరీ మాశెట్టి(డైమండ్ )శ్రీనివాస్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ పేరిట నిత్యం నిర్వహిస్తున్న అల్పాహార వితరణ కార్యక్రమం 500వ రోజుకు చేరుకున్న సందర్భంగా గురువారం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో రోగుల బంధువులకు అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ సామాజిక సేవాస్ఫూర్తితో అల్పాహార వితరణ కార్యక్రమం ద్వారా నిత్యం వందల మందికి ఆహార అందించటం పలువురికి ఆదర్శనీయమన్నారు.500వ రోజు సందర్భంగా లయన్ వందనపు ప్రతాప్ పుట్టినరోజు సందర్భంగా వితరణ కార్యక్రమానికి దాతగా వ్యవహరించారు. అల్పాహార వితరణ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్, లయన్ తీగల మోహన్ రావు, శివ ప్రసాద్, రాధాకృష్ణ, కే ఎన్ ప్రసాద్, కర్నాటి రమేష్, మురళీధర్ రెడ్డి, ముక్కపాటి వెంకటేశ్వరరావు తదితరుల తో పాటు నేత్రదాతలను కూడా ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో సామాజిక సేవ కోసం మరింత మంది ముందుకు రావాలని ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆకాంక్షించారు. లైన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న పలువురికి సర్టిఫికెట్లను,బ్యాడ్జిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండా రామారావు, రాయపూడి జగన్ మోహన్ రావు, బి. ఎం నాయుడు, కోలా సైదులు, సింగు రాంబాబు, మిట్టపల్లి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## సీతారామచంద్ర స్వామీ వేం చేయుట

నాగారం మార్చి 20 ప్రజా జ్యోతి.
తెలంగాణ రాష్ట్రం లో రెండో భద్రాద్రిగా కొలువైన శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నాగారం మండలం పనిగిరి గ్రామంలో




బ్రహ్మోత్సవంలో బాగంగా మొదటి రోజు గ్రామస్థులంతా మంగళ హారతులతో,డప్పు వాయిద్యాలతో గ్రామ పురావిదుల గుండా సీతారామ చంద్రస్వాముల వార్ల వేం చేయుట కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మాదాయ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్ (నర్సింహారావు) వైస్ చైర్మన్ కల్లెట్ల పల్లి సోమయ్య,యాదగిరి,బిక్షం,నాగమణి,శంకరయ్య,రవీందర్ ఆచార్యులు పురేశం సంతోష్ కుమార్,సాయి దత్తు తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో పట్టుబడ్డ నగదు

### 3,03,000 రూపాయలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

కోదాడ టౌన్ మార్చి 21( ప్రజా జ్యోతి)
లోక్ సభ ఎన్నికల దృష్ట్యా పోలీసులు వాహన



తనిఖీలు ముమ్మరం చేశారు. అంతరాష్ట్ర చెక్పోస్ట్ రామాపురం క్రాస్ రోడ్ వద్ద కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి సిబ్బందితో కలిసి బుధవారం తనిఖీలు నిర్వహించారు .ఈ తనిఖీలలో భాగంగా విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్ళు వాహనాల తనిఖీలలో మొత్తం 3,03,000 రూపాయల నగదును స్వాధీనం చేసినట్లుగా తెలిపారు. స్వాధీనం చేసుకున్నటువంటి నగదును ఎస్ ఎస్ టీం అధికారి వినయ్ కుమార్ కు అప్పగించినట్లుగా తెలిపారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

- అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు
- కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి...



కోదాడ టౌన్ మార్చి 21 (ప్రజా జ్యోతి)
అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే ఉపేక్షించేది లేదని, కఠినమైన చర్యలు తీసుకుంటామని కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. ఇటువంటి అనుమతులు , సరైన పత్రాలు లేకుండా దొంగతనంగా ఇసుకను తలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను కోదాడ మండలం మంగలి తండా గ్రామ శివారులో పట్టుకున్నట్లుగా ఎస్ఐ తెలిపారు. గ్రామ చివరిలో గల పాలేరు వాగు నుండి కోదాడకు ఇసుకను తొలగిస్తున్న క్రమంలో దాడి చేసి ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లుగా ట్రాక్టర్ డ్రైవర్ల పై ఓనర్లపై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

## ఉద్యోగులకు బదిలీ సహజం

నాగారం మార్చి 21 ప్రజా జ్యోతి.
ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమని నాగారం మండలం ఎస్ఐ పి వెంకట్ రెడ్డి అని అన్నారు. గురువారం నాగారం మండలం పోలీస్ స్టేషన్లో రైటర్ గా ఐదు సంవత్సరాల ఎనిమిది నెలల కాలం పని చేసిన శ్రీ చామల రమేష్ బదిలీ పై తిరుమలగిరి కి వెళ్తున్న సందర్భంగా



ఆయనను స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బంది శాలువాతో పూలమాలతో సన్మానించారు. ఎస్సై మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహిస్తూ ప్రజల నుంచి ప్రశంసలు అందుకున్నారని అని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవలు చేసిన వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జమీందారు వల్కి వెంకన్న, లింగయ్య , సతీష్ ,నారాయణ రెడ్డి, రమణ సిబ్బంది ఉన్నారు

## అంగరంగ వైభవంగా
# శ్రీ విఠలేశ్వర ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు




**రుద్రూర్, మార్చ్ 21 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వర ఆలయంలో గురువారం ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుండి ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ రోజు ఉదయం నుండి స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దంపద జంటలు హెూమ కార్యక్రమంలో పాల్గొని హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా శ్రీశ్రీశ్రీ మధుసూదనంద స్వామి (శ్రీ క్షేత్రం నాచారం గుట్ట) పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు ప్రవచనాలు ప్రసంగించారు. అదేవిధంగా ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాము శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షులు వీరేశం సెట్, గెంటిల సాయిలు, అడప సాయిలు, కర్క అశోక్, నూత్ పల్లి గణేష్, గెంటిల గంగాధర్, హనుమాన్ స్వాములు, మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా
# అయ్యప్ప వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్



**ఆర్మూర్ మార్చ్ 21 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగిరింది. ఆర్మూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంతో మొదలైన రాజకీయ అలజడి ఎట్టకేలకు దాదాపు నాలుగు నెలల తర్వాత గురువారం ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఒక కొలిక్కి వచ్చింది. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో ఆర్మూర్ మున్సిపల్ నూతన చైర్ పర్సన్ ఎన్నిక కోసం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆర్మూర్ మున్సిపల్ 23 వార్డ్ కౌన్సిలర్ వన్నెల్ దేవి అయ్యప్ప లావణ్య శ్రీనివాస్ ఆర్మూర్ మున్సిపల్ నూతన చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. ఆర్మూర్ మున్సిపల్ లో 36 మంది మున్సిపల్ కౌన్సిలర్లు ఉండగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఉన్నారు. కాగా ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు చైర్ పర్సన్ ఎన్నిక కోసం నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి 30 మంది మున్సిపల్ కౌన్సిలర్లు హాజరు కాగా తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్,ఐదుగురు బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. చైర్ పర్సన్ ఎన్నిక కోసం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మెజారిటీ మున్సిపల్ కౌన్సిలర్లు 23వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అయ్యప్ప వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఆర్మూర్ మున్సిపల్ నూతన చైర్ పర్సన్ గా ఎన్నుకున్నారు. మున్సిపల్ లో ప్రత్యేక సమావేశానికి ముందు జిల్లా కేంద్రంలోని ఓ హెూటల్ గదిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ రెడ్డిల సమక్షంలో మున్సిపల్ కౌన్సిలర్ల నిర్ణయం తెలుసుకునేందుకు సంగీత శ్రీనివాస్, లావణ్య శ్రీనివాస్ ల మధ్య ఓటింగ్ నిర్వహించి, ఆ ఫలితాన్ని మున్సిపల్ కౌన్సిలర్లకు తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్ల ఓటింగ్ పై, కాంగ్రెస్ పెద్దలు తెలిపిన కౌన్సిలర్ల అంగీకార నిర్ణయాన్ని వివరించారు. తర్వాత ఆర్మూర్ మున్సిపల్ లో ప్రత్యేక సమావేశంలో ఆర్మూర్ మున్సిపల్ నూతన చైర్ పర్సన్ గా అయ్యప్ప వన్నెల దేవి లావణ్య శ్రీనివాస్ నుమున్సిపల్ కౌన్సిలర్ల మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి రాజకీయ చతురతతో పంతం పట్టి సుమారు 9 సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత ఆర్మూర్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. అనంతరం సమావేశపు గదిలో ఆర్మూర్ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ కుర్చీపై అయ్యప్ప వన్నెల దేవి లావణ్య శ్రీనివాస్ ను కూర్చుండబెట్టి ఆర్డీఓ రాజా గౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజులు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నూతన ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ఆర్మూర్ మున్సిపల్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని, ప్రజల అభివృద్ధికి అహర్నిశలు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. సుమారు నాలుగు నెలలుగా ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లేక అభివృద్ధికి ఆమడ దూరంగా ఉందని, ఇక మీదట అభివృద్ధి పథంలో ఆర్మూర్ మున్సిపల్ ని తీసుకెళ్తానన్నారు. తనకు చైర్ పర్సన్ పదవి దక్కేందుకు సహకారం అందించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి లకు, మున్సిపల్ కౌన్సిలర్లు అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి



**రుద్రూర్, మార్చ్ 21(ప్రజా జ్యోతి):** సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని డి ఎల్ పి వో సాయిబాబా అన్నారు. గురువారం రుద్రూర్ మండల కేంద్రంలో ఇంటి పన్నులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. డి ఎల్ పి వో సాయిబాబు ఈ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సకాలంలో ఇంటి పన్ను చెల్లించి అధికారులకు సహకరించాలని కోరారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పనులను వసూలులు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి ఎంపీవో సాయిలు, పంచాయితీ ఈవో గంగాధర్, పంచాయతీ కారోబార్ గంగారాజు తదితరులు ఉన్నారు.

# సరిహద్దు చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన ఆర్డిఓ




**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 21 :** తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైనటువంటి అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ తనిఖీ చేశారు. గురువారం రెంజల్ మండలంలోని కందకుర్తి చెక్ పోస్ట్ ను ఆయన తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఇరు రాష్ట్రాల మధ్య అక్రమ డబ్బు, మద్యం రవాణాలను అరికట్టేందుకై చెక్పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డీవో తెలిపారు. ఎవరైనా కోడ్ ఉల్లంఘనకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట తాహాసిల్దార్ ఎంఎ కలీం, ఆర్ ఐ రవికుమార్, కానిస్టేబుల్ శ్రీనివాస్, ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# పోషక ఆహారంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన

– చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న సీడీపీఓ



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 20 :** పోషక ఆహార వారోత్సవాల్లో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐసిడిఎస్ సిడిపిఓ జానకి తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాలలో పరిధిలోని చిన్నారులకు అన్నప్రాసరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ, బాలింతలు, చిన్నారులకు పోషక ఆహారాలతో కూడినటువంటి ఆహారాలను తీసుకోవాలని అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారుల బరువులను ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేయాలని వారి బరువులకు తగినంగా ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి రవీందర్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఐకెపి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీ చేసిన పోలీసులు

– వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 21 :** పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు ఎస్సై ఈ సాయన్న తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని చెక్ పోస్ట్ వద్ద మరియు సాటపూర్ చౌరస్తా మరియు తాసిల్దార్ చౌరస్తాలలో వాహనాలను తనిఖీ చేసినట్లు ఎస్సై తెలిపారు. వాహనాలలో ప్రయాణికులు 50 వేలకు రూపాయలకు మించి తీసుకపోరాదని, వాటికి సంబంధించిన ఆధారాలను ఉంచుకొని ప్రయాణించాలన్నారు. అక్రమంగా మద్యం, డబ్బు రవాణా చేసినట్లయితే ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. ఈ తనిఖీ నిర్వహణలో కానిస్టేబుల్ శ్రీనివాస్, శంకర్ రెడ్డి, ఓడ్డేన్న తదితరులు ఉన్నారు.

## అక్కాపూర్ గ్రామంలో రెడ్ క్రాస్
# సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంప్



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 21.** మండలం అక్కాపూర్ గ్రామంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇట్టి హెల్త్ క్యాంపులో కంటి పరీక్షలు గుండెకు సంబంధించిన టెస్టులు బీపీ షుగర్ టెస్ట్ లు చేయడం జరిగింది సుమారు వృద్ధులు వికలాంగులు 300 మంది పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజన్న మరియు జిల్లా డైరెక్టర్ చింతల బుచ్చిరెడ్డి మాచారెడ్డి మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెంజారాం నవీన్ రెడ్డి డాక్టర్ సతీష్ మరియు అక్కాపూర్ ఎంపిటిసి శ్రీ బట్టలతా రమేష్ మాజీ సర్పంచ్ గడ్డం మమతా బాబు మాజీ ఉపసర్పంచ్ ఎల్లయ్య మరియు గ్రామస్తులు బెల్లం చంద్రం మోత్కు నారాయణ బాల నర్సు బాలరాజు హనుమంత రెడ్డి పాల్గొనడం జరిగింది.

# క్యాన్సర్ బాధిత చిన్నారికి అండగా నిలిచిన డిగ్రీ విద్యార్థులు

– రెండు యూనిట్ల రక్తాన్ని అందజేసిన ఐఐఎంసీ డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 21.** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చింత భువన్ (5) చిన్నారికి హైదరాబాదులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో హైదరాబాదులోని ఐఐఎంఎస్ ఖైరతాబాద్ డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సహాయ ఆచార్యులు రామకృష్ణ గుప్తా సహకారంతో వెంకటేష్,యశ్వంత్ డిగ్రీ విద్యార్థులు వెంటనే స్పందించి వైద్యశాలకు వెళ్లి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగింది. చిన్నారి ప్రాణాలను కాపాడడం కోసం రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతలు వెంకటేష్,యశ్వంత్ లకు,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ గుప్తా లకు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.

# షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక




**కామారెడ్డి మండలం (ప్రజా జ్యోతి) మార్చి 21.** గురువారం కామారెడ్డి నియోజకవర్గంలోని చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామగౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, ఎంపీటీసీ రాజు, కో ఆప్షన్ మెంబెర్ ఫాజిల్, వార్డు మెంబెర్స్ శ్రీనివాస్, నవీన్, కుంట శ్రీనివాస్, స్వామి, శేఖర్, పోచయ్య, రఘు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు సత్యం, బల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పంపరి రమేష్ సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శ్రీనిధి రుణాలను మార్చి చివరివరకు పూర్తిచేయాలి

**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 21 :** మహిళా సమైక్యలోని సంఘాలకు శ్రీనిధి రుణాలను అందించి ఈనెల చివరి వరకు పూర్తి చేయాలని డిపిఎం సంధ్యారాణి, శ్రీనిధి రీజినల్ మేనేజర్ రాందాస్ అన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో సమావేశాన్ని మహిళా మండల అధ్యక్షురాలు లక్ష్మి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని మహిళలకు ప్రతి ఒక్కరికి సంఘంలో ఉన్నవారికి శ్రీనిధి రుణాలను పూర్తిస్థాయిలో అందించాలని, మండలానికి కేటాయించిన శ్రీనిధి రుణాలను మార్చ్ నెల చివరి నాటికి టార్గెట్ ను పూర్తి చేయాలన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం రుణాలను అందిస్తూ, వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిడిఓ మాధవరావు, ఏపీఎం చిన్నయ్య, ఐకెపి సీసీలు భాస్కర్, శ్యామల, కృష్ణ, రాజయ్య, సునీత, శివకుమార్, వివిధ గ్రామాల మహిళా సమైక్య సభ్యురాలు, సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర కోపరేటివ్ లిమిటెడ్ కార్పోరేషన్ చైర్మెన్‌ను
# కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**రుద్రూర్, మార్చ్ 21 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర కోపరేటివ్ లిమిటెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ గా నియామితులైన మానాల మోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రుద్రూర్ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్చం అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# పోషక విలువలపై అవగాహన సదస్సు



**(ప్రజాజ్యోతి, నందిపేట్)** పోషణ వక్షోత్సవాలలో భాగంగా బుధవారం నందిపేట్ మండలం కౌల్ పూర్ గ్రామ అంగన్ వాడి కేంద్రంలో గర్భిణీ బాలింతల కు పిల్లల తల్లులందరికీ పోషక విలువలపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించరు. గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి సూపర్వైజర్ రేఖ వివరించారు. అంగన్వాడి టీచర్ గాదరి స్వప్న పోషక విలువలను గూర్చి తీసుకోవలసిన ఆహారపు అలవాట్లు,జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం, ఆశా వర్కర్, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## దూప దీప నైవేద్య అర్చక
# సంఘంలో కామారెడ్డి అర్చకులు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 21.** తెలంగాణ రాష్ట్ర దూప దీప నైవేద్య రాష్ట్ర అర్చక సంఘం లో కామారెడ్డి జిల్లా నుండి ఇద్దరికీ కార్యవర్గ సభ్యులుగా చోటు లభించింది. కామారెడ్డి జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా ఏకగ్రీవంగా శీర్ల వంచ కృష్ణ మాచార్యులు, రమేష్ మహారాజ్ పూజారిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూజరులకు జిల్లాలో మేము అందరికి అందుబాటులో ఉండి ఎసమస్య ఉన్న పూజారులు మాదృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను రాష్ట్ర సంఘం ద్రుష్టికి తీసుకోని పోయి పరిస్కారం అయ్యేవిదంగా కృషి చేస్తాము అన్నారు. కొత్తగవచ్చిన అర్చకులకు కొద్ది రోజుల్లో జీతాలు రావడానికై సంఘం ఆధ్వర్యంలో కృషి చేయడం జరుగుతుందన్నారు.

## తెరవే ఆధ్వర్యంలో ప్రపంచ
# కవిత్వ దినోత్సవ సందర్భంగా కవి సమ్మేళనం



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 21.** ప్రపంచ కవిత్వ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సామాజిక సమస్యలపై కవి సమ్మేళనాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెరవే ప్రతినిధులు మాట్లాడుతూకవులు, రచయితలు దూర దృష్టితో రచనలు చేసి సమాజానికి ఆదర్శవంతమైన కవిత్వాన్ని అందించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అన్యాయాలను ఖండించాలని, సమ సమాజ బాగు కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కవులు తమ కవితా గానాలను వినిపించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి లచ్చయ్య కవులకు దిశా నిర్దేశం చేశారు.తెరవే ప్రతినిధులు అల్లి మోహన్ రాజ్, మందపీతాంబర్, ఎనిశెట్టి గంగా ప్రసాద్, రామచంద్రం, వకుళాభరణం సుధాకర్, కాశ నరసయ్య, నాగభూషణం, చంద్రకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కంటే పదవి గొప్పది కాదు

పోచారం భాస్కర్ రెడ్డి

**బాన్సువాడ: ప్రజా జ్యోతి: మార్చ్ 21** పదవులు శాశ్వతం కాదని, పదవులు వస్తుంటాయి, పోతుంటాయని పార్టీ కంటే పదవులు గొప్పవి కావని మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి గురువారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవుల కోసం పార్టీలు మారడం అనైతికమని డిసిసిబి చైర్మన్గా విజయవంతం చేయడంలో సహకరించిన డైరెక్టర్లకు, సొసైటీ చైర్మన్లు , అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి జైశ్రీరామ్ యూత్ విరాళం



**అల్లాదుర్గం మార్చ్ 21 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ తరపున 21 వేల రూపాయల విరాళం ఆలయ కమిటీకి సభ్యులు అందజేశారు. స్వామి ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలలో భాగంగా యూత్ సభ్యులు ఉత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షులు దుర్గయ్య, గోపాలకృష్ణ, సంతోష్ కుమార్, కోశాధికారి సిద్ధన్న, కార్యదర్శి నరసింహులు , సహాయ కార్యదర్శి సతీష్ కుమార్, ప్రచార కార్యదర్శి సురేష్, సభ్యులు భూం రెడ్డి రమేష్, సంతోష్, శంకర్, తదితరులున్నారు.

# ఎస్ఎస్టి,టీంలు ప్రతి వాహనాన్ని కచ్చితంగా తనిఖీ చేయాలి

* జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రజాజ్యోతి :** సి సి కెమెరాలు 24 గంటలు పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. సాధారణ ఎన్నికల్లో 2024 , ఎన్నికల నియమావళి లో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ గురువారం జిల్లా లోని మెదక్ నియోజకవర్గం లోని పాపన్నపేట్ వద్ద ఏర్పాటుచేసిన ఎస్ ఎస్ టి టీం పోలీస్ చేక్ పోస్ట్ను ను ఆర్డీవో రమాదేవి తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పరిశీలించారు. సందర్భంగా ఎస్ ఎస్ టీ టీమ్ కు పలు సూచనలు సలహాలు అందించారు. పలు రికార్డ్ లు,పరిశీలించారు.ప్రతి వాహనాన్ని కచ్చితంగా తనిఖీ చేయాలని అన్నారు.చెక్ పోస్టుల వద్ద సిసి కెమెరాలు 24 గంటలు పనిచేయాలని అదేశింశించారు.ప్రత్యేక నిఘా కోసం ఏర్పాటు చేసిన టీంలు మెరుగైన పనితీరును కనబర్చాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ధ్వజస్తంభ వేడుకలులో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి



**అల్లాదుర్గం మార్చ్ 21 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం మండల కేంద్రం లో జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ,ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తో కలసి అల్లాదుర్గంలోని పురాతన వెంకటేశ్వర ఆలయంలో గజస్తంభ విగ్ర ప్రతిష్ట కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. మూడు రోజులుగా కొనసాగుతున్న వేడుకల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న తనకు ప్రజల ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. వారికి ఆలయ కమిటీ ఆహ్వానం పలికి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిల్ కుమార్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులుపల్లగడ్డ నరసింహులు, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు అంజి యాదవ్, ఎంపీటీసీ దశరథ్, బిఆర్ఎస్ నాయకులు పవన్, సూర్యకుమార్, శివరాం, లతీఫ్, తదితరులున్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలి

-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 21:** లోక సభ ఎన్నికలు యజ్ఞంలా భావించి పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా అధికారులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మలు కోరారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా ఇంటలిజెన్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలలో వ్యయ నియంత్రణ ప్రధాన అంశమని, ప్రతి ఖర్చును లెక్కించవలసి ఉంటుందని అన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే డబ్బు, మద్యం, కానుకలు, మత్తు పదార్థాలు తదితర వాటిపై ప్రత్యేక నిఘా పెట్టి గుర్తించిన వారిపై కేసులు నమోదు చేసి వాటిని స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ఇందుకు నియమించిన ఫ్లైయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్స్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్, , వీడియో వీనింగ్ బృందాలు, సెక్టోరల్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. ఆబ్కారీ, రవాణా, వాణిజ్య పన్నులు తదితర ;శాఖల సిబ్బందితో సమీకృత చెక్ పోస్తులు ఏర్పాటు చేసి అక్రమ రవాణాపై కేసులు నమోదు చేయాలని సూచించారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, 10 లక్షలు పైగా డబ్బు పట్టుపబడిన సందర్భంలో ఆదాయ శాఖ అధికారులకు సమాచారమందించాలన్నారు. గిఫ్ట్ వస్తువుల రవాణాపై వాణిజ్య పన్నుల అధికారులు దృష్టి పెట్టాలన్నారు. అనుమానాస్పద ఆన్ లైన్ బ్యాంకు లావాదేవీలపై ప్రతి రోజు నివేదిక అందించాలని, అక్రమ మద్యం నిల్వలు, మద్యం రవాణాపై దాడులు నిర్వహించాలని ఆబ్కారీ అధికారులకు సూచించారు. అదేవిధంగా బస్సు ప్రయాణంలో అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే అధికారులకు సమాచార మందించాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సూచించారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వెలువడిన నాటి నుండి విస్తృత తనిఖీలు చేస్తూ గత మూడు రోజులలో 7.6 లక్షలు, నేడు 4.50 లక్షల నగదు తో పాటు 986 లీటర్ల ఐ ఎం. ఎఫ్.ఎల్ మద్యాన్ని పట్టుకున్నామని అన్నారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం

- ఎకరాకు 15వేల రూపాయలు
- ఉపముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రితో చర్చించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్
- నియోజక వర్గంలోని రైతులకు అన్ని విధాలుగా భరోసాగా నిలుస్తా
- రైతు సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే పార్టీ కాంగ్రెస్ పార్టీ
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఇటీవల మెదక్ నియోజక వర్గంలోని నిజాంపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో భారీ గాలులతో వడగండ్ల వాన కురిసిన విషయం విధితమే... ఈ విషయమై బుధవారం మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మెదక్ నియోజక వర్గంలోని నిజాంపేట మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ముఖ్యంగా వరి పంటతో పాటు మొక్కజొన్న పంట పూర్తి స్థాయిలో దెబ్బతిన్న విషయాన్ని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. ఈ విషయమై తక్షణమే జిల్లా కలెక్టర్ తో పాటు వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి పంట నష్టపోయిన వివరాలను సేకరించాలని సూచించారు. ఇదిలా ఉండగా గురువారం హైద్రాబాద్ లోని ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్ తో మెదక్ నియోజక వర్గంలో జరిగిన పంట నష్ట వివరాలను వెళ్ళడించారు. ఈ విషయమై స్పందించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వర్ రావుల స్పందించి నష్టపోయిన రైతులకు ఎకరం పంటకు 15 వేల రూపాయల నష్టపరిహారం అందిస్తామని హామినిచ్చారని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలిపారు.

# రాయపోల్‌లో పోషకాహార వారోత్సవాలు

- గర్భిణీలు,పిల్లలకు పౌష్టికాహారం అందించాలి.
- పౌష్టికారంతోనే సంపూర్ణ ఆరోగ్యం.
- చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి
- గజ్వేల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సరిత



**రాయపోల్ మార్చి 21 (ప్రజాజ్యోతి):** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని గజ్వేల్ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ సరిత అన్నారు.గురువారం రాయపోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో పోషకహర వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సరిత రాయపోల్ ఎస్సై రఘుపతి రాయపోల్ వైద్యాధికారి బల్ల మహారాజ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలనుద్దేశించి వారు మాట్లాడారు. గడుస్తున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లలో మార్పులు వస్తున్నాయని, సంపూర్ణ ఆరోగ్యంతో పాటు చిన్నారులకు ఆహారం, ఆట, పాటలు, ప్రేమతో విద్యనందించే అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే చిన్నారులు పాఠశాలలకు భయం లేకుండా వెళ్లడానికి చదవడం, రాయడం, జ్ఞాపకశక్తితో పాటు మెదడు అభివృద్ధి చెందాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో విద్యతోపాటు బొమ్మలు వేయించడం, మాట్లాడించడం, ఆహారపు అలవాట్లలో భాగంగా చిరుధాన్యాలు, ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తామన్నారు. మార్చి 8 నుంచి 23 వరకు అన్ని గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో, సెక్టర్ లెవెల్, ప్రాజెక్టు లెవెల్ లో అంగన్వాడీ పోషణ పక్వాడ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సబ్ సెంటర్ లెవెల్ లో బాలింతలకు, చిన్నారులకు హెల్త్ చెకప్ నిర్వహిస్తామన్నారు. రక్తహీనత తగ్గించేందుకు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆకుకూరలతో పాటు చిరుధాన్యాలను అందిస్తామని, రాగులు, జొన్నలు, పెసర్లు, సజ్జలు, బబ్బర్లు, ఉలువలు, పప్పులు మొదలగు వాటిని ఆహారంగా అందిస్తామని తెలిపారు. అంగన్వాడీ సెంటర్లలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న, గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ బల్ల మాహరాజు, ఎస్సై రఘుపతి, అంగన్వాడి సూపర్వైజర్ షబానా, ఎంపిహెచ్ఓ శ్రీనివాస్,హెల్త్ సూపర్వైజర్ వినోద,పోషణ్ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ కిరణ్ పాండే,పంచాయతీ సెక్రెటరీ పంచాయతీ కార్యదర్శి శివకుమార్,కేజీవీబీ ఎస్ఓ సుగంధ లత,ఏఈఓ ప్రశాంత్, అంగన్వాడి టీచర్లు,గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ శాతంలో జిల్లాను ప్రథమ స్థానంలో చేర్చాలి



* అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు
* ఓటు ఆవశ్యకత,కొత్త ఓటర్ నమోదు పై అవగాహన

**మెదక్ ప్రజాజ్యోతి:** పోలింగ్ శాతం లో మెదక్ జిల్లా ను తొలి స్థానంలో నిలపాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ నందు నేడు స్వీప్ అధ్వర్యంలో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే లోకసభ ఎన్నికల్లో పోలింగ్ శాతం లో జిల్లాను మొదటి స్థానం పొందేలా ప్రతి ఒక్కరు ఖచ్చితంగా ఓటు వేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఫారం -6 నింపి లేదా ఓటర్ హెల్ప్ లైన్ అప్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకొని ఉత్సాహంగా ఓటు వేసి జిల్లా లో మెరుగైన పోలింగ్ నమోదుకు కృషి చేసినందుకు అభినందించారు. ఈ కళాశాలలో అందరూ విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకునేలా ఏర్పాటు చేసిన ప్రిన్సిపాల్ డా. హుస్సేన్ ని అభినందించారు.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి డబ్ల్యూ ఓ బ్రహ్మాజీ, జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి మరియు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణ లక్ష్యం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు సుడిగాలి పర్యటన



**కొల్చారం, పాపన్నపేట, మెదక్ ప్రజాజ్యోతి :** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లాలో కలెక్టర్ రాహుల్ రాజ్ సుడిగాలి పర్యటన చేశారు.ప్రశాంతమైన ఎన్నికల నిర్వాహనే లక్ష్యంగా పగడ్బందీగా చర్యలుచేపట్టాలని అధికారులకు సూచించారు.క్షేత్రస్థాయి పర్యటనలో ఎన్నికల విధులు నిర్వహణకు అధికారులకు పలు సూచనలు సలహాలు నూతన పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు మెరుగుపరచాలన్నారు. గురువారం జిల్లా లోని కొల్చారం, పాపన్న పేట్ మండలాల్లో సుడిగాలి పర్యటన చేశారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ కొల్చారం మండలం సంగాయి పేట్ తండా,పాపన్నపేట మండలం డాక్యతాండ నర్సాపూర్ సంగయ్య తాండ నూతన పోలింగ్ కేంద్రాలను విధులు నిర్వహించే అధికారులతో కలిపి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన పోలింగ్ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని కొత్తగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వల్ల అత్యధిక సంఖ్యలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం వల్ల ఓటింగ్ శాతం పెరుగుతుందని చెప్పారు. కొల్చారం మండలం రంగంపేటలోని పిహెచ్ సిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దార్ గఫార్, సంబంధిత ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చుడాలి



* ప్రజలకు మెరుగైన వైద్యం లక్ష్యంగా వైద్యాధికారులు పనిచేయాలి.
* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం ప్రజాజ్యోతి :** కుల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా సిబ్బంది విధి నిర్వహణను, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వడదెబ్బ తగిలి ప్రజలు ఆసుపత్రికి వచ్చిన పక్షంలో తక్షణ వైద్య సేవ నిమిత్తం చర్యలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, చికిత్సలు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని, చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని ఏ.ఎన్.ఎం లు వారి ఆశా వర్కర్లతో సమన్వయం చేసుకుని క్షేత్ర స్థాయిలో గర్భవతుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గర్భవతుల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రసవాలన్నీ ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి హర్షిత తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్‌గా శ్రీమతి మామిండ్ల జ్యోతి కృష్ణ

**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :** తుఫ్రాన్ మున్సిపల్ చైర్మన్ గా మామిండ్ల జ్యోతి కృష్ణ ఎన్నికయ్యారు.తూఫ్రాన్ మున్సిపాలిటీ లో ఖాళీగా ఉన్న చైర్మన్ పదవి భర్తీ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు మార్చి 21న గురువారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికలు తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్ ఆధ్వర్యంలో నిబంధనల ప్రకారం నిర్వహించారు. మున్సిపాలిటీలోని 16 వార్డు సభ్యులు ఉండగా ఎక్స్ అఫీషియో వార్డు సభ్యులు 01, మొత్తం 17 మంది సభ్యులకు గాను 11 మంది సభ్యులు గా హాజరయ్యారు. శ్రీమతి మామిండ్ల జ్యోతి కృష్ణ చైర్మన్ కావడానికి మద్దతుగా హాజరైన ప్రతి ఒక్క సభ్యులు సంపూర్ణ మద్దతు తెలపడంతో శ్రీమతి మామిండ్ల జ్యోతి కృష్ణ చైర్మన్ గా ఎంపికయ్యారు.అదేవిధంగా 13వ వార్డు కౌన్సిలర్ నందాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ గా ఎంపికయ్యారు.

# మూడో సారి మోడీ యే ప్రధాని

* మా గెలుపును అడ్డుకునేందుకు చీకటి మంతనాలు
* మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు



**ప్రతినిధి , మెదక్ ప్రజాజ్యోతి,ప్రధాన ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ గెలుపును అడ్డుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ దొంగ రాజకీయాలు చేస్తున్నాయని మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒకరు బలమైన అభ్యర్థిని బరిలోకి దింపితే.. మరొకరు బలహీనమైన అభ్యర్థిని బరిలోకి రెండు పార్టీల నేతలు చీకటి మంతనాలు సాగిస్తున్నారని ఆరోపించారు. గురువారం మెదక్ జిల్లా హవేలీఘనపూర్ లో నిర్వహించిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎవరెన్ని ఒప్పందాలు చేసుకున్నా మెదక్ లో మాత్రం బీజేపీ గెలుపు ఖాయమని రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో 17 పార్లమెంటు స్థానాలను బీజేపీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే నిఘా వర్గాలు, వివిధ మాధ్యమాలు నిర్వహిస్తున్న సర్వేలు బీజేపీకే మొగ్గు చూపుతున్నాయని చెప్పారు. మూడోసారి దేశ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నరేంద్ర మోడీకి మెదక్ పార్లమెంట్ సీటును నియోజకవర్గ ప్రజలు కానుకగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు బీజేపీకు ఓటువేసి తనకు అఖండ విజయాన్ని చేకూర్చాలని రఘునందన్ రావు కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

* ఓర్‌యస్ పాకెట్స్ అందుబాటులో ఉండాలి
* వైద్య సిబ్బంది సెంటర్ లో ఉండాలి



**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :** ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు. పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్ సమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ పాఠశాల లోని పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని మెదక్ ఆర్టీవో మెదక్ ఎమ్మార్వో తో కలిసి పరిశీలించరు.ఈ సందర్భంగా పరీక్ష కేంద్రం లోకి వెళ్లి పరీక్షలు కొనసాగుతున్న తీరును వారు పరిశీలించారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు పరిశీలించి, అధికారులు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట మెదక్ ఆర్డీఓ రమాదేవి ,తహశీల్దార్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సిడిపిఓ సరిత ఆధ్వర్యంలో పోషణ పక్వాడ

**గాంధారి మండలం (ప్రజా జ్యోతి) మార్చి 21** మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమాన్ని సిడిపిఓ సరిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సామూహిక శ్రీమంతాలు, అన్నప్రసాన మరియు అక్షరాభ్యాసం నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారి సరిత మాట్లాడుతూ గర్భిణీలు, చిన్నపిల్లలు మరియు బాలింతలు తీసుకునే ఆహార పద్ధతుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గర్భిణీలు, బాలింతలలో రక్తహీనతలను నివారించడం కోసం రోజూ తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, కూరగాయలు బాగా తీసుకోవాలని తెలిపారు. ప్రతి గర్భిణీ తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసావాలు జరిగే విధంగా కృషి చేయాలన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంతాలలోని గర్భిణీలకు ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారని గర్భిణీలకు ముర్రుపాల గురించి వాటి ఆవశ్యత గురించి మరియు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో అందించే పూర్వ ప్రాథమిక విద్యా ఉపయోగం గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది.

## ఎన్నికల కోడ్ అమలులో అధికారుల నిర్లక్ష్యం

– గోడల పైన దర్శనమిస్తున్న బిజెపి వాల్ పోస్టర్లు

తాండూర్ మార్చి 21 ప్రజా జ్యోతి: దేశవ్యాప్తంగా జరగనున్న పార్లమెంటు ఎన్నికల దృశ్య ఎన్నికల కమిషన్ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంది. ఎన్నికల జరిగే




ప్రాంతాలలో రాజకీయ పార్టీలకు చెందిన వాల్ పెయింటింగ్, వాల్ పోస్టర్లు ప్రైవేట్, ప్రభుత్వ భవనాలు గోడలపై పార్టీ గుర్తులతో ఉన్న వాల్ పోస్టర్లు, పెయింటింగ్ లాంటి రాతలు ఉంకుండా జాగ్రత్తలు చేపట్టేందుకు ఆదేశాలు ఇచ్చారు. వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం గోనూరు రోడ్డు మార్గంతో పాటు అంతారం ప్రదాన రోడ్డు మార్గంలో ప్రైవేటు ప్రభుత్వ భవనాలకు బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి చెందిన వాల్ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ అధిషాలను అమలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. వాల్ పోస్టర్లు తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అనేది విమర్శినాత్మకంగా మారింది.

## ఉపాధి హామీ కూలీలను పెంచి పనులు వేగవంతం చేయాలి

**– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

వికారాబాద్ ప్రతినిధి,మార్చి 21(ప్రజా జ్యోతి): గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను కూలీల సంఖ్యను పెంచుతూ పనులు వేగవంతం చేయాలనీ, ప్రతి ఒక్కరికి



పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం టెలికాన్ఫరెన్స్ ద్వార సంబంధిత అధికారులకు సి సి రోడ్ల కు సంబంధించి, లేబర్ మొబిలైజేషన్ తక్కువ ఉన్న గ్రామాలపై దృష్టి సారించి పనులు పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అన్ని మండలాలో అంచనా ప్రకారం ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి 100 శాతం పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు పూర్తి అయిన వాటికి ఎఫ్ టి ఓ తప్పని సరిగా జనరేట్ చేయాలనీ, ఏ మండలంలో ఏ తేది వరకు ఎఫ్ టి ఓ జనరేట్ అయినది , ఇంకా చేయాల్సినవి ఎన్ని ఉన్నవి చెక్ చేసుకొని ఆ మండలాల టి ఏ లందరూ ప్రణాళిక ప్రకారం ఎఫ్ టి ఓ జనరేట్ అయ్యే విదంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. టెలి కాన్ఫరెన్సులో డి ఆర్ డి ఎ శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ , సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## మల్లేపల్లి వాసి..చైనాలో గుండెపోటుతో మృతి

### భౌతిక కాయాన్ని ఇండియాకు పంపాలని కుటుంబ సభ్యుల వేడుకోలు
### కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని అభ్యర్థిస్తున్న కుటుంబ సభ్యులు

రాజాపూర్ మార్చి 21(ప్రజాజ్యోతి ): మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన సేవకుల జ్ఞానానంద్ హైదరాబాద్ లో నివాసం ఉంటూ గత నెల ఫిబ్రవరి 22వ తేదీన చైనాకు వెళ్లారు. అతను మార్చి 16న అందుబాటులో లేడని, మార్చి 17న మరుసటి రోజు ఉదయం భారతీయ స్నేహితుడి నుండి కాల్ వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అతని స్నేహితుడి సహకారంతో



అక్కడి లిక్సియన్ హాస్పిటల్లో వైద్యులు అతనికి సీపీఆర్ నిర్వహించారు. కానీ అతను అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని తెలిపారు. అతని మృతదేహాన్ని లికౌంటీ క్రిమటోరియంలోని మార్చురీలో ఉంచామని కుటుంబ సభ్యులకు సమాచారం వచ్చింది. చైనాకు వెళ్లి గుండెపోటుతో మృతి చెందిన పాలమూరు జిల్లా వాసి భౌతిక కాయాన్ని భారతదేశానికి పంపాలని కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లారు. వారు స్పందించి చైనాలోని భారత రాయబార కార్యాలయానికి లేఖ రాయగా బీజింగ్ లో మృత దేహాన్ని దహనం చేసి బూడిదను పంపిస్తామని వారు కుటుంబ సభ్యులకు సూచించారు. కానీ కుటుంబ సభ్యులు దానికి నిరాకరించారు. తమ దేశ సాంప్రదాయ ప్రకారం భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహిస్తామని, భౌతిక కాయాన్ని తమ దేశానికి పంపాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. సేవకుల జ్ఞానానంద్ గతంలో వియత్నాం మరియు చైనాలో కొన్నాళ్లు పనిచేశారు. ఈనెల మార్చి 19న స్వదేశానికి వచ్చేందుకు టికెట్ బుక్ చేసుకున్న జ్ఞానానంద్ అంతలోనే గుండెపోటుతో మృతిచెందడం పట్ల ఆయన కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.భౌతిక కాయాన్ని త్వరగా స్వదేశానికి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా స్పందించి జ్ఞానానంద్ భౌతిక కాయాన్ని ఇండియాకు పంపాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. అందరితో ప్రేమగా ఉంటూ.. గ్రామస్తులుతో మంచి పేరు ప్రఖ్యాతలు కల్గిన సేవకుల జ్ఞానానంద్ రాజాపూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1983- 84 సంవత్సరంలో విద్యనభ్యసించారని ఆయన మృతి అత్యంత బాధాకరమని ఆయన భౌతికకాయాన్ని త్వరగా స్వదేశానికి తీసుకువచ్చే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని మల్లేపల్లి గ్రామస్తులతో పాటు రాజాపూర్ మండల ప్రజలు, అతని మిత్రులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేస్తున్నారు.

ఏదైనా సమాచారం కావాలంటే జ్ఞానానంద్ సోదరుడు మల్లేపల్లి గ్రామ నివాసి సేవకుల యోగానంద్ సెల్ నెంబర్ o91 99898 39014 ను సంప్రదించగలరు.

## భూమికి త్రోవ లేక ఉక్కిరి బిక్కిరి అవుతున్న సామాన్య రైతులు

### సామాన్య రైతులను అష్టదిగ్బంధం చేస్తున్న భూమి కొనుగోలుదారులు
### 50 సంవత్సరాలు గా నడుస్తున్న రోడ్లలో భూమి రేటు పెరగడంతో ఇరుకున పడుతున్న సామాన్య రైతులు
### భూమి కొనుగోలుదారులు మెయిన్ రోడ్డు భూములు కొనుక్కొని వెనుక భూముల వారికి త్రోవ లేదని ఇబ్బంది పెడుతున్నారు

నవాబుపేట్ మార్చి 21 (ప్రజా జ్యోతి) 50 సంవత్సరాల పైన నడుస్తున్న రోడ్డు మార్గాన్ని



భూముల రేట్లు పెరగడంతో మెయిన్ రోడ్డు భూములు కొనుక్కున్న వారు రోడ్డుకు వెనుక భాగములో ఉన్నటువంటి సామాన్య భూమి యజమానులకు రోడ్డు లేకుండా చేస్తున్నారని మండల పరిధిలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూలపల్లి సిద్ధలూరు ఈ రెండు గ్రామాల శివారు రోడ్డు గత 50 సంవత్సరాల పైన నడుస్తున్నటువంటి రోడ్డు ఇప్పటివరకు ఈ రోడ్డు మార్గం లో తమ పంట పొలాలకు వెళ్లే వారిని సిద్ధలూరు పూలపల్లి గ్రామ ప్రజలు తెలియజేశారు.ఈ భూముల రేట్లు పెరగడంతో రోడ్డుకు వెనుక భాగంలో ఉన్న రైతుల పొలాలకు వెళ్లడానికి ముందు భాగంలో ఉన్న భూమి కొనుగోలుదారులు ఇది మా పట్ట భూములు ఇకనుంచి మీరు పోవడానికి వీల్లేదని అడ్డుకట్టలు వేస్తు రైతులను దెబ్బతీస్తున్నారని తెలిపారు.భూమి ధర కోట్ల రూపాయలు పలకడంతో హైదరాబాద్ కు చెందిన కొంతమంది భూములు కొనుగోలు చేసి వాళ్ళు వెనక ఉన్న భూముల వారికి త్రోవ ఇవ్వకుండా వారిని అష్టదిగ్బంధనం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది వారి పంట పొలాలకు వెళ్లడానికి త్రోవ లేక భూములను సాగు చేయకుండా నిలిపి వేసుకున్న పరిస్థితి కూడా ఉందని తెలిపారు. అందుకే ఒక ప్లాన్ ప్రకారం భూ కొనుగోలుదారులు రోడ్డుకు ఉన్న భూములను కొనుగోలు చేసి రోడ్డుకు వెనుక భాగంలో ఉన్న రైతులు వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తూ వారి భూములను తక్కువ ధరకు లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. సామాన్య ప్రజలు భూమి ఈరోజు పెత్తందారుల చేతిలోకి వెళుతుందంటున్నారు. ఒక సామాన్యమైన రైతు తన పొలానికి వెళ్లాలంటే ఈరోజు రోడ్డు లేక అనేక అవస్థలు పడుతున్నారు. ఇలాగే కొనసాగితే చిన్న సామాన్య రైతులు ఎకరా రెండు ఎకరాలు ఉన్న రైతులు వారు భూమికి రోడ్డు వేసుకోలేక భూమిలో పంట పెట్టుకోలేక చివరికి ఆత్మహత్యలు చేసుకుని స్థాయికి చేరుకునే అవకాశం ఉందని రైతులు వారి బాధను వ్యక్తపరచడం జరిగింది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ చిన్న రైతులు వారి పంట పొలాలకు వెళ్లడానికి రోడ్డు ఉండే విధంగా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని తెలిపారు గత కొన్ని సంవత్సరాలుగా వెళుతున్న ఆ రోడ్డుని యధావిధిగా కొనసాగే విధంగా ప్రభుత్వాధికారులు సామాన్య రైతులకు సహాయం చేయాలని కోరుతున్నారు.

## అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### చలివేంద్రం ప్రారంభించిన కొడంగల్ ఎస్సై భరత్ రెడ్డి , డాక్టర్ రవీంద్ర యాదవ్

కొడంగల్ మార్చ్ 21 ప్రజా జ్యోతి న్యూస్ : అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర బ్యాంక్ ముందర చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గురువారం డాక్టర్ రవీంద్ర యాదవ్ , ఎస్సై భరత్ రెడ్డి తో కలిసి చలివేంద్రం ప్రారంభించి ప్రజలకు నీళ్లు అందించారు. అనంతరం అమ్మానాన్న ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఎస్సై భరత్ రెడ్డి మరియు డాక్టర్ రవీంద్ర యాదవ్లను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ రవీంద్ర యాదవ్ మాట్లాడుతూ ముందే వేసవికాలం ఎండలు ఎక్కువగా ఉంటున్నాయని ఎండాకాలంలో మనిషి రోజుకు ఐదు నుండి 10 లీటర్ల నీళ్లు తాగాలని ఎండ వేడిమిని కొంతవరకు తగ్గించుకోవచ్చని లేకపోతే మనిషి నీరసపడిపోతాడని ఆహారం కంటే నీళ్లు తాగడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఎస్సై భరత్ రెడ్డి మాట్లాడుతూ రకరకాల పనుల నిమిత్తం కొడంగల్ కు ప్రతినిత్యం ఎంతోమంది ప్రజలు వస్తుంటారని వారి దాహార్తి తీర్చుకోవాలని అనుకుంటే షాపులలో డబ్బులు పెట్టి కొనుక్కోవాల్సిన పరిస్థితి ఇలా చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో కొంతవరకు ప్రజలకు మేలు జరుగుతుందని అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అమ్మానాన్న ఫౌండేషన్ సభ్యుల నువ్వు ప్రశంసించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్




, ప్రధాన కార్యదర్శి నరేష్ రాజ్, ఓం ప్రకాష్, శ్రీకాంత్ , నర్సింలు , ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లల చరిత్ర - పుస్తకం ఆవిష్కరించిన బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, మార్చ్21 (ప్రజాజ్యోతి): యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ ఆధ్వర్యంలో... తెలంగాణలో ఉన్నటువంటి ప్రతి యాదవ ఇంటికి మన పోతరవేని తిరుపతి యాదవ్ రచించిన "గొల్లల చరిత్ర – సంస్కృతి పుస్తకమును ప్రతి ఇంటికి చేరవెయ్యాలనే దృడ సంకల్పంతో....ఈరోజు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ చేతుల మీదుగా మన గొల్లల చరిత్ర – సంస్కృతిలి " పుస్తకమును ఆవిష్కరించడం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..



రానున్న రోజుల్లో.. బహుజన రాజ్యాధికారం...వస్తుందని.. బిసి బిడ్డలంతా వారి జాతులను చైతన్య పరుస్తూ... ముందుకెళ్లాలని అందులో భాగంగా గురువారం మన యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ చేస్తున్నటువంటి కార్యక్రమం యాదవ జాతికి ఎంతో దోహదపడుతుందని వారు తెలియజేశారు.రచయిత పోతరవేని చాలా శ్రమకోర్చి యాదవుల చరిత్రను నాటినుండి నేటి వరకు యాదవులు అనుసరిస్తున్న సాంప్రదాయాలను పద్ధతులను ఒక పుస్తక రూపంలో ఆవిష్కరించినదే "గొల్లల చరిత్ర సంస్కృతి". ఇలాంటి పుస్తకం ప్రతి యాదవుని ఇంట్లో ఉండాలని మన చరిత్ర మనకు తెలిసి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు యాదవులకు గొల్లల చరిత్ర సంస్కృతి పుస్తకమును అందించడం జరిగినది కార్యక్రమంలో పెద్ద రాజుల మధు, అశోక్, ప్రవీణ్, వినయ్ కుమార్, కృష్ణ యాదవ్, శ్యామ్ యాదవ్, మహేష్ యాదవ్, మరియు యాదవ్ నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కొడంగల్ మార్చ్ 21 ప్రజాజ్యోతి న్యూస్ : కొడంగల్ నియోజకవర్గంలో రావులపల్లి గురునాథ్ రెడ్డిది ప్రత్యేక రాజకీయ ప్రస్థానం ఆయన కొడంగల్ నియోజకవర్గనికి అయిదు



పర్యాయాలు ఎమ్మెల్యే గా ప్రజలకు సేవలందించారు.2009 లో టిడిపి తరుపున పోటీ చేసిన ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఓటమి చెందారు 2014 లో కూడా రేవంత్ రెడ్డిపై ఓటమి పాలయ్యారు తరువాత 2018 ముందస్తు ఎన్నికల్లో గురునాథ్ రెడ్డిని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన పట్నం నరేందర్ రెడ్డి గెలుపుకోసం కృషి చేయాలని తరువాత నీకు రాష్ట్ర స్థాయి పదవి ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల తరువాత మోసం చేయడంతో అప్పటి నుండి రాజకీయాలకు దూరంగా ఉన్న గురునాథ్ రెడ్డిని పీసీసీ అధ్యక్షుడు గా ఉన్న రేవంత్ రెడ్డి స్వయనా గురునాథ్ రెడ్డి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తగిన గుర్తింపు ఇస్తానని మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన 100 రోజుల్లోనే పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా గురునాథ్ రెడ్డిని నియమించడంతో బుధవారం గురునాథ్ రెడ్డి , కుమారుడు కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి తో కలిసి , సీఎం ను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు . అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా గురునాథ్ రెడ్డికి దక్కిన గౌరవంపై కొడంగల్ నియోజకవర్గంలో పార్టీలకతీతంగా పలువురు రాజకీయ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంపై ప్రశంసించారు .

## అత్యంత శక్తివంతుడు మన ప్రధాని మోడీ

### బీజేపీ చేవెళ్ల లోక్సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి

శేరిలింగంపల్లి,మార్చి21(ప్రజాజ్యోతి): అత్యంత శక్తివంతుడు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. శంకరపల్లి మండలం శంకేపల్లిలో గురువారం సమావేశం నిర్వహించారు.సర్జికల్ స్ట్రైక్ అనంతరం జరిగిన సంఘటన ఆయన మాటల్లోనే.. 'అది ఫిబ్రవరి 27, 2019, పాకిస్తాన్ సరిహద్దులలో మన నిఘా విమానాలు ఉన్నాయి. అవి మిగ్ 21 విమానాలు,బాగా పాతవి, అరవై ఏళ్ల క్రితం విమానాలు,ఒక మిగ్ విమానంలో స్క్వాడ్రన్ లీడర్ అభినందన్ వర్ధమాన్ ఉన్నారు.

అటునుంచి అత్యాధునిక ఎఫ్ 16 యుద్ధ విమానాలు (అమెరికా నుంచి కొన్నవి). ఈ విమానాలతో దాడి చేశారు.చాకచక్యంగా ఒక ఎఫ్ 16 యుద్ధ విమానాన్ని కూల్చి వేశారు. తత్తరపాటుకు గురైన పాకిస్తాన్ సైన్యం మూడు విమానాలతో వెంబడించి ఫైరింగ్ చేయడం ప్రారంభించారు, దీంతో అభినందన్ వర్ధమాన్ ప్యారాచూట్ సాయంతో కిందకి దిగారు. అక్కడ చాలామంది ప్రజలు ఉన్నారు, భారత్ మాతాకీ జై అన్నారు, అక్కడ ఉన్న వారు పాకిస్తాన్ జిందాబాద్ అంటూ రాళ్లు, కర్రలతో కొట్టారు, అనంతరం పాకిస్తాన్ ఆర్మీ పట్టుకెళ్లి అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా కొట్టరు, ఈ ఫొటోలు బయటికి రావడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరవై నాలుగు గంటల్లో విడిచిపెట్టకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. దీంతో విడిచిపెట్టారు' అని తెలిపారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సత్తా అన్నారు. అత్యంత శక్తివంతమైన నాయకుడు పరిపాలించడం చాలా అవసరమన్నారు.ఇక శంకేపల్లి విషయానికి వస్తే.. ఇది చైతన్యవంతమైన గ్రామం అన్నారు.అత్యధికంగా విద్యావంతులు ఉన్న గ్రామమన్నారు.ఈ ఊరు నుంచి చాలామంది జర్నలిస్టులు ఉన్నారన్నారు. మీరంతా ఆలోచించి ఓటు వేయాలన్నారు.ఈ గ్రామానికి ఆరుసార్లు వచ్చానన్నారు.ఇరవై లక్షల రూపాయల ఖర్చుతో రెండు డ్రెయినేజీలు కట్టించానన్నారు.ఒక కల్వర్టు కూడా పూర్తి చేశానన్నారు. ప్రజా సేవ అంటే ఇష్టమన్నారు. గెలిచాక కూడా ప్రజలతో మమేకం కావడం, అక్కడ సమస్యలు తెలుసుకోవడం పరిష్కరించడం చేస్తానన్నారు. గతంలో ఏ ఎంపీ అయినా నాలా వచ్చారా! అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ పేరు చెప్పి ఓట్లు అడిగే పరిస్థితి లేకపోవడంతో.. అసాధ్యమైన హామీలతో ప్రజలను మోసం చేసిందన్నారు. ఏ పార్టీ అయితే, దేశాభివృద్ధికి పాటుపడుతుందో ఆలోచించి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, జాయింట్ కన్వీనర్ సింగపురం రమేష్, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాపరెడ్డి, సంకేపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ రెడ్డి, వికారాబాద్ ఎస్సీ మోర్చా కాలయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు రాములు గౌడ్, వైభవ్ రెడ్డితో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలు బాలింతలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ
### దామరగిద్ద గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస వారోత్సవాలు

చేవెళ్ల మార్చి 21(ప్రజా జ్యోతి): గర్భిణి స్త్రీలు, బాలింతలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల





పిల్లలు ఆరోగ్యంగా పుడతారని ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ అన్నారు.చేవెళ్ల మండలం దామరగిద్ద అంగన్వాడి కేంద్రంలో పోషణ మాస వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ పాల్గొని మాట్లాడుతూ...గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని మంచి పౌష్టిక ఆహారం పండ్లు గుడ్లు మాంసం చేపలు ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు. దీనివలన రక్తహీనత లేకుండా సుఖ ప్రసవం జరుగుతుందన్నారు. ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని అన్నారు.అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే పాలు గుడ్లు బాలింతలు, గర్భిణీలు తీసుకోవాలని పిల్లలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి స్కూల్ టీచర్ సుజాత,స్వప్న, గ్రామ సెక్రెటరీ,కమ్మేట సెక్టర్ టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు గర్భిణీలు బాలింతలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## బీసీ ఓట్లతో గెలిచి బీసీలను పట్టించుకోలేని ప్రభుత్వాలు

– బీసీ కార్యవర్గ అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు



**మెట్‌పల్లి ప్రతినిధి మార్చ్ 21 (ప్రజా జ్యోతి) :** ఏ ప్రభుత్వమైన బీసీ ఓట్లతో గెలిచి బీసీలను పట్టించుకోవడంలేదని బీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకుల తో సమావేశం ఏర్పాటు జరిగింది.దీనిలో భాగంగా నల్ల వెంకటేశ్వర్ మాట్లాడుతూ అధిక శాతం ఉన్న బీసీలను పట్టించుకోవడంలేదన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ, 37% ఉన్న బీసీల రిజర్వేషన్ను 27% కి చేసిందని దీనిని 50 శాతం చేయాలని డిమాండ్ చేశారు.బీసీ కుల గణన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని.బీసీ విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాలన్నారు.బిసి ఉద్యోగుల రిజర్వేషన్ సౌకర్యం వెంటనే కల్పించాలనిపేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర బీసీ సబ్ ప్లాన్ ఇంటర్ ఏర్పాటు చేయాలని,అద్దె భవనంలో ఉన్న బీసీ గురుకులలాను పర్మినెంట్ భవనాలుగా ఏర్పాటు చేయాలన్నారు.అలాగే బీసీలకుక్రిమిలేయర్ ను ఎత్తివేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బీసీ విద్యార్థిని స్కూల్ కళాశాల స్థాయిలో హాస్టల్లోమెస్చార్జీలుపెంచాలన్నారు.పార్టీలు ఏదైనా బీసీ అభ్యర్థికి బిసి సంక్షేమ తరపున మద్దతు ప్రకటించాలని ఏకగ్రీవంగా దీన్నితీర్మానం చేస్తున్నామని దీనిని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. బీసీలు ఐక్యంగా ఉంటేసాధించలేనిడి ఏంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు, బొమ్మలశంకర్, శ్రీకాంత్ అధ్యక్షులు మాచర్ల సదానందం, బాలి అజయ్, బింగి వెంకటేష్, శ్రీనివాస్, బీసీనాయకులు,కృష్ణమూర్తి, భూమేశ్వర్, సురేష్ ,ఆనందు,వరదరాజు,నరసింహారావు బిసి సంక్షేమ నాయకుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపాలిటీ దిశ మారేనా..?

– మౌలిక వసతులకు కొత్త పాలక వర్గం శ్రీకారం చుట్టాలి

– కొత్త చైర్మన్ పైనే కోటి ఆశలు



**మంథని,మార్చి 21 (ప్రజా జ్యోతి)** మంథని మేజర్ గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాల్టీగా రూపాంతరం చెందింది.పట్టణం శివారు ప్రాంతాలకు విస్తరిస్తోంది.మున్సిపాల్టీలో 13 వార్డులకు 4,5,6 వార్డుల్లో అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన అంతంత మాత్రమే.శ్రీరామ్ నగర్, కూచి రాజ్ పల్లి,గంగాపురి, గొల్లగూడెం, బోయిన్ పేట్ ప్రాంతాలకు సరైన సిసి రోడ్లు,డ్రైనేజీలు లేవు.గత పాలకవర్గం ఏలుబడిలో ప్రజల విన్నపాలను పట్టించుకోలేదు.నిన్న, మొన్న ఏర్పడ్డ నూతన కాలనీలలో సకల సదుపాయాలు కల్పించిన గత మున్సిపల్ చైర్ పర్సన్ 60 ఏళ్లుగా నివాసముంటున్న వాడల్లో కనీస సౌకర్యాలు కల్పించలేదనే విమర్శలు వచ్చాయి.గంగాపురిలో నేటికీ మట్టి,బురద రోడ్లు దర్శనమిస్తున్నాయి.పలు వార్డుల్లో డ్రైనేజీలు లేక ఉన్న డ్రైనేజీలు పూడిక నిండి తేలికపాటి వర్షానికే మురుగు నీరు ఉప్పొంగి నివాస గృహాలలోకి చేరడం పరిపాటిగా మారింది.నేటికీ ఉస్మాన్ పుర లో తాగునీటి తిప్పలు తప్పడం లేదు.వీరికి మిషన్ భగీరథ రక్షిత మంచినీరు అందని ఆకాశ గంగే.కూలీ జనాలకు ఆసరాగా నిలిచిన ఉపాధి హామీ పథకం మున్సిపాలిటీ ఏర్పాటుతో ఉన్న ఉపాధి కాస్తా చేజారి పోయింది. విధి లేని పరిస్థితిలో ఉపాధి హామీ కోల్పోయిన కూలీ నాలి జనాలు హోటల్లో పనికి కుదిరి అంట్లు తోముతున్నారు. పదవీ వ్యామోహం, ధన దాహం,తల బిరుసు తనంతో వ్యవహరించిన గత పాలక వర్గ పెద్దలు కళ్లముందే ఉనికి కోల్పోయి తగిన మూల్యం చెల్లించాల్సి వచ్చింది.

**ఇకనైనా మార్పు రావాలి**

తొమ్మిదేళ్ళ నిరంకుశ పాలన అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ల తో నూతన కార్యవర్గం కొలువు తీరింది. కొత్త చైర్మన్ మంథని పట్టణాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించాలి.అప్పుడే తన పనితీరు ప్రతిఫలిస్తోంది. అవినీతి అక్రమాలకు తావులేని సు పరిపాలనను మంథని ప్రజలకు అందించాలి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజల స్వేచ్ఛకు భంగం కలగకుండా వ్యవహరించాలి. మంథని ఎమ్మెల్యే ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆకాంక్షలకు అనుగుణంగా పట్టణాన్ని తీర్చిదిద్దాలి. మంథని మునిసిపాలిటీలో అస్తవ్యస్తమైన వ్యవస్థలను చక్కదిద్దాలి. ముందు చూపుతో ప్రజల సహకారంతో సుస్థిర అభివృద్ధికి ప్రణాళికలు వేసి బాటలు వేయాలి. గతంతో పోలిస్తే మెరుగైన సేవలు అందించాలి. పట్టణంలోని అన్ని వార్డుల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అభివృద్ధి కోసం అవసరమైన నిధులతో ప్రణాళికలను రూపొందించాలి. శివారు వార్డుల్లో రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలి.డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం కనుగొనాలి. చౌరస్తాలో మూత్ర శాలలు ఏర్పాటు చేయాలి.ఎండలు మారుతున్న ప్రస్తుత తరుణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చేందుకు చర్యలు తీసుకోవాలి.పక్కా పార్కింగ్ స్థలాలు ఏర్పరచాలి.ఇరుకు రోడ్లను విస్తరించాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ కూడా మొదలుపెట్టాలి. మంచి చేస్తే ప్రజలు ఎప్పుడూ గుండెల్లో పెట్టుకుని చూస్తారు. ఈ ఒక్కటి గ్రహించి ముందుకు సాగితే చాలని మంథని ప్రజలు ఆశిస్తున్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అండగా మాజీ సర్పంచ్ దంపతులు

- విద్యార్థులకు సొంత నిధులతో ఉచిత బస్సు సేవలు
- అమ్మాయిలకు ఉన్నత చదువులకు ఎల్ఐసి పాలసీలు
- మాజీ సర్పంచ్ కోడిగూటి శారద- ప్రవీణ్



**జమ్మికుంట, మార్చి21( ప్రజా జ్యోతి):** నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని బలంగా నమ్మిన మాజీ సర్పంచ్ కోడిగూటి శారద- ప్రవీణ్ తన సొంత డబ్బులతోతెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను తీసుకెళ్లి వివిధ పరీక్ష కేంద్రాల్లో పరీక్ష వ్రాయించి మళ్ళీ విద్యార్థుల ఇంటికి తరలిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు..వివరాల్లోకి వెళ్లితే హుజురాబాద్ మండలం శాలపల్లి - ఇందిరానగర్ కు చెందిన మాజీ సర్పంచ్ కోడిగూటి శారద - ప్రవీణ్ తన సొంత డబ్బులతో ఈ విద్యా సంవత్సరంలో ఒక కొత్త స్కూల్ బస్ కొనుగోలు చేసి శాలపల్లి- ఇందిరానగర్ కి చెందిన విద్యార్థులను చెల్పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రతిరోజు విద్యార్థులను తీసుకెళ్లి పాఠశాల తరగతులు పూర్తికాగానే మళ్లీ వారి ఇంటి వద్ద క్షేమంగా దింపుతూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకి సేవాలందిస్తున్నారు.. గత నాలుగు రోజుల క్రితం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలకి చెల్పూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 57 మంది విద్యార్థులని హుజురాబాద్ పట్టణంలో 5 పరీక్ష కేంద్రాలలో విద్యార్థులని తీసుకెళ్లి పరీక్ష పూర్తికాగానే మళ్ళీ వారి స్వగృహాలకు దింపుతూ స్వయంగా కొడుగూటి ప్రవీణ్ స్కూల్ నడుపుతూ విద్యార్థులకు సేవలందిస్తున్నారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకి తన వంతుగా ఏ సహాయం అయినా అందిస్తానని తెలిపారు.. అమ్మాయిల ఉన్నత చదువుల కోసం ఎల్ఐసి సంస్థ లో పాలసీలు తీసుకొని భవిష్యత్తులో వారి చదువులకు, పెళ్లిళ్లకు ఉపయోగపడే విధంగా ప్రతి సంవత్సరం ఎల్ఐసి ప్రీమియం కూడా చెల్లిస్తున్నానని తెలిపారు.పదవ తరగతి పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు కూడా తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తానని ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కోడిగూటి శారద- ప్రవీణ్ తెలిపారు..అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సకాలంలో తీసుకెళ్లి ప్రశాంతంగా పరీక్షలు వ్రాసుకొనుటకు చేయూతనిస్తున్న మాజీ సర్పంచ్ కోడిగూటి శారద- ప్రవీణ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

## ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకలు

**కొడిమ్యాల,మార్చి 21,(ప్రజాజ్యోతి):** ప్రపంచ అటవీ దినోత్సవంను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో కరీంనగర్ కు చెందిన వివేకానంద డిగ్రీ,పిజి కళాశాల,ఎన్ఎస్ఎస్ బృందంతో కలిసి అటవీ శాఖ సిబ్బంది కార్యాలయం ఆవరణలోని పరిసర ప్రాంతాల్లో చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారిణి లత,డిప్యూటీ రేంజ్ అధికారి ముషీర్ అహ్మద్ సిద్దిఖీ,సిబ్బంది పాల్గొన్నారు.



### పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని

## రామగుండం కార్పోరేషన్ కమిషనర్ శ్రీకాంత్



**గోదావరిఖని, మార్చి 21 (ప్రజా జ్యోతి)** పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ పారిశుద్ధ్య విభాగం అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఉదయం పారిశుద్ధ్య తనిఖీ అధికారులు , పారిశుద్ధ్య వాహనాల చోదకులతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై నగర ప్రజల ఆరోగ్యం ముడిపడి ఉందని,విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని అకారణంగా,ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావద్దని హెచ్చరించారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలని, ఇంటివద్దనే తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి ఇచ్చేలా గృహస్థులకు అవగాహన కల్పించాలని అన్నారు . చెత్త ఆరు బయట పడవేయకుండా పారిశుద్ధ్య వాహన సిబ్బందికి మాత్రమే అందించేలా సూపర్వైజర్లు , సిబ్బంది బృందాలుగా వెళ్ళి గృహస్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. వాహనాల ఇంధనం ఆదా చేయాలని చోదకులను ఆదేశించారు.అనంతరం నగరంలో వివిధ చోట్ల జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు.కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ త్రియ%శీ%బకేశ్వర్ రావు , సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్ సుందర్ , సునీల్ , నాగ భూషణం ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ జెడ్పీటీసీ



**బీరుపూర్, మార్చి 21 (ప్రజాజ్యోతి):** బీరుపూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఉమ్మడి సారంగాపూర్ మండల మాజీ జడ్పీటీసీ ముక్క శంకర్ ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కండువ కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ ఎంపీపీ మాసర్తి రమేష్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుభాష్, తుంగూర్ మాజీ సర్పంచ్ గుడిసె శ్రీమతి జితేందర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి, మల్లారెడ్డి, చిక్కుల్ల చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు వారి వెంట ఉన్నారు.

## బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి




**సుల్తానాబాద్ మార్చ్ 21( ప్రజా జ్యోతి)** బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించి సంస్థకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణు మాధవ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో రిసోర్స్ పర్సన్ మెప్మా సిబ్బంది లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్ మెప్మా సిబ్బందితో మాట్లాడుతూ బ్యాంకులో పొందిన రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి కొత్త రుణాలు పొందాలని రుణాలు పొందిన వారు చెల్లించకపోవడంతో వారి సివిల్ స్కోర్ పూర్తిగా తగ్గిపోతుందని భవిష్యత్తులో రుణాలు పొందేందుకు ఎలాంటి అర్హత ఉండదని ఒకసారి అర్హత కోల్పోతే మరోసారి రుణం పొందే అవకాశం పోతుందని బ్యాంకులో పొందిన రుణాలను ప్రతినెల వాయిదాల పద్ధతిలో చెల్లించి తిరిగి రుణం పొందేందుకు అర్హత కలిగి ఉండాలని అన్నారు ఇట్టి రుణాలు మార్చి 31 వ తేదీ లోపు చెల్లించేలా రిసోర్స్ పర్సన్ మెప్మా లు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఎం సి మౌనిక బ్యాంకు అధికారులు వంశీ ఫాతిమా మెప్మా ఆర్ పిలు పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈ మల్లయ్యను అభినందించిన ప్రజలు

– చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్ వెంటనే స్పందించిన ఏఈ



**మంథని, మార్చి 21 (ప్రజాజ్యోతి)** మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చెడిపోవడంతో వెంటనే స్పందించిన ఏఈ చిన్నాల మల్లయ్య దగ్గరుండి యుద్ధ ప్రాతిపదికన రిపేర్ చేయించడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎస్ ఎస్ 6 మంథని 100 కె వి ఏ 11 కెవి ఫ్యూజ్ 11 కె.వి సైడ్ ఫేస్ కాయిల్స్ పూర్తిగా పంచర్ అవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. డి టి ఆర్ ఫెయిల్ ట్రాన్స్ఫార్మర్ తీగలపై కోతి పడి ట్రాన్స్ఫార్మర్ బర్న్ కావటంతో ఆయిల్ లీకేజ్ వల్ల కాయిల్స్ మొత్తం కాలిపోయాయని ఏఈ మల్లయ్య తెలిపారు. వినియోగదారుల ద్వారా సమాచారం అందుకున్న వెంటనే తమ సిబ్బందితో అక్కడికి చేరుకున్న ఉదయం 9 గంటల నుండి నాలుగు గంటల వరకు అక్కడే ఉండి బాగు చేయించడం పట్ల విద్యుత్ వినియోగదారులు సంతోషం వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్ నుండి ఆయిల్ పూర్తిగా లీక్ కావడం మూలంగా ఈ పరిస్థితి ఏర్పడిందని ఏఈ తెలిపారు. చెడిపోయిన ట్రాన్స్ఫారం బదులు మరొక ట్రాన్స్ఫార్మర్ను తెచ్చి అక్కడ ఏర్పాటు చేయడం మూలంగా విద్యుత్ సరఫరా అంతరానికి తెరపడింది. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు లైన్మెన్ రమేష్ జూనియర్ లైన్మెన్లు శంకర్ రవి జగన్ సందీప్ లు ఏడు గంటలు కష్టపడి కొత్త ట్రాన్స్ఫార్మర్ బిగించారు.

### మంథని మున్సిపల్ నూతన

## పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు

– ధన్యవాదాలు తెలిపిన కౌన్సిలర్లు



**మంథని, మార్చి 21 (ప్రజా జ్యోతి)** మంథని మున్సిపల్ అవిశ్వాస పర్వాన్ని విజయ వంతం చేసి, మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ఎన్నికయిన చైర్మన్, వైస్ చైర్మన్ లు,కౌన్సిలర్ల ను,సహకరించిన ఇతర నాయకులను రాష్ట్ర మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అభినందించారు.గురువారం హైదరాబాద్ ఆదర్శ నగర్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జరిగిన ప్రత్యేక కార్యమంలో మంత్రి శ్రీధర్ బాబు మంథని మున్సిపల్ నూతన చైర్మన్ పెంద్రు రమాదేవి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య లకు, సహకారం అందించిన కౌన్సిలర్ల కు,అవిశ్వాసం మొదటి నుండి చైర్మన్ ఎన్నిక వరకు కృషి చేసిన ఇనుముల సతీష్ ,ఉప్పట్ల శ్రీనివాస్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ నూతన పాలక వర్గం సహకారంతో రాబోయే రోజుల్లో మంథనిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని,మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కోడ్ కు ఒకటి రెండు రోజుల ముందే మంథని పట్టణ అభివృద్ధి కోసం 22 కోట్ల రూపాయల నిధులు విడుదల కావడం జరిగిందని,ఎన్నికలు ముగిసిన అనంతరం పనులను యుద్ధ ప్రాతిపదికన చేసే విధంగా చైర్మన్,వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్స్ కృషి చేయాలని కోరారు.పట్టణ ప్రజలు కోరుకునే ఆదర్శ వంతమైన ,నీతిమంతమైన పరిపాలన అందిస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట ను పెంచే విధంగా కొత్త పాలక వర్గం పరిపాలన ఉండాలని కోరారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు మంథని మున్సిపల్ నూతన పాలక మండలి పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి,అవిశ్వాసం కు సంపూర్ణ మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా అవిశ్వాసం నోటీసు నుండి మొన్నటి నూతన ఛైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక వరకు దాదాపు 50 రోజుల పాటు కష్టపడి పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ కు , ఉప్పట్ల శ్రీనివాస్ కు ,ముస్కుల లోకేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి లకు మంత్రి సమక్షంలో ధన్యవాదాలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తో పాటు పెద్దపల్లి మాజీ ఎం.పి. చెలిమల సుగుణ కుమారి,మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమాదేవి,వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్స్ వేముల లక్ష్మి, కొట్టే పద్మ,నక్క నాగేంద్ర వి.కె.రవి, చొప్పకట్ల హనుమంతు,కుర్ర లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుముల సతీష్ , ఉప్పట్ల శ్రీనివాస్,గుండా పాపారావు, వేముల సమ్మయ్య,కొట్టే రమేష్,నక్క శంకర్, ముస్కుల లోకెంధర్ రెడ్డి,సంతోష్ రెడ్డి, లోకే రాము,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా అదనపు ఎస్పీగా

## భాధ్యతలు స్వీకరించిన వినోద్ కుమార్



**జగిత్యాల క్రైమ్ మార్చ్ 21 (ప్రజా జ్యోతి) :** జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ గా వినోద్ కుమార్ గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఆయన బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ను కలిసిమర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా అదనపు బాధ్యతలు చేపట్టిన వినోద్ కుమార్ కు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు.

### సాయిబాబా ఆలయంలో

### మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రత్యేక పూజలు




**జగిత్యాల టౌన్, మర్చి 21 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురువారం రోజున జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా మున్సిపల్ చైర్పర్సన్ గా నియామకమైన సందర్భంగా జ్యోతిలక్ష్మణ్ ను ఆలయ కమిటీ సభ్యులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలిశ్రీనివాస్, కౌన్సిలర్ చుక్క నవీన్, సాయిబాబా మందిరం చైర్మన్ బల్మూరి సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, వైస్ చైర్మన్ మారా కైలాసం, కోశాధికారి రాంకిషన్ రావు, కళాశ్రీ గుండేటి రాజు, అడువాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ రైస్

## డెలివరీ ఏప్రిల్ 30 లోగా పూర్తి చేయాలి

– అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్





**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మార్చి-21:** ఖరీఫ్ 2023-24 గాను సీఎంఆర్ రైస్ డెలివరీని ఏప్రిల్ 30 లోగా తప్పని సరిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో ఖరీఫ్ 2023-24 సి.ఎం.ఆర్. రైస్ డెలివరీపై సమీక్షించారు. సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ ఏప్రిల్ 30 లోగా పూర్తి చేయాలనీ, గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీ.ఎం.ఆర్.రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, డి.టి. సిఎస్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

### 10వ తరగతి ఇంగ్లీష్ పరీక్షకు

## 7,705 మంది విద్యార్థులు హాజరు

**పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి) మార్చి -21:** జిల్లాలో గురువారం నిర్వహించిన పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్షకు 7,705 మంది విద్యార్థులు హాజరు అయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 సెంటర్లను, డీఈఓ 5 పరీక్ష కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, ఇట్టి పరీక్షలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, 7,717 మంది విద్యార్థులకు గాను 7,705 మంది విద్యార్థులు ఇంగ్లీష్ పరీక్షకు హాజరైనారని, 99.8 హాజరు శాతం నమోదు అయినట్లు, అన్ని పరీక్షా కేంద్రాలలో పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డి.ఈ.ఓ. మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.



## జిల్లా స్థాయిలో ఎంసెట్ మోడల్ పరీక్ష...

బూర్గంపహాడ్: మార్చి, 21 ప్రజాజ్యోతి

గత మూడు సంవత్సరాలుగా ఎంసెట్ లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో టాప్ టెన్ కాలేజ్ ల్లో సీట్లు సాధిస్తున్న స్థానిక సారపాక బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ వారి ఆధ్వర్యంలో మే లో జరగబోయే ఎంసెట్ ప్రవేశ పరీక్ష వ్రాయబోవు



విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించుటకు బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ వారి ఆద్వర్యంలో ఈ ఎంసెట్ మోడల్ పరీక్షను భద్రాద్రి జిల్లా స్థాయిలో ఈనెల 24-03-2024 (ఆదివారం) ఉదయం 9 గంటలకు బ్రిలియంట్ కాలేజ్ సారపాక నందు నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ కాలేజ్ చైర్మన్ బి.ఎన్.ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఎంసెట్ కు అప్లై చేసి మే లో పరీక్ష రాయి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బి.ఎన్.ఆర్ తెలిపారు. ఈ మోడల్ పరీక్షలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచితంగా ఎంసెట్ కోచింగ్ ఇవ్వనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియపరిచారు ఈ మోడల్ పరీక్ష వ్రాయు విద్యార్థులు ఒక రోజు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోగలరు, పూర్తి వివరాలకు బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ నందు సంప్రదించగలరు. సెల్ 9866283566. 9705137128.

## అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఇల్లందు, మార్చి 21, ప్రజాజ్యోతి:

అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని డిఎఫ్ఓ కృష్ణ గౌడ్ అన్నారు. గురువారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు ఊర గుట్ట వద్ద మొక్కలు నాటి 5కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా అడవులను





సంరక్షించుకోవాలని ఫారెస్ట్ అధికారులకు సిబ్బందికి గుర్తు చేశారు. అడవులను సంరక్షిస్తేనే మనవాళికి మనుగడ సాధ్యమన్నారు. భావి తరాలకు మంచి వాతావరణం కల్పించాలంటే ప్రతి ఒక్కరు అడవులను సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ కర్ణావత్ వెంకన్న, డిఆర్ఓ సాల్మన్ రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలి: ఆర్డీఓ గణేష్

ముదిగొండ మార్చి 21(ప్రజా జ్యోతి)

సార్వత్రిక ఎన్నికల నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలని ఆర్డీఓ,మధిర నియోజకవర్గ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి జి గణేష్ అన్నారు.ముదిగొండ తాసిల్దార్ కార్యాలయంలో సెక్టోరల్,పోలీస్ అధికారులతో



గురువారం సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆర్డీఓ గణేష్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు.వాహనాల తనిఖీ విస్తృతంగా చేపట్టాలన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ గుంటూరు గణేష్ హెచ్చరించారు.ఈసమావేశంలో తాసిల్దార్ ఎర్రపాటి రామారావు,ఎంపిడిఓ ఎస్ శ్రీధర్ స్వామి, ఎస్సై గజ్జెల నరేష్,ఎంపిఓ పి సూర్యనారాయణ, ఏఓ మందుల రాధ,నీటిపారుదల శాఖ డిఇ జె పెద్ద రాంబాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జక్కంపూడి క్రిష్ణమూర్తిని పరామర్శించిన పార్టీల నాయకులు

తల్లాడ, మార్చి 21 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి క్రిష్ణమూర్తి అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నారు. గురువారం ఆయనను తల్లాడ మండల నాయకులు పరామర్శించారు.త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, నాయకులు మారెళ్ల. లక్ష్మన్ రావు, ఎక్కిరాల సుదర్శన్, శీలం ముత్తా రెడ్డి, పగడాల నాగార్జున రెడ్డి, ఉప్పెర్ల రామారావు, ఏన్కూర్ మండల కాంగ్రెస్ నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు, టీడీపీ మండల నాయకులు రావూరి. రవిప్రసాద్, దుగ్గినేని వెంకటేశ్వర్లు, వేముల గోవిందు, మొక్క క్రిష్ణార్జున్,పోతురాజు. క్రిష్ణ గౌడ్ ఉన్నారు.



## పదవ తరగతి పరీక్ష కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 21, ప్రజాజ్యోతి :

పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా మౌలిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. గురువారం పాల్వంచ కేటీపీఎస్ డిఏవి మోడల్ స్కూల్ లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణ ను ఆకస్మికంగా సందర్శించి, పరీక్ష వ్రాయు విధానము సరళిని పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను జిల్లా కలెక్టర్ చీఫ్ సూపర్డెంట్ లను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీలు జరగకుండా బాధ్యులు పర్యవేక్షించాలని ఇన్విజిలేటర్స్ ను ఆదేశించారు. ఇన్విజిలేటర్స్ ఎటువంటి పొరపాట్లు కు తావు లేకుండా విధులు నిర్వహించాలని ఏదైనా పొరపాట్లు జరిగిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు కల్పించే మౌలిక సదుపాయాలు పరిశీలించారు. పరీక్ష హాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు మరియు త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్ ఫోన్లు అనుమతించరాదని, పరీక్ష కేంద్రం సమీపంలో ఇటువంటి జిరాక్స్ సెంటర్లో ఉండరాదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ప్రతిష్టంగా అమలు పరచాలని సంబంధిత పోలీసు అధికారులను కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఏ ఒక్కరూ కూడా సెల్ ఫోన్ తో పరీక్ష కేంద్రంలోకి రాకూడదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు



చేసిన సీసీ కెమెరాలు పరిశీలించారు. కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, పాల్వంచ తాసిల్దార్ జి. వివేక్ మరియు పాల్వంచ మునిసిపల్ కమిషనర్ స్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.

## సోంపల్లి లో మన ఇసుక మన వాహనం ప్రారంభించిన తహసిల్దార్

బూర్గంపహాడ్, మార్చి 21, ప్రజాజ్యోతి

ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ ద్వారా ఇసుక విక్రయాలు నిర్వహించనున్నట్లు బూర్గంపాడు మండల తహసీల్దార్ ముజాహిద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో మన ఇసుక మన వాహనం ద్వారా ఇసుక ఆన్లైన్లను ఆయన



ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇసుక పాలసీ విధానం వల్ల ఇసుక ఇక నుంచి చౌర ధరకు ఇసుక లభించనున్నట్లు పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా ఇసుక విక్రయాలు నిర్వహించేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వార ఆధునాతన సాఫ్ట్ వేర్ ను రూపొదించినట్లు తెలిపారు. ప్రస్తుతం సోంపలి గ్రామంలో ఇసుక రీచ్ ద్వారా ఇసుక లభ్యమవుతుందని తెలిపారు. మొదటగా సోంపల్లి గ్రామంలో ఇసుక రీచ్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఆయా రీచ్లలో ఇసుక రవాణా చేసేందుకు అవకాశం ఉందన్నారు. నిర్దేశించిన సమయంలో కాకుండా ఇతర సమయాలలో ఇసుక రవాణా చేసేందుకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇసుక రీచ్ల వద్ద ప్రభుత్వం నుంచి ఉద్యోగులను ఉంచనున్నట్లు తెలిపారు. శ్యాండ్ టాక్స్ విధానంలో ఎక్కడి నుంచైనా ఇసుక తరలించేందుకు ట్రాక్టర్ యజమానులు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే అవకాశం ఉంటుందని, ఇసుక కావాలని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తికి, ట్రాక్టర్ యజమానికి, డ్రైవర్ సెల్ ఫోన్ కు మెసేజ్ చేరడంతో పాటు ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ జీపీఆర్ఎస్ విధానాన్ని అనుసంధానం చేయడం ద్వార ఇసుక రవాణ చేసే ట్రాక్టర్ ఎక్కడ ఉందో స్పష్టంగా తెలుసుకునేందుకు విలు ఉంటుందని అన్నారు. ఇసుక రవాణాకు సంబంధించి చెల్లింపులు ఆన్లైన్ విధానం ద్వారానే జరుగుతాయని, నేరుగా చెల్లింపులు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింహారావు, ఎస్ఆర్వో రామ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి సివిల్ ఉద్యోగులు, సివిల్ కాంట్రాక్టర్ల ఔదార్యం

మణుగూరు రూరల్, మార్చి 21, ప్రజాజ్యోతి :

రోడ్డు ప్రమాదంలో కాలుకి గాయమై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మణుగూరు ఏరియా సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికుడు కుంట రవికి ఏరియా సివిల్ అధికారులు మరియు కాంట్రాక్టర్లు 16 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. తోటి కాంట్రాక్ట్ కార్మికులు క్వింటా బియ్యాన్ని వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏరియా ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, మణుగూరు ఏరియా ఉద్యోగులు అంటేనే ఉత్పత్తి ఉత్పాదకతలో ఇతర ఏరియాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటారని అదేవిధంగా తోటి మనిషి కష్టాల్లో ఉంటే ఆదుకోవాలని తపనతో మేమున్నామంటూ ఆర్థిక సహాయం అందజేస్తారని అదే స్ఫూర్తితో రోడ్డు ప్రమాదంలో మోకాలికి గాయమై చికిత్స పొందుతున్న సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుడు కుంట రవికి ఆర్థిక సహాయం అందజేయడం పట్ల ఆయన సివిల్ ఉద్యోగులను కాంట్రాక్టర్లను కాంటాక్ట్ కార్మికులను ఆయన అభినందించారు. వారి సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. అదేవిధంగా సింగరేణి 54వ రక్షణ పక్షోత్సవాల సందర్భంగా రక్షణ సూత్రాలు పాటించటంలో వాటిని అమలు చేయడంలో మార్గదర్శకంగా నిలిచిన ఏరియా సింగరేణి రైల్వే రైడింగ్ కాంట్రాక్ట్ కార్మికుల 24 మంది బృందానికి, టీం లీడర్లకు సివిల్ కార్యాలయంలో జ్ఞాపికలను అందజేసి కాంట్రాక్ట్ కార్మికులను ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు ఎంతగానో ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా జీఎం దుర్గం రామచందర్ ప్రోత్సాహంతో సివిల్ అధికారులు సూపర్వైజర్లు కాంట్రాక్ట్ కార్మికుల సమిష్టి కృషితో మణుగూరు ఏరియా రైల్వే ట్రాక్ మెరుగైన నిర్వహణ తో పాటు రక్షణ పాటించడంలో కూడా చక్కని పురోగతి సాధించిందని దీనికై శ్రమిస్తున్న ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. అలాగే ఉత్తమ టీం లీడర్లు ఏ మంగీలాల్, కె రవి లను ప్రత్యేకంగా ప్రశంసించారు, ఇదే స్ఫూర్తితో మణుగూరు ఏరియా



రైల్వే ట్రాక్ సైడింగ్ ఉత్తమ నిర్వహణతోపాటు రక్షణలో కూడా ప్రథమ బహుమతి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్సి రాజేంద్రప్రసాద్, సిద్ధిరాములు ,పాత్రు ఈఈ ప్రవీణ్, సూపర్వైజర్స్, సింగరేణి రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ కార్మికులు ,సీనియర్ గ్యాంగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## భారత జాతీయ టెన్నిస్ జట్టులో స్థానం దక్కించుకున్న ఖమ్మం కి చెందిన యామలపల్లి సహజ

ఖమ్మం కల్చరల్ మార్చి 21 ప్రజా జ్యోతి

చిన్నతనంలో స్నేహితులతో కలిసి సరదాగా రాకెట్ పట్టిన ఆ చిన్నారి... పదేండ్లు వచ్చేసరికి టెన్నిస్ నే కెరీర్ గా ఎంచుకోవాలని నిర్ణయించుకుంది. టెన్నిస్ లో శిక్షణ ప్రారంభించిన ఆ అమ్మాయి అంచెలంచెలుగా ఎదుగుతూ, భారత జాతీయ జట్టులో స్థానం దక్కించుకుంది. ఆ అమ్మాయి ఖమ్మం కు చెందిన యామలపల్లి సహజ. సహజ తల్లిదండ్రులు యామలపల్లి భవానీప్రసాద్- సుప్రియలు. ఖమ్మం వాస్తవ్యులైన వీరు, హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగ నిమిత్తం మకాం హైదరాబాద్ కు మార్చారు. సహజ పదో తరగతి వరకు హైదరాబాద్ లోని విజ్ఞాన్ స్కూల్లో, ఇంటర్ సిద్దార్థ్ జూనియర్ కళాశాలలో చదివారు. పదో ఏట నుండే టెన్నిస్ శిక్షణ ప్రారంభించిన సహజ ఇంటర్ తర్వాత ఇండియా నేషనల్ ర్యాంకింగులో 20వ స్థానం పొందారు. స్పోర్ట్స్ కోటాలో వంద శాతం స్కాలర్ షిప్ తో అమెరికాలో డిగ్రీ చదువుటకు అర్హత పొంది, టెక్సాస్ లోని సామ్ హౌస్టన్ స్టేట్ యూనివర్సిటీలో ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ లో డిగ్రీని పూర్తి చేశారు. సహజలో టెన్నిస్ పై ఆసక్తిని గమనించిన ఆమె తండ్రి భవానీప్రసాద్, ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగం వదులుకొని, పూర్తి స్థాయిలో తన కుమార్తె కెరీర్ పై దృష్టి పెట్టారు. డిగ్రీ పిదప స్వదేశానికి చేరుకున్న సహజ టెన్నిస్ పై పూర్తి దృష్టి పెట్టారు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన సహజ మొదట టెన్నిస్ శిక్షణ కు ఖర్చు భరించలేక వేయి రూపాయల ఫీజుతో, యూ ట్యూబ్ చూస్తూ, టెన్నిస్ శిక్షణ పొందారు. గత రెండు సంవత్సరాలుగా బెంగుళూరు పిబిఐ అకాడమీలో కోచ్ సీజర్ మొరాల్స్ వద్ద శిక్షణ పొందుతున్నారు. 2021 సంవత్సరంలో ప్రపంచ



ర్యాంకింగులో 1300 స్థానంలో ఉన్న సహజ, రెండేళ్ల శిక్షణ లో రాటుదేలి, తన ర్యాంకింగును మెరుగుపర్చుకొని, ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగులో 306, నేషనల్ ర్యాంకింగులో నెంబర్ 2, తెలంగాణా ర్యాంకింగులో నెంబర్ 1 గా వున్నారు. టెన్నిస్ కెరీర్ లో కళాశాల స్థాయిలో 2017 నుండి 2021 వరకు మూడు సార్లు సౌత్ ల్యాండ్ కాన్ఫరెన్స్ ఉమెన్ టెన్నిస్ ప్లేయర్ గా, టెక్సాస్ రీజియన్ మహిళా టెన్నిస్ ప్లేయర్ గా 18వ ర్యాంక్, ఐటిఏ/ఎన్ సిఏఏ నేషనల్ ర్యాంకింగ్ సాధించిన మొదటి ప్లేయర్ గా చరిత్రలో నిలిచారు.

ప్రొఫెషనల్ టెన్నిస్ క్రీడలో సహజ రాణిస్తున్నారు. ఐటీఎఫ్ 2023 టైటిల్, ఐటీఎఫ్ సింగిల్స్ టైటిల్స్ (2021-2022) సాధించారు. వచ్చే నెలలో చైనాలో జరిగే బిలీజియన్ కింగ్ కప్ ప్రపంచ స్థాయి పోటీలకు భారత్/తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహించనున్నారు. టెన్నిస్ క్రీడ సంపన్నుల క్రీడ. శిక్షణ చాలా ఖర్చుతో కూడుకున్నది. సంవత్సరానికి కనీసం 30 లక్షలు ఖర్చు అగుతుంది. మధ్య తరగతికి చెందిన సహజ లో నైపుణ్యం, ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక వనరుల అవసరం ఎక్కువగా వుంది. అంతర్జాతీయ టోర్నీలు ఆడడం ఖర్చుతో కూడుకున్న పని. ఈ ఇబ్బంది వల్లే, ఆరంభంలో సహజ ఎక్కువ టోర్నీల్లో ఆడలేకపోయారు. స్పాన్సర్లు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆర్థిక అండ లభిస్తే, మెరుగైన ఫలితాలు సాధిస్తాననే నమ్మకం సహజ లో ఉంది. స్పాన్సర్లు ముందుకు వచ్చి, సహజ కు అండగా నిలబడితే మన ఖమ్మం, తెలంగాణ నుండి జాతీయ స్థాయికి ఎదిగిన ఈ ఆణిముత్యం అంతర్జాతీయ స్థాయిలో టెన్నిస్ రంగాన్ని శాసిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా ఎసురత్నం

బోనకల్, మార్చి 21, ప్రజా జ్యోతి:

మండలంలోని పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక బుధవారం ఏకగ్రీవం జరిగింది.స్థానిక వృద్ధాశ్రమంలో పి రాజారత్నం,బి ఎర్నెస్ట్ పాల్, మహిళా అధ్యక్షురాలు బి జీవమ్మ, మధిర నియోజకవర్గ సెక్రెటరీ కే డేవిడ్ రాజు ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా జి ప్రవీణ్ (ముష్టికుంట్ల),అధ్యక్షులుగా ఎస్ ఏసురత్నం (తూటి కుంట్ల), ఉపాధ్యక్షులుగా పి శ్యాము (రాయన్నపేట),కార్యదర్శిగా వి భరత్ (ముష్టికుంట్ల), ట్రెజరి బి అబ్రహం (రావినూతల) లను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఏసురత్నం మాట్లడుతూ క్రైస్తవులకు, సంఘం పాస్టర్లకు గల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా పని చేస్తామని అన్నారు.ఈ సమావేశానికి మండల దైవజ్ఞులు,సంఘ కాపరులు ఎం పౌలు,డేవిడ్,రత్నబాబు,బాబురావు,ఎం అబ్రహం,ఎం జోసఫ్,సామేలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నియమావళి ని తప్పనిసరిగా పాటించాలని ప్రింటింగ్ ప్రెస్ వారితో సమీక్ష నిర్వహించిను జిల్లా అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి మార్చి 21 ప్రజా జ్యోతి.

లోక్‌సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, ప్రింటింగ్ ప్రెస్, పెట్రోల్‌బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ సాధారణ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి





రాజకీయ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణ పనులు చేయాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ తేది సమీపిస్తున్నందున వివిధ రాజకీయ పార్టీలు తమ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్ లకు వస్తారని, అయితే అనుమతి పొందిన వాటిని మాత్రమే ముద్రించాలని ఆయన అన్నారు. పార్టీలు తాము ప్రచురించవలసిన వివరాలకు సంబంధించిన అంశాలను నిర్ణీత ప్రోఫార్మాలలో సమర్పించాలని, అట్టి వాటిని పరిశీలించి అనుమతించడం గాని, తిరస్కరించడం గాని జరుగుతుందని తెలిపారు. పోస్టర్లు గాని, కరపత్రాలు గాని, ఇతర ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రించుటకు ముందుగా ఇద్దరు వ్యక్తులు తనకు పబ్లిషర్ తెలిసినట్లుగా ధృవీకరిస్తూ ఇచ్చిన డిక్లరేషన్ కాపి రెండు పత్రాలను పబ్లిషర్ నుండి పొందిన తరువాతనే సదరు ప్రింటరు ముద్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రచురించే ప్రచార సామాగ్రిపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా, సెల్ నెంబర్, ప్రచురణ ప్రతుల సంఖ్య, ప్రచురించే అభ్యర్థి పేరు, చిరునామా వివరాలు తప్పని సరిగా ముద్రించాలని తెలిపారు. ముద్రితమైన ప్రచార సామాగ్రి ప్రతి పై ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్ తో పాటు సూచించిన ప్రొఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, ప్రింటింగ్ చేయడానికి వసూలు చేసిన మొత్తం (ధర)కు సంబంధించిన వివరాలను సమర్పించాలని ఆయన తెలిపారు. ప్రింటింగ్, పబ్లిషర్ పేరు లేకుండా ఎన్నికల అంశాలతో ముడిపడిన పోస్టర్లు, కరపత్రాలు,ఇతర ప్రచార సామాగ్రిని ముద్రించినా, నిర్దేశించిన సంఖ్యకు మించి ముద్రించినా ఎన్నికల ప్రవర్తనా నియమావళిలోని ప్రజాప్రాతినిధ్య చట్ట ప్రకారం చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. పెట్రోల్ బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులు రోజువారి లావాదేవీల వివరాలు, డబ్బు లావాదేవీలు జరిపే వారి వివరాలు తెలియజేసి వాటికి సంబంధించిన విక్రయాలు నగదుకు సంబంధించి వివరాలు తెలియాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి మురళీధర్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ ప్రింటింగ్ ప్రెస్, పెట్రోల్ల్ బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో సందర్శించిన రాష్ట్ర ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్

ఖమ్మం ప్రతినిధి మార్చి 21 ప్రజా జ్యోతి.

ఈ రోజు రాష్ట్ర ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ ఖమ్మం జిల్లాను సందర్శించారు. మొదట కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా వైద్య ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం





సందర్శించి జిల్లా వైద్య శాఖ ప్రోగ్రాం అధికారుల సమావేశంలో పాల్గొని జిల్లాలో అమలు అవుతున్న ఆరోగ్య కార్యక్రమాలైన, మాతా శిశు సంక్షేమ కార్యక్రమం, ఇమ్యూనైజేషన్ కార్యక్రమం, జాతీయ ఆరోగ్య మిషన్, జాతీయ కీటక జానిత రోగ నివారణ కార్యక్రమం, జాతీయ కుష్ఠ నివారణ కార్యక్రమం, అసంక్రమణ వ్యాదుల నివారణ కార్యక్రమం మొదలైన కార్యక్రమాల పై రివ్యూ చేసారు. ప్రోగ్రాం అధికారులు కార్యక్రమ అమలులో నిబద్ధత పాటించి అమలు పరచాలని అప్పుడే ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందుతాయని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలులో అధికారులు చొరవ చూపి అమలైన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి జిల్లాను రాష్ట్రంలో నెంబర్ వన్ గా ఉంచాలని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రి లలో సీ సెక్షన్ ఆపరేషన్ లు తగ్గించి సాధారణ ప్రసవాలను పెంచే విదంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ లు డాక్టర్ సైదులు, డాక్టర్ సీతారం, డి.ఐ.ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ చందు నాయక్, డి.ఎల్.ఓ డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ భాస్కర్ నాయక్, డెమో కాశీనాథ్, ఎన్ హెచ్ ఎం డి పి ఓ నీలోహన మరియు సిబ్బంది పాల్గొన్నారు

## బీజేపీ ప్రభుత్వానికి

# బిగ్ షాక్

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర ప్రభుత్వం స్వయంగా వికసిత్ భారత్ ప్రచారం చేస్తుందని.. ముఖ్యంగా వాట్సాప్ ద్వారా ఈ ప్రచారం తీవ్రంగా ఉందని.. ఇది ఎన్నికల నియమావళికి విరుద్ధం అని.. వెంటనే వాట్సాప్ ప్రచారాన్ని బంద్ చేయాలని ఎలక్షన్ కమిషన్ కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వాట్సాప్ ద్వారా బీజేపీ ప్రభుత్వం.. వికసిత్ భారత్ పేరుతో మెసేజులు పంపిస్తుంది.. వికసిత్ భారత్ గ్రూప్ ను అన్ని ఫోన్లకు పంపిస్తుంది. వారం రోజులుగా దేశంలోని ప్రతి ఒక్కరి ఫోన్ లోని వాట్సాప్ కు ఈ మెసేజ్ వస్తుంది. వికసిత్ భారత్ పేరుతో మనకు




తెలియకుండానే.. మన వాట్సాప్ లోకి వస్తున్న విషయం అందరికీ తెలిసింది. వికసిత్ భారత్ వాట్సాప్ ప్రచారంలో పలు పార్టీలు ఎన్నికల సంఘానికి కంప్లయింట్ చేశాయి. విచారణలో వాస్తవం అని తేలటంతో.. 2024, మార్చి 21వ తేదీ ఈ మేరకు ఎన్నికల సంఘం.. కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# ఆపరేషన్ గరుడ..

మొదటిపేజీ తరువాయి..

డ్రగ్స్‌ను కలిగి ఉన్న షిప్పింగ్ కంటైనర్‌ను అదుపులోకి తీసుకుని.. మొత్తం సరుకును సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. "ఆపరేషన్ గరుడ"లో భాగంగా అంతర్జాతీయ స్థాయిలో వ్యవస్థీకృత డ్రగ్స్ కార్టెల్స్‌పై పోరాటంలో భాగంగా ఇంటర్‌పోల్ ద్వారా అందిన సమాచారంతో విశాఖ కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ సహాయంతో విశాఖపట్నం ఓడరేవులోని షిప్పింగ్ కంటైనర్‌ను సీబీఐ అదుపులోకి తీసుకుంది. ఈ కంటైనర్‌ను భారతదేశంలోని విశాఖపట్నంలో డెలివరీ చేయడానికి "శాంటోస్ పోర్ట్, బ్రెజిల్" నుండి విశాఖపట్నం ఆధారిత



ప్రైవేట్ కంపెనీ అయిన కన్సిగ్నీ పేరుతో బుక్ చేయబడింది. కంటైనర్‌లో 25,000 వేల కిలోల డ్రగ్స్ ఉన్నట్లు తెలిసింది. బ్రెజిల్ నుంచి విశాఖ తీరానికి ఈ కంటైనర్ వచ్చింది.అయితే, ప్రాథమిక పరీక్షలో, నార్కోటిక్స్ పదార్థాలను గుర్తించే యంత్రాంగాల ద్వారా, రవాణా చేయబడిన మెటీరియల్‌లో ఇన్‌యాక్టివ్ డ్రైడ్ ఈస్ట్‌తో కలిపిన నార్కోటిక్ డ్రగ్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం సరుకును స్వాధీనం చేసుకున్నారు. అడ్రస్ ఆధారంగా సీబీఐ కేసు నమోదు చేసింది. సాధారణంగా కట్టింగ్ ఏజెంట్లు అని పిలువబడే ఇతర పదార్థాలతో కలపడం ద్వారా మాదక ద్రవ్యాలను దిగుమతి చేసుకోవడంలో అంతర్జాతీయ నేర నెట్‌వర్క్ ప్రమేయాన్ని ఆపరేషన్ సూచిస్తుంది. గతంలో కూడా, ఇంటర్‌పోల్ ఇన్‌పుట్‌ల ఆధారంగా అంతర్జాతీయ స్థాయిలో మాదకద్రవ్యాల మహమ్మారిని ఎదుర్కోవడంలో తన నిబద్ధతను కొనసాగించడానికి సీబీఐ ఎన్‌డీపీఎస్ చట్టం కింద కార్యకలాపాలు నిర్వహించింది. నేరాలను నమోదు చేసింది. ఈ విషయంలో తదుపరి విచారణ కొనసాగుతోంది.

## సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా

# దానం నాగేందర్

మొదటిపేజీ తరువాయి..

సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా దానం నాగేందర్ పోటీ చేయనున్నారు. మల్కాజ్‌గిరి నుంచి సునీతా మహేందర్ రెడ్డి, చేవెళ్ల నుంచి గడ్డం రంజిత్ రెడ్డి, పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ నుంచి మల్లు రవి పోటీ చేయనున్నారు.



# జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలివ్వడం ఖాయం

## -ఎన్నికల తర్వాత ప్రక్రియ ప్రారంభిస్తాం

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్(ప్రజాజ్యోతి): అర్హులైన జర్నలిస్టులందరికీ ఏడాది లోపు ఇండ్లు లేదా ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత దీనిపై పూర్తి సమీక్ష జరిపి ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందని అన్నారు. గురువారం గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తదితరులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి తమ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో పదేళ్లుగా జర్నలిస్టులు అన్యాయానికి గురయ్యారని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు లేదా ఇండ్లు ఇవ్వడానికి తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు. జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలను ఏకతాటిపై తీసుకువచ్చి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ పరిధిలో ఎన్ని జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గ్రేటర్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్యను అడిగి తెలుసుకున్నారు. పాత సొసైటీలతో పాటు కొన్ని కొత్తగా ఏర్పడిన సొసైటీలు కూడా ఉన్నాయని వివరించారు. తమ సొసైటీ 2008లో ఏర్పడిందని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని దాదాపు నలభై ఏళ్ళకు పైబడి జర్నలిస్టుగా పని చేస్తున్న దాదాపు 1200 మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈ సొసైటీలో సభ్యులుగా ఉన్నారని మంత్రికి తెలిపారు. జర్నలిస్టులకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళస్థలాలే



తప్ప ఆ తర్వాత ఏ ప్రభుత్వం ఇవ్వలేదని సొసైటీ ప్రతినిధులు అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత జర్నలిస్టుల ఇళ్ళస్థలాలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రూట్ మ్యాప్ తయారు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

# మాడిశెట్టి గోపాల్‌కు కీర్తి పురస్కారం

హైదరాబాద్ మార్చి 21, (ప్రజా జ్యోతి) కవి, రచయిత, వ్యాఖ్యాత, సాహిత్య సాంస్కృతిక సంస్థల నిర్వాహకుడు మాడి శెట్టి గోపా ల్ కు సాంస్కృతిక సంస్థల నిర్వాహణ అంశం లో తెలుగు విశ్వవిద్యాలయం వారి కీర్తి పు




రస్కారాన్ని అందుకున్నారు. గురువారం విశ్వ విద్యాలయం ఆడిటోరియం లో జరిగిన పు రస్కారాల ప్రధానోత్సవ కార్య క్రమంలో కార్యక్రమ ముఖ్య అ తిథి గా హాజరైన తెలంగాణ రాష్ట్ర జుడిషియల్ అకాడమీ డైరెక్టర్ మంగారి రాజేందర్, వి శ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య తంగడ కిషన్ రావు లు మాడిశెట్టి కి పురస్కారాన్ని ప్రధానం చేశారు. ఈ కార్యక్ర మం లో యూనివర్సిటీ అసి స్టెంట్ డైరెక్టర్ రింగు రామమూ ర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బట్టు రమేష్, సాహితీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. గో పాల్ డిగ్రీ చదువుతున్న రోజు ల్లోనే జవహర్ సాహితీ కళా సమితి ని ఇతరులతో కలిసి స్థాపించి దానిద్వారా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చైతన్య కళా భారతి నాటక సంస్థలో భాధ్యు నిగా తెలంగాణ స్థాయి నాటక పోటీలు నిర్వహించారు. పలు నాటకాలలో నటునిగా కూడా నటించి మెప్పు పొందారు. సమైక్య సాహితి సాహితీ గౌత మి సంస్థల అధ్యక్షునిగా అసం ఖ్యాకమైన కార్యక్రమాలు నిర్వహించారు. సమైక్య సాహితీ సంస్థ పక్షాన సాహిత్య కార్యక్ర మాలతో పాటు పలు సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించా రు. నాటక రచయితకు తుమ్మ ల రంగస్థలం పురస్కారాన్ని అందజేస్తూ ఆ సందర్భంగా అనేక ఉత్తమ నాటకాలు ప్రద ర్శింప జేశారు. రాగ మంజరి సాంస్కృతిక సంస్థకు సహాధ్య క్షునిగా తెలంగాణ సాంస్కృతిక కళారూపాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. కరీంనగర్ ఫిలిం సొసై టీ అధ్యక్షునిగా ఉత్తమ సినిమా అభిరుచిని ప్రేక్షకుల్లో పెంపొందించడానికి వివిధ కార్యక్రమా లను నిర్వహించారు. ఉమ్మడి గతంలో నంది టీవీ పురస్కారా ల కమిటీ జూరీ మెంబర్ గా పని చేశారు. కరీంనగర్ ఎన్నా రై ఫోరం కరీంనగర్ వికాస వేది క కోఆర్డినేటర్ గా, అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఎటీఎ) తరపున పలు సాంస్కృతిక కా ర్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రచయితల వేదిక జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ కళారూపాల ప్రద ర్శన ఏర్పాటు చేశారు. చెలిమి చెలిమెలు కవితా సంపుటి వె లువరించారు. వివిధ పుస్తకాల కు సంపాదకత్వం వహించారు. వేలాది సాంస్కృతిక ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉ త్తమ వ్యాఖ్యాత పుర స్కారాన్ని గెలుచుకున్నారు. ప లు షార్ట్ ఫిలింలలో నటించా రు. సాంస్కృతిక బృందంతో సింగపూర్ మలేషియా ఉగాది ఉత్సవాలలో పాల్గొన్నారు. ఇటీవల అమెరికా డల్లాస్ లో జరిగిన నాటా ఉత్సవాలలో అతిథిగా పాల్గొన్నారు. చేసిన సేవలకు గుర్తింపుగా కళాకారు ల సంక్షేమ సమాఖ్య వారి ఉగా ది పురస్కారం, దేవులపల్లి రా మానుజ రావు స్మారక పురస్కా రం, తడకమడ్ల పురస్కారం, అన్నమయ్య విశిష్ట సాహిత్య పురస్కారం, సరస్వత జ్యోతి పురస్కారం, కాలిఫోర్నియాలో సిలికానాంధ్ర వారి సన్మానం, కరీంనగర్ ఫోకార్ట్స్ అకాడమీ వారి వేదిక వాచస్పతి పురస్కా రం, తెలంగాణ కళావేదిక వారి సినారె వాగ్భూషణ పురస్కా రం, సినీ వాలి పురస్కారం, గురజాడ అంతర్జాతీయ పుర స్కారం, అలిశెట్టి స్మారక పుర స్కారం, లంబోదర కల్చరల్ అకాడమీ వారి కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారం, సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థ వారి పురస్కారం, వ్యాఖ్యాన సామ్రాట్ బిరుదు, సాహితీరంగ సామ్రాట్టు బిరుదు, కూచిపూడి మేదిని నృత్య సంస్థ వారి కళా బంధు బిరుదు, మై గిఫ్ట్ సంస్థ వారి పురస్కారం, తేజ రాష్ట్ర స్థాయి పురస్కారం, తదితర ప్రశంసలు పొందారు.

## పార్లమెంట్‌లో

# పాగా ఎవరిది?..

మొదటిపేజీ తరువాయి..

ఈ మూడు ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని ఎన్నికల సరళిని పరిశీలిస్తే ఈ మూడు పార్టీల మధ్య పోరు నువ్వా నేనా అన్నట్లుగా కనిపిస్తుంది. మరోవైపు 2013లో జరిగిన సాదారణ ఎన్నికల సరళిని లెక్కలు వేసుకొని 2014 ఎన్నికల్లో బిజెపి నుంచి యెండల లక్ష్మినారాయణ, బిఅర్ఎస్ నుంచి కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ నుంచి మధుయాస్కీ గౌడ్ పోటీ చేసారు. అయితే బిజెపికి 2,25,333(21.79) రాగా, బిఅర్ఎస్‌కు 4,39,307(42.49) ఓట్లతో కవిత గెలిచారు. కాంగ్రెస్ రెండో స్థానంలో

| సం..ం | బిజెపి | బిఅర్ఎస్ | కాంగ్రెస్ |
| --- | --- | --- | --- |
| 2019 | 4,80,584(45.22) | 4,09,709(38.55) | 69,240(6.52) |
| 2014 | 2,25,333(21.79) | 4,39,307(42.49) | 2,72,123(26.32) |
| 2009 | 1,13,756(12.79) | 2,36,117(26.54) | 2,96,504(33.33) |
| మొత్తం | 8,19,673 | 10,85,130 | 6,37,867 |

తరువాయి భాగంలో...

**అసెంబ్లీ ఎన్నికల్లో అ పార్టీకి ఓట్లు అత్యధికం...**

**ఈ ఎన్నికల్లో బిసి ప్రయోగం ఫలించేనా...**

**నిజామాబాద్ పార్లమెంట్‌లో లెక్కల తీరిది**

గెలుపు ధీమాతో ఉన్నారు. ఎవరికి వారే బలాబలాలను నిరూపించుకునేందుకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ జగిత్యాలలో ప్రధాని నరేంద్ర మోడీ సభతో ఎన్నికల సమర శంఖం పూరించారు. ఒకటి రెండు రోజుల్లో జగిత్యాల నుంచే మాజీ సీనియర్ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్ బిఅర్ఎస్ నుంచి ఎన్నికల ప్రచారానికి సిద్ధం అవుతున్నారు. ఇక మిగిలిన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అభ్యర్థిని ప్రకటించి రంగంలోకి వస్తుందో వేచి చూడాల్సిందే. ఈ తరుణంలో గత మూడు పార్లమెంట్ ఎన్నికల్లో అయా పార్టీలకు వచ్చిన ఓట్ల సరళిని పరిశీలిద్దాం.

**గత పార్లమెంట్ ఎన్నికల తీరు ఇది...**

2019లో బిజెపి నుంచి ధర్మపురి అరవింద్ బిఅర్ఎస్ నుంచి కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ నుంచి మధుయాస్కీ గౌడ్ బరిలో నిలిచారు. అయితే వారిలో బిజెపికి 4,80,584(45.22) రాగా బిఅర్ఎస్‌కు 4,09,709(38.55), కాంగ్రెస్‌కు 69,240(6.52) ఓట్లు మాత్రమే వచ్చాయి. 70,875 ఓట్లతో బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలిచారు.

2,72,123(26.32) ఓట్లకు పరిమితం అయ్యారు. బిఅర్ఎస్‌కు 1,67,184 ఓట్ల మెజారీటితో కవిత గెలిచారు. బిజెపి మూడో స్థానంలో నిలిచింది. 2009లో బిజెపి నుంచి డాక్టర్ బాపురెడ్డి, కాంగ్రెస్ నుంచి మధుయాస్కీ గౌడ్, బిఅర్ఎస్ నుంచి బిగాల గణేష్ గుప్త బరిలో నిలిచారు. బిజెపి పార్టీకి 1,13,756(12.79) ఓట్లతో మూడో స్థానంలో ఉండగా 2,36,117(26.54) ఓట్లతో బిఅర్ఎస్ రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ అభ్యర్థి మధుయాస్కీ గౌడ్ 2,96,504(33.33) ఓట్లు రావడంతో 60,390 ఓట్లతో గెలిచారు.

వరుసగా మూడు ఎన్నికల ఓట్ల లెక్కల ప్రకారం బిజెపి 8,19,673 రాగా బిఅర్ఎస్‌కు 10,85,130, కాంగ్రెస్‌కు 6,37,867 ఓట్లు వచ్చాయి. ఈ లెక్కన బిజెపి, బిఅర్ఎస్‌కు ఓట్ల సంఖ్య ఎక్కువగా ఉంది. కానీ అందుకు భిన్నంగా ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ ఖాతాలో పడుతుందనే నమ్మకంతో ఉన్నారు. అంతకు మించి బిజెపి ఇప్పటికే గెలుపు ఖాయమనే ధీమాతో ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో అందరికంటే ముందుగానే దూసుకుపోతున్నారు.

# భారత్ నుంచి జవాబుదారీతనం ఆశిస్తున్నాం

## ఖలిస్తాన్ ఉగ్రవాది హత్యకుట్రపై అమెరికా

న్యూఢిల్లీ,మార్చి21: ఖలిస్తాన్ ఉగ్రవాది, సిఖ్ ఫర్ జస్టిస్(ఎస్ఎఫ్‌జే) సంస్థ చీఫ్ గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర పన్నాడనే ఆరోపణలతో భారత జాతీయుడు నిఖిల్ గుప్తాను చెక్ రిపబ్లిక్ అరెస్ట్ చేసింది. అమెరికా అధికారుల సూచన మేరకు గతేడాది నవంబర్‌లో అతడిని అదుపులోకి తీసుకుంది. ఇదిలా ఉంటే నిందితుడికి భారత ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. అమెరికా గడ్డపై అమెరికన్ సిటిజన్ అయిన గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర పన్నడాన్ని అమెరికా తీవ్రంగా పరిగణిస్తోంది. ఇప్పటికే ఈ విషయాన్ని అత్యున్నత స్థాయిలో భారత ప్రభుత్వానికి తన ఆందోళన తెలియజేసింది. దీనిపై భారత ప్రభుత్వం అత్యున్నత స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఇదిలా ఉంటే హత్యకు కుట్ర పన్నిన వారిని బాధ్యులను చేసేందుకు భారత ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్లు అమెరికా తెలిపింది.

ఈ విషయంలో భారత్‌లోని యూఎస్ రాయబార కార్యాలయం భారత్ నుంచి జవాబుదారీతనం ఆశిస్తున్నామని పేర్కొంది. అమెరికా-కెనడా ద్వంద్వ పౌరసత్వం కలిగిన పన్నూను హతమార్చేందుకు ఒక హంతకుడికి లక్ష డాలర్లను చెల్లించడానికి నిఖిల్ గుప్తా అంగీకరించాడని అమెరికా ఆరోపిస్తోంది.పన్నూ మర్డర్ కుట్ర భారత్, అమెరికాల మధ్య తీవ్ర సమస్యగా దక్షిణ, మధ్య ఆసియా సహాయ కార్యదర్శి డొనాల్డ్ లూ బుధవారం వ్యాఖ్యానించారు. భారత ప్రభుత్వంలో పనిచేస్తున్న ఒకరి ఆదేశానుసారం భారతీయ పౌరుడు అమెరికన్ పౌరుడిని చంపడానికి ప్రయత్నించినట్లు యూఎస్ న్యాయశాఖ ఆరోపించింది. రష్యాలో అలెక్సీ నావల్నీ హత్యకు సంబంధించి యూఎస్ఏ 500 మందికి పైగా వ్యక్తులపై ఆంక్షలు విధించినట్లే , పన్నూ విషయంలో పరిశీలిస్తున్నారా అని ప్రశ్నించిన సమయంలో లూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియాలో వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తూ, ఖలిస్తాన్ ఉద్యమానికి మద్దతు ఇస్తున్న పన్నూను భారత ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటించింది. అతడిపై ఇండియాలో అనేక కేసులు నమోదయ్యాయి.

## అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో

# అంతర్భాభాగమే

మొదటిపేజీ తరువాయి..

సైన్యం లేదా పౌరులు వాస్తవాధీన రేఖ అవతల ఆక్రమణలకు పాల్పడటానికి ఎలాంటి ప్రయత్నాలు చేసినా తాము దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. ఇక, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర తమదేనంటూ డ్రాగన్ కంట్రీ చైనా మొండిగా వ్యవహరించి.. తన వక్రబుద్ధిని బయట పెట్టింది. ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సేలా సొరంగ మార్గాన్ని ప్రారంభించారు. దీనిపై చైనా రక్షణ మంత్రిత్వ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. జాంగ్నాన్ తమదే, సేలా సొరంగాన్ని భారత్ చట్టవిరుద్ధంగా స్థాపించిందంటూ రక్షణ శాఖ అధికార ప్రతినిధి సీనియర్ కల్నల్ జాంగ్ షియాగాంగ్ గత శుక్రవారం పేర్కొన్నారు. అయితే, దీనిపై భారత్ దేశం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. చైనా ప్రకటన అసంబద్ధమైనది.. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగమే అని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా అరుణాచల్ భారత్‌లో అంతర్భాగంగా గుర్తిస్తున్నామని అమెరికా వెల్లడించింది.



## కాంగ్రెస్‌లో చేరిన

# ముధోల్ మాజీ ఎమ్మెల్యే

మొదటిపేజీ తరువాయి..

జంప్ అవుతున్నారు. దీంతో కారు పార్టీ ఖాళీ అవుతుందన్న ప్రచారం జరుగుతోంది. తాజాగా బీఆర్ఎస్‌కు చెందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిపోయారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో విఠల్ రెడ్డిని కాంగ్రెస్ లో చేరారు. ఆయన కండువా కప్పి పార్టీలోకి మంత్రి సీతక్క ఆహ్వానించారు. ముధోల్ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా విఠల్ రెడ్డి గెలుపొందారు. 2014లో కాంగ్రెస్ నుంచి గెలుపొందిన విఠల్ రెడ్డి ఆ తరువాత బీఆర్ఎస్ లోకి వెళ్లారు. 2018లో కూడా ఆ పార్టీ నుంచే పోటీ చేసి మరోసారి విజయం సాధించారు. అయితే 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. దీంతో ఆయన తన పాతగూడు కాంగ్రెస్ లో చేరారు. విఠల్ రెడ్డి తండ్రి గడ్డన్న కూడా ముధోల్ నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. గడ్డెన్న మంచి నాయకుడిగా పేరుంది.



# కర్నాటక బిజెపికి కుదుపు

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించారు. బెంగళూరు నార్త్ సీటు టికెట్ ఇవ్వాలని కోరినా అధిష్ఠానం ఇవ్వకపోవడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. తన స్థానంలో వేరొకరికి టికెట్ ఇవ్వడంతో తాను అసంతృప్తితో ఉన్నానని తెలిపారు. అయితే కాంగ్రెస్‌లో చేరే ప్రసక్తే లేదని చెప్పిన ఆయన నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాని కావాలని సదానంద ఆకాంక్షించారు. కాంగ్రెస్ నుంచి ఆహ్వానం వచ్చిన మాట వాస్తవమే. కానీ చేరను. బీజేపీ ప్రక్షాళన దిశగా నా ప్రయాణం సాగుతుంది. టికెట్ ఇవ్వనందకు బాధగా ఉన్న మాట వాస్తవమే. నన్ను అవమానించిన వారు తర్వాత పశ్చాత్తాపపడతారు. నేను నిస్సహాయుడిని కాను. రాష్ట్ర బీజేపీ కుటుంబ రాజకీయాలకు దూరంగా ఉండాలి. పార్టీ కోసం పనిచేసిన వారిని విస్మరించడం సరికాదు. రాష్ట్రంలో నియంతృత్వ ధోరణి జరగకూడద కోరుకుంటున్నానని అన్నారు. మరోవైపు కర్ణాటక నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాలో తమ పేరు లేకపోవడంపై పలువురు బీజేపీ అగ్రనేతలు అసంతృప్తితో ఉన్నారు. 20 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను పార్టీ విడుదల చేయగా అందులో సదానంద గౌడ, కేఎస్ ఈశ్వరప్ప, కరాడి సంగన్న వంటి అగ్రనేతల పేర్లు లేకపోవడం గమనార్హం.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967